# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528



ఆదిలాబాద్, హైదరాబాద్ మంగళవారం, 23 జూలై 2024 సంపుటి: 17 సంచిక: 80 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఆషాడ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 06:00 AM , సూర్యాస్తమయం : 06:51 PM. దిన ఆనందాది యోగము : చత్ర యోగము, ఫలితము: స్త్రీ లాభము, మర్యాద మన్ననలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## నీట్ పేపర్ లీకేజీపై లోక్‌సభలో దుమారం

- పరీక్షల వ్యవహారం మొత్తం ఒక 'ఫ్రాడ్'గా మారింది
- పరీక్షా విధానంలో చాలా తీవ్రమైన సమస్య ఉంది
- అధికార పక్షాన్ని దులిపేసిన విపక్షనేత రాహుల్
- విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన మంత్రి ధర్మేంద్రప్రధాన్



న్యూఢిల్లీ,జూలై22: పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం రోజే 'నీట్' పేపర్ లీక్ అంశంపై అధికార పక్షాన్ని విపక్షాలు నిలదీశాయి. పేపర్ లీక్ అనేది తీవ్రమైన సమస్య అని, దీనికి విద్యాశాఖ మంత్రి బాధ్యత వహించాలని విపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పశ్నాపత్రాల లీకేజీ వల్ల విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, దేశంలో పరీక్షల వ్యవహారం మొత్తం ఒక 'ఫ్రాడ్'గా మారిందన్నారు. డబ్బున్నోళ్లు విద్యావ్యవస్థను కొనేస్తున్నారని

మిగతా 12లో..

## నీట్ అవకతవలకపై సుప్రీంలో విచారణ

- ఒకే ప్రశ్నకు రెండు సమాధానాలపై చర్చ
- ముగ్గురు నిపుణులతో నేడు సమాధానం ఇవ్వాలన్న ధర్మాసనం
- మే 4కు ముందే పేపర్ లీకేజీ జరిగినట్లు సిజెఐ అనుమానం
- విచారణ నేటికి వాయిదా

న్యూఢిల్లీ,జూలై22: నీట్-యూజీ 2024 పరీక్ష పత్రం లీకేజీ, అవకతవకలపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా నీట్- యూజీ పరీక్షలో వచ్చిన ఓ ప్రశ్న విషయంలో తీవ్ర చర్చ జరిగింది. ఒకే ప్రశ్నకు రెండు సరైన సమాధానాలు ఇచ్చారని, మార్కులు మాత్రం ఒక్కదానికే వేశారంటూ పిటిషనర్లు వాదించారు. దానికి మార్కులు ఇచ్చినా, ఇవ్వకపోయినా మెరిట్ లిస్టు మారే అవకాశం

మిగతా 12లో..

# మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి రూ.పదివేల కోట్లు ఇవ్వండి

## జల్ జీవన్ మిషన్ నిధులు విడుదలచేయండి



### గ్యాస్ సబ్సిడీ ఓఎంసీలకు ముందుగానే చెల్లించేయండి పౌరసరఫరాల శాఖ బకాయిలు విడుదల చేయండి.

### కేంద్ర మంత్రులకు సిఎం రేవంత్ వినతి

న్యూఢిల్లీ,జూలై22: తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక కింద రూ.పది వేల కోట్లు కేటాయించాలని జల్‌శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న మూసీ నదిని దేశంలో మరెక్కడ లేని విధంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులు సి.ఆర్.పాటిల్, హర్ దీప్ సింగ్ పూరీ, ప్రహ్లాద్ జోషిలను ముఖ్యమంత్రి సోమవారం కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలోని మురికి నీరు అంతా మూసీలో చేరుతోందని, దానిని శుద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని జల్‌శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీలో చేరే మురికి నీరును శుద్ధి చేయడం, వరద నీటి కాల్వల నిర్మాణం, స్థాయి పెంపు, మూసీ సుందరీకరణకు సహకరించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక కింద దక్కన్ పీఠభూమిలోని నదుల

మిగతా స్టేట్ రౌండప్ లో

## రాహుల్‌తో సిఎం, మంత్రుల భేటీ

### రైతురుణమాఫీని వివరించిన సిఎం రేవంత్ వరంగల్‌లో కృతజ్ఞత సభకు ఆహ్వానం

న్యూఢిల్లీ,జూలై22: రెండ్రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తాజాగా అమలు చేసిన రైతు రుణమాఫీ సహా పలు అంశాలపై చర్చించారు. రుణమాఫీ మూడు దఫాలుగా ఇవ్వనున్నామని, మెదటి విడతలో భాగంగా రూ.6వేల కోట్లతో రూ.లక్ష లోపు రుణాలు మాఫీ చేసినట్లు రాహుల్‌కు ముఖ్యమంత్రి వివరించారు. ఈ నెలాఖరున నిర్వహించే వరంగల్ కృతజ్ఞతా సభకు రావాలంటూ రాహుల్ గాంధీని రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

మిగతా స్టేట్ రౌండప్ లో



## దేశ ఆర్థికవృద్ధి 6.5నుంచి 7శాతం

- 2026 నాటికి ధరల సూచిని 4.1 శాతానికి తగ్గించే లక్ష్యం
- కల్తీ, అనారోగ్యకరమైన ఆహారమే వ్యాధులకు కారణం
- అంచనావేసిన ఆర్థికసర్వే.. పార్లమెంట్‌కు సమర్పణ

న్యూఢిల్లీ,జూలై22: కేంద్ర బడ్జెట్ 2024..ప్రవేశపెట్టే ముందు.. ఆర్థిక సర్వేను పార్లమెంట్ లో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టారు. తేదీ లోక్ సభలో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో చాలా కీలకమైన అంశాలు ఉన్నాయి. దేశ ఆర్థిక వృద్ధి 6.5 నుంచి 7 శాతంగా ఉంటుందని అంచనా. మార్కెట్ అంచనాలు చాలా ఎక్కువగా ఉన్నాయని.. అందుకు తగ్గట్టుగా రిస్క్ ఎక్కువగా ఉంటుందని.. అయినా వృద్ధి రేటును కొనసాగుతుందని ఆర్థిక మంత్రి

మిగతా 2లో..

## సభలో విపక్షాలు సమయాన్ని వృధా చేస్తున్నాయ్

### సమస్యలను ప్రస్తావించకుండా అడ్డుకునే యత్నాలు బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగాలని ఆకాంక్ష : మోడీ



న్యూఢిల్లీ,జూలై22: కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టిన తరువాత ఎన్డీయే సర్కార్ తొలి బడ్జెట్‌ను మంగళవారం ప్రవేశపెట్టబోతోంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మీడియాతో మాట్లాడారు. పార్లమెంటు విలువైన సమయాన్ని ప్రతిపక్షాలు వృధా చేస్తున్నాయని ఆయన విమర్శించారు.'నేను బరువెక్కిన హృదయంతో చెబుతున్నా... కొందరు ఎంపీలు, ఇతరులను తమ నియోజకవర్గ సమస్యలపై సభలో మాట్లాడే సమయం ఇవ్వకుండా చేస్తున్నారు. రాజకీయ విభేదాలను పక్కనబెట్టి నిర్మాణాత్మక చర్చల్లో

మిగతా 2లో..

# ఉగ్ర గోదావరి

## భద్రాచలంవద్ద గోదావరి నది ఉధృతం

- రెండో ప్రమాద హెచ్చరిక చేరువలో ప్రవాహం
- సహాయక చర్యలకు సిద్ధంగా అధికారయంత్రాంగం
- మేడిగడ్డ వద్ద భారీగా వరదనీరు
- గోదావరి పరివాహకంలో సీతక్క పర్యటన
- తుంగభద్ర డ్యాంకు పోటెత్తిన వరద
- మూడు గేట్లు ఎత్తి కిందికి నీటి విడుదల
- భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం
- పలు గ్రామాల రాకపోలకు అంతరాయం
- సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి విఘాతం



భద్రాచలం,జూలై22: భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ఉరుకులు పెడుతున్నది. సోమవారం ఉదయం 46.80 అడుగులకు చేరింది. మరో రెండు అడుగులు దాటితే రెండో ప్రమాద హెచ్చరిక జారీచేయనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. ఆదివారం రాత్రి భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం 44 అడుగులు దాటడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీచేసిన విషయం తెలిసిందే. అయితే ఎగువన ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో నది ఉగ్రరూపం దాల్చింది. సోమవారం నదీ ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నదని అధికారులు వెల్లడించారు. అదేవిధంగా ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద గోదారమ్మ మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తున్నది. మొదటి ప్రమాద హెచ్చరిక 14.830 మీటర్లు కాగా, ప్రస్తుతం 15.130 మీటర్లు వుంది.

మిగతా 2లో..



## తెలంగాణలో మరో మూడ్రోజులు వర్షాలు

### అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు హెచ్చరిక కలెక్టర్లు, ఎస్పీలతో సిఎస్ శాంతికుమారి సమీక్ష

హైదరాబాద్,జూలై22: మరో మూడు రోజులు వర్షాలు ఉన్నందున్న అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. తెలంగాణలో వర్షాలు,

మిగతా 2లో..

## నేటినుంచి తెలంగాణ అసెంబ్లీ

### దివంగత లాస్య నందితకు నివాళి

హైదరాబాద్,జూలై22: తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 11 గంటలకు శాసనసభ ప్రారంభమవుతుంది. అనంతరం దివంగత ఎమ్మెల్యే లాస్య నందితకు అసెంబ్లీ సంతాపం తెలుపునున్నది. లాస్య నందితకు సంతాపం తెలిపే తీర్మానాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సభలో ప్రవేశపెడుతారు. సంతాపం అనంతరం శాసనసభ నిరవధికంగా వాయిదాపడనున్నది. సభ వాయిదా అనంతరం సభా వ్యవహారాల కమిటీ భేటీ కానున్నది.

మిగతా 2లో..

## జీవో 317పై కేబినేట్ సబ్‌కమిటీ భేటీ


### శాఖలు పూర్తి సమాచారం ఇవ్వాలని ఆదేశం

హైదరాబాద్,జూలై22: వివిధ శాఖల అధికారులు శాఖలపరంగా పూర్తి సమాచారం ఇవ్వనందున యుద్ధ ప్రాతిపదికన పూర్తి సమాచారం ఇవ్వాల్సిందిగా మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. జీవో 317పై మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సచివాలయం లో సమావేశమైంది. కమిటీ సభ్యులు, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. సమావేశంలో తొమ్మిది ప్రభుత్వ శాఖలపై చర్చించారు. కమిటీ సమావేశంలో పలు అంశాలను పూర్తిస్థాయిలో అధ్యయనం చేయడం జరిగిందని తెలిపారు. పాత జిల్లాల వారీగా ఉద్యోగుల సర్వీస్, ప్రమోషన్ అంశాలను పరిగణలోకి తీసుకొని 317 జీవోను పరిష్కరించాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. సబ్ కమిటీ

మిగతా 2లో..

## వైభవంగా మహంకాళి బోనాలు

### భవిష్యవాణి వినిపించిన మాతంగి విస్తారంగా వర్షాలు కురుస్తాయని వెల్లడి



హైదరాబాద్,జూలై22: సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు వైభవంగా సాగుతున్నాయి. ఆదివారం అమ్మవారికి సిఎం రేవంత్ రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించాలి. అలాగే సిఎస్ శాంతికుమారి బోనం సమర్పించారు. ఇకపోతే సోమవారం తెల్లవారుజాము నుంచే అమ్మవారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్య లో తరలివచ్చారు. బోనం, వడి బియ్యం, చీర సారెలతో అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. బోనాల సందర్భంగా రంగం భవిష్యవాణి కార్యక్రమం జరిగింది. రెండోరోజు సోవారం తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తులు క్యూ కట్టారు. వడి బియ్యం, చీర సారెలతో భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. పచ్చి కుండపై నిలబడి మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. 'నాకు సంతోషంగా ఉంది. నాకు కావాల్సిన పూజలన్నీ అందిస్తున్నారు. బాలికలు, యువతులు, మహిళలు ఇలా ఎవరు బోనం సమర్పించినా స్వీకరిస్తా. పంటలు బాగా పండుతాయి. వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి. కోరినన్ని వర్షాలు కురుస్తున్నాయి. నన్ను చూడాలంటే 48 గంటలు కష్టం అంటున్నారు. ఆమాత్రం కష్టపడలేరా?. ఏమి తెచ్చినా ఆనందంగా తీసుకుంటా. ఎలాంటి

మిగతా 2లో..

## ఆరోగ్యశ్రీలో కొత్తగా 163 చికిత్సలు

### మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి

హైదరాబాద్,జూలై22: తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ చికిత్సకు సంబంధించిన ధరలను సవరించింది. 1,375 ప్యాకేజీల ధరలను సవరిస్తూ జీవో 30ని జారీ చేసింది. మిగిలిన 297 ప్యాకేజీ ధరల్లో మార్పు లేదని ప్రభుత్వం జీవోలో స్పష్టం చేసింది. అదే సమయంలో కొత్తగా 163 చికిత్సలను చేరుస్తూ నిర్ణయం తీసుకున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సగటున 20 నుంచి 20శాతం

మిగతా 2లో..



## నూతన న్యాయచట్టాలపై మీ వైఖరేంటి?

### ప్రభుత్వానికి బిఆర్‌ఎస్ నేత కేటీఆర్ లేఖ

హైదరాబాద్,జూలై22: దేశంలో అమలులోకి వచ్చిన నూతన న్యాయ చట్టాలపైన రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి వెల్లడించాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. వివిధ వర్గాల నుంచి కొత్త న్యాయ చట్టాలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ చట్టాలలో ఉన్న పలు నిబంధనలు, సెక్షన్లు ప్రజల ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించేలా, వ్యక్తి స్వేచ్ఛను హరించేలా ఉన్నాయి. నూతన చట్టాల్లో పేర్కొన్న అనేక సెక్షన్ల వల్ల రాష్ట్రంలో పోలీస్ రాజ్యాన్ని తీసుకువచ్చే ప్రమాదం

మిగతా 2లో..

## స్మిత వ్యాఖ్యలపై దుమారం

### వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ దివ్యాంగులను అవమానించారని ఆగ్రహం

హైదరాబాద్,జూలై22: సివిల్స్‌లో దివ్యాంగుల కోటా అవసరమా అంటూ సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేగుతోంది. స్మిత వ్యాఖ్యలను పలువురు తీవ్రంగా తప్పుబడుతున్నారు. తాజాగా... ప్రముఖ

మిగతా 2లో..

## నష్టపోయిన పంటలను పరిశీలించిన మాజీ జడ్పీటీసీ ఆర్ సంతోష్ కుమార్

బెల్లంపల్లి,జూలై 22(ప్రజా జ్యోతి)
మాజీ మంత్రి వర్యులు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు వేమనపల్లి మాజీ జడ్పీటీసీ ఆర్ సంతోష్ కుమార్ వేమనపల్లి మండలంలో గత వారం రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రాణహిత నది బ్యాక్ వాటర్ ద్వారా వరదలకు గురై మునిగి పోయిన పంట పొలాలను



వేమనపల్లి మండల ఎమ్మార్వో రమేష్ తో కలిసి రాచర్ల, ముల్కలపేట, వేమనపల్లి గ్రామాలలోని పంట పొలాలను పరిశీలించారు, నష్టపోయిన పంటలకు తగిన పరిహారం చెల్లించాలని ఆర్ సంతోష్ కుమార్ మండల అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేమనపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ వేమనపల్లి డెప్యూటీ ఎమ్మార్వో కమల్ సింగ్ ఏ ఈ ఓ సుల్తానా నీల్వాయి మాజీ సర్పంచ్ గాలి మధు మాజీ ఉప సర్పంచ్ పి. తిరుపతి రెడ్డి చెన్నూరి పురుషోత్తం, నెండుగురి మధుసూదన్, తోకల రామచంద్రం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రాజెక్ట్ కట్టకు కవరే దిక్కు

### అలంకారప్రాయంగా ఆనకట్ట కొమురం భీం ప్రాజెక్టు ?

కొమురం భీం జూలై 22 ప్రజా జ్యోతి
కొమరం భీం జిల్లా కేంద్రంలో గల కొమురం భీం ప్రాజెక్టు భారీ వరద వర్షపు నీరుతో దెబ్బతిని ప్రమాదా అంచుకు చేరుకోగా సంవత్సరాలు గడుస్తున్న మరమ్మతులు చేయకపోగా కవర్లతో కప్పి చేతులు దులుపు కొంటున్నా వైనం ప్రాజెక్టు గత సంవత్సరాల కిందట దెబ్బతినగా అప్పటినుండి ఇప్పటివరకు కవరే దిక్కు ప్రాజెక్టుకు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం పది టీఎంసీలకు గాను కేవలం





ఐదున్నర టీఎంసీలతో అధికారులు సరిపెట్టుకుంటున్నారు ఎక్కువ నీరు నిలువ చేస్తే కట్టకు ప్రమాదం అని భావించి వచ్చిన నీటిని అధికారులు గేట్లు ఎత్తి దిగువకు పంపుతున్నారు కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన ప్రాజెక్టు నిరుపయోగంగా వృధాగా నీటిని వదులుతున్న పరిస్థితి ప్రాజెక్టు మాత్రం అలంకార ప్రాయంగానే దర్శనం ఇవ్వాల్సిందేనా? ప్రజలకు రైతన్నలకు పంట చేనులకు సాగుకు నీరు అందించేది ఎప్పుడు ప్రాజెక్టు వల్ల రైతు కళ్ళల్లో ఆనందం ఎప్పుడు ప్రభుత్వాలు మారిన ప్రజా సమస్యలు ప్రాజెక్టు సమస్య మారేది ఎన్నడు ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వ అధికారులు ప్రభుత్వానికి నివేదికలు సమర్పించి ప్లాస్టిక్ కవర్ తో కవర్ చేయడమే కాకుండా మరమ్మతులకు నిధులు మంజూరయ్యే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మరణించిన పోలీస్ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

### జిల్లా ఎస్పీ డా .జానకి షర్మిల . ఐపిఎస్.

నిర్మల్ జులై 22 ( ప్రజా జ్యోతి )
ఆరోగ్య కారణాల చేత మరణించిన ఇద్దరు హోం గార్డ్ అధికారుల కుటుంబాలకు హోం గార్డ్ వెల్ఫేర్ ఫండ్ నుండి మరణించిన వారి కుటుంబాలకు ఇచ్చే ఆర్థిక సహాయం కింద మంజూరైన రూపాయలు





150000/- చెక్కులను జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఐపిఎస్., అందజేసారు. వివరాల్లోకి వెళితే జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం లో విధులు నిర్వస్తున్న వెన్నెల రాధ తేదీ 10.02.2024 నాడు మరియు గోపు వినోద్ 17.02.2024 నాడు అనారోగ్య కారణాల చేత మరణించారు. దీనితో హోం గార్డ్ వెల్ఫేర్ ఫండ్ లోనుండి ఆర్థిక సహాయం కింద మరణించిన ఇరువురు కుటుంబ సభ్యులకి ఒక్కో కుటుంబానికి %=o% 150000/- రూపాయల చొప్పున చెక్కును జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేసారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మరణించిన ఇరువురు కుటుంబ స్థితిగతులపై ఆరా తీయడంతో పాటు, శాఖపరంగా రావల్సిన బెనిఫిట్లను అందజేసేందుకు తక్షణ చర్యలు గైకొనాల్సిందిగా ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఏ.ఓ యునూస్ అలీ, పట్టణ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, జిల్లా హోం గార్డ్ ఇన్చార్జి లు ఆర్. ఐ రాంనిరంజన్, ఆర్.ఎస్. ఐ సాయి కృష్ణ లుహాల్గొన్నారు.

# పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది

## రామగుండం సీపీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్

బెల్లంపల్లి,జూలై 22(ప్రజా జ్యోతి)
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో ఏఎస్ఐ గా పనిచేస్తూ ఎస్ఐ గా పదోన్నతి పొందిన 07 మంది, హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తు ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన 06 మంది, కానిస్టేబుల్ గా పని చేస్తూ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతులు పొందిన 16 మంది సిబ్బందిని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) సోమవారం వారి కార్యాలయంలో అభినందింఛి వారి వారి ర్యాంక్ ల వారిగా పదోన్నతి చిహ్నాంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఏఆర్ ఏసిపి ప్రతాప్, ఏఓ అశోక్ కుమార్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, మధు లు సూపరిండెంట్స్



ఇంద్రసేనారెడ్డి సందీప్, మనోజ్ కుమార్, సంధ్య, లు సిసి గౌస్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనం కార్మికులు సమస్యలు పరిష్కరించాలి.

## ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి.

## 18 మందితో జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరిగింది.

బెల్లంపల్లి,జూలై 22(ప్రజా జ్యోతి)
మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సిఐటియు) మంచిర్యాల జిల్లా జనరల్ బాడీ సమావేశం ఆదివారం రోజున జిల్లా కేంద్రంలోని చారవకహాల్ నందు



జరిగింది. జిల్లా అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి అధ్యక్షతన ప్రారంభమైంది. దాసరి రాజేశ్వరి, దాగం రాజారాం మధ్యాహ్న భోజన కార్మిక సంఘం యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకిచ్చే గౌరవ వేతనం, విద్యార్థులకిచ్చే మెనూ చార్జీలు పెండింగ్లో ఉన్నాయి. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి, వంట చేసి పెడుతున్నారు. దీంతో కార్మికులు అప్పులపాలౌతున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలు పున:ప్రారంభం అయినాయి. చేసిన వాటికే బిల్లులు రాలేదు. పైగా రాగి జావ పోయాలి, బిల్లులు రాకపోయినా పిల్లలకు వండి పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారు. బిల్లులు విడుదల చేయకుండా వండటం ఎలా ? కనుక ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని కోరుతున్నాము. పెరిగిన వేతనం కొన్ని మండలాల్లో మాత్రమే ఇచ్చారు. అది కూడా నెల నెలా సక్రమంగా ఇవ్వడం లేదు. ఒకపక్క ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పెరిగిన ధరలకనుగుణంగా పిల్లలకిచ్చే మెనూ చార్జీలు పెంచడం లేదు. కార్మికుల జీతాలు పెరగకపోగా ఉన్న జీతాలు కూడా నెలల తరబడి పెండింగ్లో ఉన్నాయి. కార్మికులకు ఇచ్చే జీతమే తక్కువ అది కూడా రాకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం కేటాయించిన బడ్జెట్ పాత మెనూకే సరిపోవడం లేదు. మెనూ చార్జీలు పెంచాలని, కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేసి కార్మికుల వ్యక్తిగత ఖాతాల్లోనే వేయాలి. వారానికి 3 కోడిగుడ్లు పెట్టాలని, రాగి జావ పోయాలని ఒత్తిడి చేస్తున్నారు. గుడ్డుకు కేటాయించిన బడ్జెట్ 2 గుడ్లే సరిపోదు. 3 గుడ్లు ఎలా పెట్టాలి. గుడ్లకు అదనం బడ్జెట్ కేటాయించాలి లేదా అంగన్వాడీ సెంటర్స్కి సప్లయ్ చేసినట్లుగా మధ్యాహ్న భోజన పథకానికి కూడా సప్లయ్ చేయాలి. రాగి జావ ఖర్చులకు డబ్బులు ఇవ్వాలి. కార్మికులకు అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలి. దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ..రాష్ట్రమంతటా గృహలక్ష్మి పథకం పేరుతో గ్యాస్ సిలిండర్ రూ.500/-లకే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రకటించి అమలుకు శ్రీకారం చుట్టింది. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైన గ్యాస్ను సబ్సిడీకి ఇవ్వాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10,000/-ల వేతనం వెంటనే అమలు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలి. జిల్లాలోని 13 మండలాల నుండి 140 మంది కార్మికులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్ల ధర్నా

బెల్లంపల్లి,జూలై 22(ప్రజా జ్యోతి)
ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు)రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆశ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ఆశా వర్కర్స్ ధర్నా చేసి అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ




సందర్భంగా ఎస్.శోభ ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శిలి మాట్లాడుతూ..ఆశా వర్కర్స్ గత 19 సంవత్సరాలుగా కనీస వేతనానికి నోచుకోకుండా అనేక పని భారంతో కాలమెల్లదిస్తున్నారు. గత శాసనసభ ఎన్నికలకు ముందు సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని హామీలు ఇవ్వడం జరిగింది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలు నేటికి నెరవేర్చాలేదు. మాకు ఏ ప్రభుత్వం కూడా సరైన న్యాయం చేయడం లేదు. రాబోయే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి ఫిక్స్ వేతనం 18,000 నిర్ణయించి, ఈఎస్ఐ, పీఎఫ్ మరియు ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని, ఇన్సూరెన్స్ 50 లక్షలు, పెన్షన్ రూ. 10వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం 5 లక్షలు, రిజిస్టర్ బుక్కులు , యూనిఫామ్స్, గతంలో పెరిగిన జీతాల ఏరియర్స్, లెప్రసీ ,పోలియో టీకా, ఎలక్షన్ డ్యూటీ బిల్లులు , ఎగ్జామ్స్ సందర్భంగా పని



చేసిన బిల్లులు, తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. ఆశాల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని. ఆశలకు నష్టం కలిగించే పరీక్షను రద్దు చేయాలని, ఆశల సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆశాల సమస్యలు పరిష్కరించాలి. లేకుంటే రాబోయే రోజుల్లో ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పద్మ, విజయలక్ష్మి, సునీత, కవిత, సుజాత, అరుంధతి, భాగ్యలక్ష్మి, ఆయా మండలాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముది రాజుల సమస్యలపై అ సెంబ్లీ లో గళ మెత్తుత

## ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ బ్యూరో జూలై 22, (ప్రజా జ్యోతి )
వృత్తిపరంగా ఇతర సామాజిక అంశాల పరంగా రాష్ట్రంలో ము దిరాజులు ఎదుర్కొంటున్న వివి ధ రకాల సమస్యలపై వచ్చే అ సెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి ముదిరాజులకు అండగా నిల బడతానని ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల శంకర్ హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవా రం స్థానిక గాంధీ పార్కులోప్రతి ఏటా ముదిరాజులు నిర్వహించే సంప్రదాయ బద్ధమైన భీమన్న పండుగ కార్యక్రమంలో ఎమ్మె ల్యే పాయల శంకర్ ముఖ్య అ తిథిగా పాల్గొని ప్రత్యేక పూజ లు నిర్వహించారు.
ఈ సంద ర్భంగా ముదిరాజ్ సంఘం నా యకులు చేసిన విజ్ఞప్తి మేరకు గత అనేక సంవత్సరాలుగా ముదిరాజులు ఎదుర్కొంటున్న బీసీ డి నుండి బిసి ఏ సమస్య పరిష్కారానికి అసెంబ్లీ వేదికగా ప్రస్తావించి సమస్య పరిష్కారా నికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు .రాష్ట్రంలోని బీ సీ సామాజిక వర్గంలో 14% ఉ న్న ముదిరాజులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం పై ఒ త్తిడి తీసుకు వస్తానని హామీ ఇ చ్చారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం ఫలితంగా బి సిడి నుంచి బి సి ఏ లోకి చేర్చే అంశంపై సుప్రీం కోర్టు రెండేళ్ళ క్రితం బీసీ కమిషన్ కు నివేదించి ముదిరాజు లకు న్యాయం జరిగేలా చూడా లని ఆదేశించినప్పటికీ అది ఇంటి వరకు నెరవేరకపోవడం దురదృష్టకరమన్నారు. దీనిపై తనను ప్రత్యేకంగా అసెంబ్లీ స మావేశాల్లో ప్రస్తావించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకు నేలా ఒత్తిడి తెస్తానని అన్నారు. అదేవిధంగా ఆదిలాబాద్ ని యోజకవర్గంలో ముదిరాజుల కు అవసరమైన సంఘ భవన నిర్మాణంతో పాటు భీమన్న ప్రాంతంలో షెడ్డు నిర్మాణానికి ఎస్డిఎఫ్ నిధుల ద్వారా తన వంతు చేయూత నందిస్తానని భీమన్న మందిరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించి అందుకు అనుగుణంగా అభి వృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్ట నున్నట్లు ఆయన వెల్లడిం చారు. ముదిరాజులు ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందే విధంగా తనవంతు ప్రయత్నా న్ని నిరంతరం కొనసాగిస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ముది రాజ్ సంఘం నేతలకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజె పి జిల్లా అధ్యక్షులు పతంగి బ్ర హ్మానందం, అదిలాబాద్ మున్సి పల్ కౌన్సిలర్లు జోగురవి, జోగు రాము, తెలంగాణా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొజ్జ నారాయణ ముదిరాజ్, తె లంగాణ మన ముదిరాజ్ మ హాసభ ప్రధాన కార్యదర్శి సలేందర్ శివయ్య, ముదిరాజ్ పట్టణ ప్రధాన కార్యదర్శి దార్శరవి, కో శాధికారి బొజ్జ సంతోష్ , ఉపా ధ్యక్షులు సలేంద్ర రాజునాయ కులు లక్ష్మన్న, కొండ వెంకటి, శివ, నగేష్ , పొచ్చన్న, గంగన్న, శ్రీనివాస్, వివిధ కాలనీకి చెంది న కులబోయిలు పలువురు పా ల్గొన్నారు. దాదా భీమన్న పం డుగను పుష్కరించుకొని రాజకీ య నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించా రు.





## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

బెల్లంపల్లి,జూలై 22(ప్రజా జ్యోతి)
మంచిర్యాల జిల్లాలో కురుస్తున్న వర్షాల వలన సీజనల్ వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లాలో కూడా వర్షాలు, వరదల కారణంగా సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర రైతు ,సంఘం (ఏ ఐ కె ఎస్),కార్యదర్శి, కొండు బానేష్ తెలిపారు. సందర్భంగా మాట్లాడుతూ వరద నీటిలో ఎక్కువగా వర్షంలో తడిస్తే జలుబు దగ్గు గొంతు నొప్పి ఫ్లూ జ్వరం బారిన పడతారని ఇదే సీజనల్ జ్వరాలకు దారితీస్తాయి వర్షాలు ఎక్కువగా కురుస్తున్న తరుణంలో ఇంటి ఆవరణంలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలి మీరు నిల్వ ఉ ఒడటం వల్ల దోమలు ఈగలు ఏర్పడి అవి కుట్టడం ఆహార పదార్థాల మీద వాడడం వలన టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ జ్వరాలు వస్తాయి వర్షాకాలం సమయలలో మీరు ఎక్కువగా కలుషితం అవుతాయి తాగునీరు కాచి చల్లార్చి తీసుకొవాలి మాస్క్ ధరిస్తే కోవిడ్ తో పాటు సీజనల్ జ్వరాలు రాకుండా రక్షణ పొందవచ్చు విద్యుత్ తీగలు పోల్స్ ని అనాలోచితముగా తాక కూడదు పై లక్షణాలు ఏమాత్రం కనిపించిన వెంటనే దగ్గరలో ఉన్న హాస్పటల్ సంప్రదించగలరని ప్రజలకు సూచించారు గ్రామాలలో ఉన్న పారిశుధ్య సిబ్బంది ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకి అందుబాటులో ఉండాలని కోరారు.



## డీఈవో రవీందర్ రెడ్డి పైన చర్యలు తీసుకోవాలి.

### శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్న మండల జిల్లా విద్యాధికారులు.

### ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కార్యదర్శి దిగంబర్.

నిర్మల్ జులై 22 ( ప్రజా జ్యోతి)
నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దిగంబర్ మాట్లాడుతూ: గత నాలుగు సంవత్సరాల నుంచి నిర్మల్ ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వం నుంచి అనుమతి లేకుండా శ్రీ చైతన్య పాఠశాల నిర్మల్ పట్టణ కేంద్రంలో నడుపుతున్నారు 8, 9,10



తరగతులకు ప్రభుత్వం నుంచి అనుమతి లేదు ఈ విషయం తెలిసి కూడా మండల జిల్లా విద్యాధికారులు శ్రీ చైతన్య పాఠశాలకు ప్రతి సంవత్సరం వత్తాసు పలుకుతున్నారు ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్ష రాసిన విద్యార్థులు వాళ్ల యొక్క సర్టిఫికెట్ పైన నిర్మల్ అడ్రస్ రాదు మరొక ప్రాంతం మీకు అడ్రస్ వస్తుంది అని అగ్రహం వ్యక్తం చేశారు ఇకనైనా మండల జిల్లా విద్యాధికారులు త్వరగా స్పందించి శ్రీ చైతన్య పాఠశాల పైన క్రిమినల్ కేసు నమోదు చేసి విద్యార్థుల దగ్గర నుండి అక్రమంగా వసూలు చేసిన ఫీజులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో జిల్లా విద్యాధికారి కార్యాలయం ముట్టడి నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆకాష్, రాజు, కార్తీక్,అభినవ్, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు వరం... కళ్యాణ లక్ష్మి పథకం

**-పేదింటి ఆడబిడ్డలకు ఆసరా ఈ పథకం**
**-ఇటువంటి పథకం దేశ లోనే మొదటిది**
**-కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కెసిఆర్ ది**
**-బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్**

బోథ్, జూలై 22 (ప్రజా జ్యోతి)
బోథ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 26 మంది



లబ్ధిదారులకు 100116 చొప్పున కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ పేద కుటుంబాలు ఆడపిల్ల అంటే భారం అనుకునే పరిస్థితి దిగు మధ్యతరగతి కుటుంబాలది. ఇటువంటి కుటుంబాలకు ఆడపిల్ల అంటే భారం కాదు వరం అని, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక తోడ్పాటు అందించాలని ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి పథకం ప్రవేశపెట్టిన ఘనత కెసిఆర్ ది అని పేర్కొన్నారు. అంతేకాకుండా ఇటువంటి కళ్యాణ లక్ష్మి పథకం దేశంలో మరెక్కడ ఏ రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతవరకు ప్రవేశ పెట్టలేదని, దేశ చరిత్రలోనే ఈ పథకం అమలు చేసిన గొప్పతనం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ది అని తెలిపారు. దీంతో పేద ఆడబిడ్డ పెళ్లిళ్లకు అండగా నేనున్నాను, అనే ఆర్థిక భరోసా ఈ పథకంతో కల్పించి పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అంటేనే మాట తప్పదు మడమ తిప్పదు

**రుణ మాఫీ పొందిన రైతులు తిరిగి రుణాలు తీసుకోగలరు.**
**ఎంబరి గంగాధర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు.**

నిర్మల్ జూలై 22 ( ప్రజా జ్యోతి )
కాంగ్రెస్ పార్టీ అంటేనే మాట తప్పదు మడమ తిప్పదు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ఈ నెల 18 వ తేదీన 1 లక్ష లోపు రైతు రుణ మాఫీ చేసింది. కావున రైతు రుణ మాఫీ పొందిన రైతులకు తిరిగి కొత్త రుణాలు బ్యాంకులలో ఇస్తున్నారు అవసరం ఉన్న రైతులు కొత్త రుణాలు తీసుకోగలరని అన్నారు.



## భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### – ప్రజావాణిలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

వనపర్తి, జులై 22 (ప్రజా జ్యోతి): వనపర్తి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఎమ్మెల్యే తూడి



మేఘా రెడ్డి పాల్గొన్నారు. ఫిర్యాదుదారుల నుండి సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను తీర్చేందుకు ధరణిలో ఆర్ఓఆర్ చట్టం ను తీసుకొచ్చేందుకు కసరత్తు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు అందుకు ఆయన స్పందిస్తూ సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులకు ఆ సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

## సరైన సౌకర్యాలు లేని బీసీ గురుకులం

- అటువైపు కూడా కన్నెత్తి చూడని అధికారుల వైనం

గద్వాల్ (ప్రజా జ్యోతి) జులై 22: జోగులాంబ గద్వాల్ జిల్లా గద్వాల్ మండలం పరుమాల స్టేజీ వద్ద ఉన్న మహాత్మా జ్యోతి రావు పూలే బీసీ గురుకులం హాస్టల్.అయితే ఇది ఉండవలసింది మల్దకల్ మండలం బిజ్వారం గ్రామములో ఉండవలసింది



కానీ,అక్కడ సరైన బిల్డింగ్ లేకపోవడంతో పరుమాల స్టేజీ దగ్గర ఒక ప్రయివేట్ పాఠశాలకు మార్చడం జరిగింది.అక్కడ గురుకుల పాఠశాల ఉండి 6సంవత్సరాలు అయింది. అయితే సమస్యల వలయములో ఉంటున్న పాటించుకొని బిల్డింగ్ ఓనరు, అధికారులు.బిల్డింగ్ స్థలం దాదాపు 4 ఎకరాలు ఉంటుంది దానికి నెలకు రూ. 1లక్ష అరవై వేలు రూపాయలు ప్రిన్సిపాల్ కడుతున్నారు.బిల్డింగ్ ఓనర్ ను హాస్టల్ చుట్టుముటు ప్రహరీ గోడ కటించాలి అని ప్రిన్సిపాల్ అడిగితే ఇంకా రెంటు ఎక్కువ పెంచాలి అంటున్నాడు. గవర్నమెంట్ వాళ్లు లక్ష అరవై వేలు కాటే బదులు అవే అమౌంట్ తో స్థలం కొని మంచిగా హాస్టల్ ఎరుపాటు చేయొచ్చుగా అని అంటున్నారు విద్యార్థుల తల్లీ దండ్రులు. హాస్టల్ లోకి పాములు,తెలు,కప్పలు రావడముతో విద్యార్థులు భయపడుతూ,జ్వరాలు రావడముతో విద్యార్థులు ఇంటీ బాట పడుతున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఎందుకు ఊరికి వస్తారు అంటే ఇక్కడ పాములు,తెల్లు,కప్పలు వస్తున్నాయి అని సమాధానము చెబుతున్నారు.మరియూ మెనూ ప్రకారం పాటించడం పిల్లలు పండుకోవడానికి మంచాలు లేవు.నెలపైనే పండుకోవాలి. స్కూల్ ఓపెనింగ్ఐ 2 నెలలుగా అవుతున్న ఇంతవరకు నోట్ బుక్స్ ఇవ్వలేదు. కొందరికి డ్రస్.సుష్ కూడా ఇవ్వలేదు.కాబట్టి అధికారులు,నాయకులు కలెక్టర్,ఇట్టి విషయంలో విద్యార్థులకు ఎవరికి ప్రాణ హాని జరగకముందే సరి చూడాలని తల్లీదండ్రులు ఆవేదన చెందుతున్నారు. మాపిల్లలకి ఏమైనా ప్రాణ హాని జరుగుతే ఎవరు బాధ్యతలు వహిస్తారు. హాస్టల్ చుట్టు పొలాలు ఉన్నాయి.వర్షాకాలంలో పంట పొలాల నుండి విష పురుగులు వస్తుంటాయి. ఎమ్మెల్యే,కలెక్టర్ హాస్టల్ విషయములో చర్యలు తీసుకోవాలి.ఎందుకంటే పది రోజుల క్రితం బీసీ బాలుర హాస్టల్ లో తెలు కుట్టి ఎంతో ఇబ్బందులు పడ్డారు అని విద్యార్థుల తల్లి దండ్రులు ఆవేదన చెందుతున్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్ ను ఆదర్శంగా తీసుకోవాలి

**-బహుజనుల ఆరాధ్య దైవం సర్దార్ పాపన్న గౌడ్**
**-ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి**

నాగర్ కర్నూల్(ప్రజాజ్యోతి)22 జులై: బహుజనుల ఆరాధ్య దైవం సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ ను ప్రతి ఒక్కరూ





ఆదర్శంగా తీసుకొని తెగింపుతో లక్ష్యాన్ని సాధించాలని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి అన్నారు. సోమవారం బిజినేపల్లి మండల కేంద్రంలో మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎం ఎల్ ఎ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,గోరెటి వెంకన్న తో కలిసి సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ ను బహుజనులే కాకుండా అన్ని వర్గాల ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని,నవాబుల ఆగడాలను తట్టుకోలేక ప్రజలను మమేకం చేసి వీరోచిత పోరాటంతో మొగల్ చక్రవర్తులను గడగడలాడించిన మహాయోధుడని కొనియాడారు.

## దళారులను నమ్మొద్దన్న ఎమ్మెల్యే దళారి వ్యవస్థను ప్రోత్సహించడం విడ్డూరం..!

### – బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్

వనపర్తి టౌన్, జులై 22 (ప్రజా జ్యోతి): గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్స్, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే 19వ తారీఖు కొంతమంది లబ్ధిదారులకు పంపిణీ చేసి మిగతా చెక్కులను కాంగ్రెస్ నాయకుల ద్వారా ఇప్పించడం విడ్డూరంగా ఉందని మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ విమర్శించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నివాసంలో సోమవారం బిఆర్ఎస్ నాయకులు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సిఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఫోన్ ద్వారా తెలియజేసి వారికి భోజనం పెట్టి స్వయంగా అందజేసేవారని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే కొంతమందికి చెక్కులు ఇచ్చి మిగతా చెక్కులను కాంగ్రెస్ నాయకులతో పంపిణీ చేయించడం అంటే దళారి వ్యవస్థను ప్రోత్సహించడమే అవుతుందని మరి అవినీతికి ఆస్కారం ఉంటుందని ఆరోపించారు. ఇప్పటివరకు గత ప్రభుత్వం ద్వారా వచ్చిన 119 సిఎం రిలీఫ్ ఫండ్స్, 200పైగా కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం తప్ప కొత్తగా వారు మంజూరు చేయించలేదని, ఇచ్చిన హామీ ప్రకారం కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం అందజేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హయాంలోని మంజూరు కావలసిన చెక్కులు ఇంకా 1000 వరకు పెండింగ్లో వుంటాయని వాటిని నేరుగా పోస్ట్ ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పుర మాజీ ఛైర్మన్ గట్టు యాదవ్, బిఆర్ఎస్ మీడియా



ఇన్చార్జి నందిమల్ల అశోక్, నాగన్న యాదవ్, ఎద్దుల సాయికుమార్, స్టార్ రహీమ్, మహేశ్వర్ రెడ్డి, జోహెబ్, చిట్యాల రాము, పెద్ద ముక్కల రవి, హమాలీ వెంకటేష్, ఎన్ రాములు, తోట శ్రీను పాల్గొన్నారు.

## అన్ని వసతులతో అందుబాటులో ఉండే విదంగా కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలి : జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల జూలై 22(ప్రజాజ్యోతి ప్రతినిధి): కూరగాయల మార్కెట్ ను జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ , శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లు పరిశీలించారు.కూరగాయల





మార్కెట్ను ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో గల కూరగాయల మార్కెట్ ను శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి తో కలసి జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ సందర్శించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజలకు అన్ని వసతులతో అందుబాటులో ఉండే విధంగా కూరగాయల మార్కెట్ లో అవసరమైన రోడ్డు,డ్రైనేజీ పనులను చేపట్టి ప్రజలకు,వ్యాపారస్తులకు ఇబ్బంది లేకుండా చేస్తామని తెలిపారు. “డ్రైనేజ్” సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించి నేరుగా రోడ్డు డ్రైనేజ్ కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మున్సిపాలిటి వారు ఎప్పటికప్పుడు చెత్త సేకరించి తీసుకెళ్లాలని,ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు.ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,గత పది సంవత్సరాల కిందట మార్కెట్ అధిక వర్షపాతంతో కూలి పోవడం జరిగిందని,ఆ తర్వాత మున్సిపాలిటీ వారు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయడం జరిగిందని,అయినప్పటికీ సరైన వసతులు లేకపోవడం వల్ల కాంప్లెక్స్ ఇంకా పూర్తి స్థాయిలో వినియోగంలోకి రాలేదన్నారు. మార్కెట్ కాంప్లెక్స్ కు అవసరమైన పనులను చేపట్టి కూరగాయల విక్రయదారులకు,ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించే విధంగా అన్ని హంగులతో తీర్చి దిద్దుతామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్ మరియు వార్డు కౌన్సిలర్ రజక జయశ్రీ నర్సింహులు,మురళి,బాబర్ తదితరులు ఉన్నారు.

## వనపర్తిలోని డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కాలేజీలను పరిశీలించిన ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి టౌన్, జులై 22 (ప్రజా జ్యోతి): వనపర్తిలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కాలేజ్ లను సోమవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాలకు నూతన హాస్టల్ భవనం మంజూరు





చేయాలని అదే విధంగా పీజీ కళాశాలకు నూతన హాస్టల్ భవనం, ల్యాబ్స్, ఫ్యాకల్టీ, తెలుగు కోర్సు మంజూరు చేయాలని ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ని కోరారు. ఇంజనీరింగ్ కళాశాల అధికారులు విద్యార్థులు నూతన ఇంజనీరింగ్ కళాశాల భవనాన్ని త్వరగా పూర్తిచేసి మాకు కేటాయించాలని, కళాశాలకు వెళ్లే దారి మట్టి రోడ్డుతో ఇబ్బందిగా ఉందనీ నూతన రోడ్డు ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ నేపథ్యంలో జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం సంబంధిత అధికారులతో మాట్లాడి నూతన హాస్టల్ భవనాలను, ఫ్యాకల్టీ, నూతన ఇంజనీరింగ్ భవనాన్ని, రోడ్డు,బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామని వారికి తెలిపారు. రెండు రోజుల్లో బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, దాసరాజుల భాస్కర్, సహ దేవుడు, కృపాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, గడ్డం వినోద్, మిద్దె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరిన రావుల పల్లి గ్రామస్థులు చిరకాల కోరిక

### అలుగు పారుతున్న చెక్ డ్యాం.. మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు

దేవరకద్ర, జులై 22 (ప్రజా జ్యోతి) దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ మండలంలోని రావులపల్లి వాగు పై మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హయాంలో 3.8 కోట్లతో నిర్మించిన చెక్ డ్యాం ఇటీవల కురిసిన వర్షాలకు సోమవారం అలుగు పారింది. దీంతో రావులపల్లి గ్రామ రైతులు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. వర్షాకాలంలో గ్రామస్థుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని, వాగు పై మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో 3.40 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం కూడా పూర్తి అయ్యింది. దీంతో స్థానిక రైతులు, గ్రామస్తుల ఆహ్వానం మేరకు రావులపల్లి చెక్ డ్యామ్ ను స్థానిక నాయకులతో కలసి సోమవారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సందర్శించి రైతులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆల మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గం సస్యశ్యామలం చెయ్యాలనే ఉద్దేశ్యంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో దేవరకద్ర నియోజకవర్గంలో 30 చెక్ డ్యామ్ లు నిర్మించామని, వాగుల పరిసర ప్రాంతాల రైతుల బోర్లు రిచర్జ్ అయి పంటలు చేసుకుంటూ రైతులు సంతోషంగా ఉన్నారని, కేసీఆర్ ముందు చూపుతోనే ఈ ప్రాంతంలో అదనంగా కొన్ని వేల ఎకరాలు ఆయకట్టు పెరిగిందని, కరివేన ప్రాజెక్టు పూర్తి అయితే ఈ ప్రాంతం మొత్తం సస్యశ్యామలం అవుతుందని, రైతుల తరుపున మాజీ ముఖ్యమంత్రి



కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ జులై 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి) ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడుపరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వినతులు



స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులను ఒకటికి రెండుసార్లు చదివి ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చేయవద్దని తెలిపారు.
సోమవారం 74 ఫిర్యాదులు కాగా అందులో వ్యక్తిగత సమస్యలు, భూ సంబంధిత సమస్యలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు హస్టల్ సీట్ల వంటివి ఉన్నాయి. అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో గోపాల్ నాయక్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ లు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## ఫిర్యాదులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 22(ప్రజా జ్యోతి): ప్రజావాణి ఫిర్యాదులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం ఉదయం ప్రజావాణి హాల్లో జడ్పి సి.ఈ.ఒ యాదయ్య తో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు.వన మహోత్సవం



కార్యక్రమంలో భాగంగా ఆయా ప్రభుత్వ శాఖలకు నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటి ఆన్లైన్ లో జియో ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు. మొక్కలు నాటేందుకు మంచి వాతావరణం ఉన్నందున లక్ష్యం పూర్తి చేయాలని సూచించారు.పత్రికల్లో వచ్చిన వ్యతిరేక వార్తల పై ఎప్పటికప్పుడు స్పందించి తగు చర్యలు తీసుకొని నివేదికను తనకు సమర్పించాలని ఆదేశించారు. గరిష్ఠంగా మూడు రోజుల్లో నివేదిక పంపించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొత్తం (48) ప్రజావాణి ఫిర్యాదులు వచ్చాయి.నేటి ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, జిల్లా అధికారులు, వెబ్ ఎక్స్ ద్వారా తహశీల్దార్లు, ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్.ఓ.సి లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

దేవరకద్ర, జులై 22 (ప్రజా జ్యోతి) దేవరకద్ర నియోజకవర్గంలోని కొత్తకోట, అడ్డాకుల, చిన్న చింతకుంట మండలాలలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్.ఓ.సి లను సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్



రెడ్డి పంపిణీ చేశారు. కొత్తకోట మండలం పామాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి సాయిబాబా ప్రమాదానికి గురి కావడంతో వైద్యం కోసం హైద్రాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో సీఎం సహాయ నిధి ద్వారా 2 లక్షల 50 వేలు, చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామానికి చెందిన జెట్టెం మహేష్ హైద్రాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం కోసం 2 లక్షల 50 వేలు, అడ్డాకుల మండలం కాటవరం గ్రామానికి చెందిన గొల్ల వెంకటయ్యకు 43 వేల 500 రూపాయలు, పాలెం మన్నెం కొండ కు 12వేల రూపాయల ఎల్.ఓ.సి ని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల వేతనలు వెంటనే ఇవ్వాలి!

### – మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి: సీఐటీయూ వనపర్తి జిల్లా

వనపర్తి, జులై 22 (ప్రజా జ్యోతి): తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో సోమవారం సమస్యలపై వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పోరాట ఫలితంగా పెండింగ్ జీతాల కోసం 150 కోట్లు విడుదల చేసిందని కానీ ఇప్పటికీ కార్మికులకు వేతనాలు చెల్లించలేదని సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఆరు నెలల నుండి పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయితీ వర్కర్స్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ.. చాలిచాలనీ వేతనాలతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యాలు కాపాడుతూ తమ జీవితాలను కోవ్వొత్తిలాగా కరిగించుకున్న గ్రామ పంచాయతీ కార్మికులపై నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సవతి తల్లీ ప్రేమ చూపుతుందాని వారు అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కావడం జరిగింది, గ్రామపంచాయతీ కార్మికులు వారి పిల్లలకు విద్యకు సంబంధించిన వస్తువులు (సామాగ్రి) ఇప్పించడం కోసం కూడా వారితో డబ్బులు లేవు, ఈ ప్రభుత్వం వారి పిల్లలను చదువుకు దూరం చేసే విధంగా విధానాలను అవలంబిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని లేని యెడల రానున్న వర్షం కాలం సీజన్ లో గ్రామ పంచాయతీ సిబ్బంది మరో మారు ఆందోళన బాట పట్టక తప్పదని హెచ్చరిస్తున్నామన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు అర్హులైన వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. మల్టిపర్పస్ విధానాని రద్దు చేసి పీఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని. ఉద్యోగ భద్రత కల్పించాలనీ గ్రామపంచాయతీ కార్మికులపై అధికారుల వేధింపులను ఆపాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్యన్ రమేష్ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ %ఽ% వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు హనుమంత్ నాయక్ జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు హనీప్ జిల్లా నాయకులు శ్రీనివాస్, లక్ష్మన్న రామచంద్రయ్య నారాయణ లక్ష్మీనారాయణ రాములు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

**వర్ధన్నపేట, జులై 22(ప్రజా జ్యోతి ):** ఇల్లంద గ్రామం లోని అంగన్వాడీ కేంద్రం 3 లో సోమవారం అడుప రాజు ,కమలాకర్ ఆద్వర్యం లో చిన్నారులకు పలకలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామ ప్రముఖులు ఆద్వర్యం లో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు పెంచాల కుమార్ స్వామి రాయపూరం కుమారస్వామి, మాజీ వార్డు సభ్యులు పెద్దగోని కవిరాజు, గ్రామస్తులు సట్ల అనిల్ అంగన్వాడి టీచర్ బెతి మాధవి, ఆయా కవిత తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించండి

* బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే
* వెల్లువల బల్దియా గ్రీవెన్స్ లో ఫిర్యాదులు




**వరంగల్ సిటీ,జూలై22 (ప్రజాజ్యోతి)** గ్రీవెన్స్ ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కమీషనర్ ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు ఆదేశాలు అందజేశారు. గ్రీవెన్స్ లో 91 ఫిర్యాదులు స్వీకరించినట్లు కమిషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, ఎస్.ఈ లు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, డి.ఎఫ్.ఓ శంకర్ లింగం, హెచ్.ఓ రమేష్, టి.పి.ఆర్.ఓ కోలా రాజేష్ కుమార్ లతో పాటు వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. సెక్షన్ ల వారీగా ఇంజనీరింగ్-22, హెల్త్ అండ్ సానిటేషన్-07, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)-07, టౌన్ ప్లానింగ్-55 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు.

## ఆర్.ఎం.పి డాక్టర్ పైండ్ల రఘుపతిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**భూపాల్ పల్లి టౌన్ ,ప్రజా జ్యోతి ,జూలై 22.** భూపాలపల్లి 27 వ వార్డు జవహర్నగర్ కాలనీ వాస్తవ్యులు ఆర్.ఎం.పి డా.పైడ్ల రఘుపతి కి ఇటీవల శాస్త్ర చికిత్స జరుగగా నేడు వారి ఇంటికి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి వెళ్లి పరామర్శించి ఒరేయ్ ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు.వారి వెంట టౌన్ అధ్యక్షుడు కటకం జనార్దన్,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కొత్త హరిబాబు, 8వ వార్డు కౌన్సిలర్ నూనె రాజు,పట్టణ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, మొగుళ్ళపల్లి మాజీ జడ్పీటీసీ జోరుక సదయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం రాజు,గండ్ర యువసేన నాయకులు శ్రీకాంత్ పటేల్, బైక్ మెకానిక్ జిల్లా అధ్యక్షుడు రాము జిల్లా నాయకులు కట్ల పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ వీడ్కోలు ఘన సన్మానం



**తొర్రూరు, జూలై 22 ( ప్రజా జ్యోతి)** తొర్రూరు మండలం వెంకటాపురం ప్రభుత్వ పాఠశాలలో సుదీర్ఘకాలం పాటు ఉపాధ్యాయురాలిగా సేవలందించి,పాఠశాల విద్యార్థులకు చక్కని విద్యా బోధన చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాతి సేవలు మరువలేనివని గ్రామ మాజీ సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ అన్నారు.వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో సోమవారంగత పదమూడేళ్లుగా ప్రధానోపాధ్యాయురాలుగా సేవలందించిన తిరునగరి స్వాతి బదిలీ వీడ్కోలు సన్మానో త్సవ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తదనంతరం స్వాతిని పూలమాల, జ్ఞాపిక, శాలువా, సన్మాన పత్రంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శిరీష, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మాధవి, మాజీ సర్పంచ్ వెంకన్న సహపాధ్యాయురాలు హారిక గ్రామ ప్రముఖులు విద్యాభిమానులు పాల్గొన్నారు.

## 42వ డివిజన్‌లో పేదలకు ఆహార ప్యాకెట్ల పంపిణీ

**వరంగల్ సిటీ, జూలై22 (ప్రజా జ్యోతి)** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో మంత్రి కొండా సురేఖ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముంపుకు గురైన ప్రాంతాలలో పేదలకు ఆహార ప్యాకెట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలుగు సాంబేశం, పార్టీ ముఖ్య నాయకులు కంచ మల్లయ్య , జినుక రమేష్, ప్రవీణ్, మైనార్టీ నాయకుడు బషీర్, మున్సిపల్ జవాన్ ఎం. డి ఖలిం తదితరులు పాల్గొన్నారు.



# సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులను విద్యాశాఖలో క్రమబద్ధికరణ చేయాలి

**ఏ.ఐ.టీ.యూ.సీ జిల్లా ప్రధాన కార్యదర్శి.క్యాతరాజు సతీష్**



**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూలై 22.** సోమవారం రోజున ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భూపాల్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ గండ్ర. సత్య నారాయణ రావు కి ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయం లో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులందరిని క్రమంబద్ధికరణ చేయాలని, తమరి ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కి విన్నవించాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేసారు.ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాత రాజు సతీష్ మాట్లాడుతు,గత 21 సంవత్సరాలుగా సమగ్ర శిక్ష లో వివిధ విభాగాల్లో కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ లో సుమారు 32000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.జీతాలను పెరిగిన ధరలకు అనుగుణంగా ఇవ్వకుండా చాలీ చాలని వేతనాలతో విద్యాశాఖలో పనిచేస్తున్నారు.కనీస వేతనానికి కూడా వారు నోచుకోలేక పోయారు.ఈ ఉద్యోగులు పాఠశాల విద్య యొక్క మెరుగు కోసం తమ తమ నైపుణ్యాలను కృషిని అందజేసి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటంలో ఎంతో కృషి చేస్తున్నారన్నారు.అయినా కూడా గత ప్రభుత్వం వీరిని పట్టించుకోవడం మూలాన గత సంవత్సరం ఎన్నికలముందు 2023 లో రాష్ట్ర వ్యాప్తంగా 25 రోజులు సమ్మె చేయడం జరిగింది. ఈ సమ్మెలో ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు అందరూ సంఘీభావంగా వచ్చి తమ ప్రభుత్వం వస్తే వెంటనే రెగ్యులరైజ్ చేస్తామని స్వయానా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు టీ తాగే సమయం లోనే మీ సమస్య లను పరిస్కరిస్తానని హన్మకొండ ఏకశిల పార్కు లో ధర్నా చేస్తున్నా ఉద్యోగులను ఉద్దేశించి వారు ఈ ప్రకటన చేయటం జరిగిందన్నారు.. అప్పుడు వారు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు.. అదేవిధంగా భూపాలపల్లి శాసనసభ్యులు చొరవ తీసుకొని రేపు జరగబోయే అసెంబ్లీలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులర్ గురించి మాట్లాడాలని అన్నారు.. అదేవిధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని.అప్పటివరకు బేసిక్ పే కల్పించాలని, ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని..తదితర డిమాండ్ల సాధన కోసం ఎస్ఎస్సి ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమనికి పార్టీ ఎప్పుడు మీకు అండగా ఉండి మీ తరపున పోరాటం చేస్తుందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మోట పలుకుల రమేష్ గారు అన్నారు. ఈ కార్యక్రమం లో ఉద్యోగులు హాట్కర్. సూర్య కిరణ్,వసంత లక్ష్మి, తిరుపతి, చాంద్ పాషా, చంద్రకళ, వసంత, రాణి, మమత, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు, వరదలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి



సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూలై 22.** గత వారం రోజులుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, అన్ని శాఖల జిల్లా అధికారులతో సోమవారం రోజున కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశం లోఎమ్మెల్యే మాట్లాడుతూ,నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని అన్నారు. వరద ఉదృతి గల వాగుల పరివాహక ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఎవరికీ ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా వాగులపై రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిల వద్ద అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను అన్ని విధాలుగా అప్రమత్తం చేయాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకి వెళ్లోద్దని విజ్ఞప్తి చేశారు.గతేడాది ఇదే నెలలో మోరంచపల్లి గ్రామంలో వరదలు సంభవించి పెద్ద ఎత్తున ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరిగిందని, అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వరద ఉదృతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా కాపాడుకోవాల్సిన భాధ్యత మనపై ఉందని స్పష్టం చేశారు. మోరంచవాగు మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తుందని వరద ప్రభావం ఇలాగే కొనసాగితే లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని, ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. గణపసముద్రం చెరువు నీటి మట్టం రోజు రోజుకు పెరుగుతూ ఉందని నీటిమట్టం పెరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు అప్రమత్తతో ఉండాలని ఆదేశించారు.గణపసముద్రం చెరువు ద్వారా సాగవుతున్న ఆయకట్టు రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు.భూపాలపల్లి కలెక్టరేట్ లో సమీక్షా సమావేశం అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి చెరువు కట్టను పరిశీలించారు. గతేడాది ఇదే సమయంలో ధర్మారావుపేట ఊర చెరువు కట్ట నాలుగు చోట్ల గండ్లు పడగా, వాటిని నీటిపారుదల శాఖ మరమ్మత్తులు చేసింది. మళ్ళీ భారీ వర్షాలు కురిస్తే కట్ట పరిస్థితిపై ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే, కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



## బత్తుల సత్యంను సన్మానించిన ధరణి సాయి సభ్యులు

**- ధరణి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**వరంగల్ సిటీ,జూలై22 (ప్రజాజ్యోతి)** గురు పూర్ణిమ సందర్భంగా వరంగల్ ధరణి సాయి సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ప్రముఖ వాస్తు పండితుడు,షిర్డీ సాయి భక్తుడు ఆకుల రజిని ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా విశ్రాంత ఉపాధ్యాయుడు బత్తుల సత్యం, పాండురంగారావు, ప్రస్తుత ఉపాధ్యాయులు రాజ్ కుమార్ ,జీవన్ కుమార్, జర్నలిస్ట్ దివ్వెల పూర్ణ చందర్, సాయి డిజిటల్ పూర్ణ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రజనీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాతలని, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది గురువులేనని ఆయన అన్నారు. ధరణి సాయి సేవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. వాస్తు పండితుడు సాయి భక్తుడు ఆకుల రజనీ ప్రవీణ్ కుమార్ ను ధరణి సాయి సేవ సంఘం సభ్యులు శాలువా కప్పి పూలమాలలు వేసి మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ధరణి సాయి సేవా సంఘం కార్యవర్గం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పెరికవేడులో పిచ్చికుక్కల దాడిలో గొర్రె పిల్లలు మృతి



**రాయపర్తి మండలం జూలై 22 ప్రజా జ్యోతి.** రాయపర్తి మండలం పెర్కవేడు గ్రామంలో గొర్రెల కాపరి నిమ్మల అనిల్ తండ్రి సోమయ్య సోమవారం ఉదయం గొర్రెలను రోజువారి విధిగా మేపడానికి వెళ్లిన తరుణంలో ఇంటి వద్ద ఉన్నటువంటి చిన్న గొర్రె పిల్లలను (పాల పిల్లలు) గ్రామంలోని పిచ్చి కుక్కలు విచక్షణ రహితంగా దాడి చేసి సుమారు లక్ష రూపాయలు విలువ గల గొర్రె పిల్లలను చంపి వారిని ఆర్థిక నష్టం లోకి నెట్టాయి.ఈ సంఘటన చూసిన స్థానికులు గ్రామంలో గల 8 కుక్కలు గొర్రెల దొడ్డిలోకి ప్రవేశించి ఆ మూగజీవాలను మృత్యువాతకు గురిచేశాయి.ఈ విషయం తెలుసుకున్న వారి కుటుంబం గ్రామ ప్రజలు బాధను వ్యక్త పరుస్తున్నారు.ఈ సంఘటనలో ఆర్థికంగా చాలా నష్టం చవిచూసిన వారి కుటుంబానికి అధికారులు, పాలకులు వారికి కొంత ఆర్థిక నష్టాన్ని అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

# జిల్లా వైద్యాధికారి ఏం చేస్తున్నారు?



**మహబూబాబాద్‌జిల్లాప్రతినిధి,జూలై22(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ ఓపీ రోజురోజుకి పెరిగిపోతుంది.నెలక్రితం వరకు ప్రభుత్వ హాస్పిటల్ ఓపి రోజుకు 900-1000 వరకు ఉండగా ప్రస్తుతం 1500 దాటి ఇంకా పెరుగుతూనే ఉన్నారు..దీనికి ప్రధాన కారణం ఏమిటి...? మండలాల్లో ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఉండగా ప్రజలు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళడానికి కారణం ఏమిటి...? జిల్లా వైద్యాధికారి ఏం చేస్తున్నారు...? జిల్లాలోని ప్రతి మండలంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఉండగా ప్రజలు జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు ఎందుకు వస్తున్నారు అంటే మండలాల్లో ఉన్న హెల్త్ సెంటర్లో డాక్టర్లు సమయానికి అందుబాటులో లేకపోవడం ఒక కారణంగా కనిపిస్తుంటే ఉన్న డాక్టర్లనే వేరొక హెల్త్ సెంటర్ కు ఇంచార్జి గా పంపడం ద్వారా సమయానికి ఎవరు ఉండటం లేదని తెలుస్తుంది.దీ నితో పాటు ప్రైమరీ హెల్త్ సెంటర్ లలో మందుల కొరత కూడా ఉందంటూ రోగులు తెలియజేస్తున్నారు. జిల్లా వైద్యాధికారి కూడా హెల్త్ సెంటర్ల పై అలాగే ఏరియా ఆసుపత్రుల పై దృష్టి సారించి గర్భిణి స్త్రీల సాధారణ ప్రసవాలపై అలానే ప్రభుత్వ వైద్యాలయాలపై ప్రజలకు నమ్మకం కలిగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలెక్టర్ ఈ విషయంపై స్పందించి చర్యలు తీసుకోవాలని ఈ ఓపి సమస్య వలన ప్రభుత్వ వైద్యాలయంకు వచ్చే ఎమర్జెన్సీ కేసులను కాపాడాలని జిల్లాలో ప్రజలు కోరుకుంటున్నారు.

# బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి...

**- బిజెపి పార్టీ ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరికిపండ్ల అశోక్...**



**కేసముద్రం, జూలై 22(ప్రజా జ్యోతి):** కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్టేట్ లో సమగ్ర కుల గణన వెంటనే చేపట్టాలని భారతీయ జనతా పార్టీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరికిపండ్ల అశోక్ అన్నారు.సోమవారం నాడు రెవెన్యూ కార్యాలయంలోని డిప్యూటీ తాసిల్దార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల గణన చేపట్టిన తర్వాత బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు.కామారెడ్డి నుంచి కరీంనగర్ వరకు 14 నుంచి 31వ తేదీ వరకు చేపట్టిన యాత్ర ఆదివారం కామారెడ్డిలో ప్రారంభించారని తెలిపారు. బీసీ రిజర్వేషన్లు పెంచుతామని ఇటీవలే రేవంత్ రెడ్డి ప్రకటించడం అభినందనీయమన్నారు.స్థానికసంస్థల ఎన్నికలు సమీపిస్తున్నందున కుల గణన పక్రియ వెంటనే చేపట్టాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ను కామారెడ్డిలో ప్రకటించిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుల గణన చేపట్టకపోతే దేశవ్యాప్తంగా మరో ఉద్యమాన్ని తీసుకొస్తామని తెలిపారు. కుల గణనతో దేశ సమగ్రత దెబ్బ తింటుందని ప్రచారం చేస్తున్న రిజర్వేషన్ వ్యతిరేకుల వాదనలో శాస్త్రీయత లేదన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు పైండ్ల శ్రీనివాస్,గడ్డం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

***మంత్రి సీతక్క**

**ఏటూరునాగారం,జూలై 22 (ప్రజా జ్యోతి)** మండలంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పర్యటించి వరద ముంపు ప్రాంతాలను సందర్శించారు. మండల కేంద్రంలోని సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఐసీయు, ఇంటెన్సీవ్ కేర్ యూనిట్లో అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వై జంక్షన్ వద్ద ప్రైవేట్ హోటల్ ప్రారంభించారు ముళ్ళకట్ట బ్రిడ్జి వద్ద వరద ఉదృతిని సందర్శించి సంభందిత అధికారులతో మాట్లడి వివరాలు తెలుసుకున్నారు. గోదారమ్మ శాంతించాలని పసుపు. కుంకుమ గోదావరి లో వదిలి పెట్టి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.

జిల్లాలో గత నాలుగు రోజులుగా నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా అధికార యంత్రాంగానికి ఆదేశించారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా తరలించాలని అన్నారు.

వరదల నేపథ్యంలో పునరావాస కేంద్రం అన్ని ఏర్పాటు చేసి, ప్రజలను తరలించేలా పూర్తి సన్నదతో ఉండాలని అధికారుల కు సూచించారు. గోదావరికి ఎగువనున్న నుండి వచ్చే వరదకు వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహించనున్న నేపథ్యంలో తహశీల్దార్ లు, ఎంపిడివో లు తమ మండల పరిధి లోని రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో వుంటూ, ఎటువంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డ్ లు పెట్టాలన్నారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతో రోడ్లు తెగిపోయిన, ఉదృతంగా ప్రవహించేనా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని, రెండు దిక్కులా బారికేడ్లు, ప్లాస్టిక్ కోన్స్, త్రెడ్ మరే ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటు. పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నారూ అన్నారు.

వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ఆవకాశం ఉంటుదని కాబట్టి రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ అధికారులు విధ్యుత్, ఆర్ & బీ శాఖ అధికారుల సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. జిల్లాలోని చెరువులు, కుంటలు, ప్రోజెక్ట్ లలోని నీటి మట్టాలను ఎప్పటి కప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తూ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే గ్రామాల్లో పంచాయితీ సెక్రటరీ లు సైతం తమ పరిధిలోని చెరువుల నీటి మట్టాలను గమనిస్తూ. ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజల అత్యావసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు.గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు తక్షణమే పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించి క్లోరినేషన్ చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించి అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. గ్రామ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఐకేపీ సీసీలు క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శించి జ్వరాలు, డెంగ్యూ, ఇతర కేసులను గుర్తించి తక్షణమే జాగ్రత్తలు తీసుకుని వైద్య సేవలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సిఫారసు చేయాలన్నారు.నీటిపారుదల శాఖ సిబ్బంది ఏ ఈ లు వారి వారి పరిధిలోని చెరువులను తనిఖీ చేయాలనీ ఆదేశాలు జారీ చేశారు.ఏదైనా అత్యవసర మరమ్మతులు అవసరమైతే వెంటనే చేపట్టి పూర్తి చేయాలి ఈ ఈ ల ద్వారా నివేదికలను సమర్పించాలి అని ఆదేశించారు.గోదావరి వరద నీటి మట్టం పెరుగుతోందని, ఈ వరద వల్ల ప్రభావితమయ్యే గ్రామాలు, రహదారుల గురించి, సమాచారం ప్రజలకు చేరవేస్తూ ఆ ప్రాంతంలో రవాణా నియంత్రణ చర్యలు చేపట్టాము. ముంపు ప్రాంతాల ప్రజలు ఎగువ సురక్షిత ప్రదేశానికి తరలిస్తున్నాం అన్నారు.



**జిల్లా వైద్యాధికారి సిబ్బంది**

ఇతర ప్రోగ్రామ్ వైద్యులు గ్రామాలను సందర్శించి గ్రామ స్థాయిలో పారిశుద్ధ్య కార్యకలాపాలను పరిశీలించి, గర్భిణీలను గుర్తించి వైద్య సేవలకు ఆసుపత్రులకు తరలించాలి. జ్వరాలు,డెంగ్యూ కేసులను గుర్తించి వైద్య సేవలు అందించడం జరుగుతుంది అన్నారు.

వర్షాలు పారిశుద్ధ్యం, ఆరోగ్య సమస్యల పరంగా రానున్న 3 రోజులు మరింత క్లిష్టమైనవి. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితులను నా దృష్టికి గాని జిల్లా కలెక్టర్ దృష్టికి తేవాలని సూచించారు.ఆమె వెంట జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అడిషనల్ కలెక్టర్ పి శ్రీజ. మహేష్ బాబా గీతే. డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్. తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ పై రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

## మండల వ్యవసాయ అధికారి ఎస్ వెంకన్న...

కొండమల్లేపల్లి, జూలై 22, ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల వ్యవసాయ అధికారి వెంకన్న ప్రజాజ్యోతితో మాట్లాడుతూ రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారికి పలు సూచనలు తెలియజేశారు. కొండమల్లేపల్లి మండలంలో నాలుగు రెవెన్యూ గ్రామాలకు కలిపి ఒక క్లస్టర్ ఉంటుంది. మండలంలో మూడు క్లస్టర్లు ఉన్నాయి. కొండమల్లేపల్లి క్లస్టర్లోకొండమల్లేపల్లి ,ధోనియాల ,సిప పల్లి ,చింతకుంట్ల, గ్రామాలు వస్తాయి.ఈ క్లస్టర్ కి వ్యవసాయ విస్తరణ అధికారి సురేష్ ఉన్నారు. వీరి ఫోన్ నెంబర్ 7288892423. గాజి నగర్ క్లస్టర్ కి గాజినగర్, చెన్నారం ,కోల్ ముంతల్ పహాడ్ , ఏపూర్ గ్రామాలు వస్తాయి. ఈ క్లస్టర్ కి వ్యవసాయ విస్తరణ అధికారి సర్దార్ ఉన్నారు. వీరి ఫోన్ నెంబర్ 7288892425. పెండ్లి పాకల క్లస్టర్ కి పెండ్లిపాకల పకిర్ పురం, చేన్నం నేనిపల్లి , వర్ధమాని గూడెం గ్రామాలు వస్తాయి. ఈ క్లస్టర్ కి వ్యవసాయ విస్తరణ అధికారి అనంతలక్ష్మి ఉన్నారు. వీరి ఫోన్ నెంబర్ 7288892424.వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) లు అందరూ అందుబాటులో ఉన్నారు. రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్న వీరిని సంప్రదించవచ్చు. అలాగే మండల వ్యవసాయ అధికారి నన్ను కూడా సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ లను సంప్రదించండి. ఆధార్ కార్డు తీసుకొని వస్తే మీ పూర్తి వివరాలు చూసి చెబుతాము. ఇప్పటివరకు కేవలం లక్ష రూపాయల కంటే తక్కువగా ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ అయ్యింది. మీకు అన్ని విధాలుగా సహాయం



చేయడానికి వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉన్నది. వ్యవసాయ విస్తరణ అధికారులను ఫోన్లో కూడా మీరు సమాచారం అడగవచ్చు. అందరూ అందుబాటులో ఉంటారు.

మీరు ఏ ప్రశ్న అడిగినా మీకు ఏ సందేహాలు ఉన్న నివృత్తి చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము.ఏ ఈ ఓ లు అందరూ రైతు వేదికలలో మీకు అందుబాటులో ఉంటారు.

రుణమాఫీ అయిన రైతు సోదరులు రెన్యువల్ చేయించుకొని నూతన లోన్లను తీసుకోగలరు.

ప్రతి రైతుకి రుణమాఫీ అయ్యే విధంగా మండల వ్యవసాధికారిగా నేను కృషి చేస్తాను.

మీకు ఎటువంటి సందేహాలున్న నా యొక్క ఫోన్ నెంబర్ కు రైతులు ఫోన్ చేయవచ్చని 7288894486 వారు తెలిపారు.

# నేరరహిత సమాజమే ధ్యేయంగా అధికారులు మరియు సిబ్బంది సమిష్టి కృషి చేయాలి.

- కమీషనర్ సుధీర్ బాబు ఐపిఎస్
- నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా దర్యాప్తు విధానాలు
- సివిల్ వివాదాలకు పోలీసులు దూరంగా ఉండాలి
- రోడ్డు ప్రమాదాల విశ్లేషణ మరియు నివారణ బృందాల ఏర్పాటు

భువనగిరి,జులై 22 (ప్రజాజ్యోతి)

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు,అదనపు డీసీపీలు,ఎసిపిలు,మరియు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ నేరేడ్ మెట్ లోని కమీషనర్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాచకొండ పరిధిలో జరిగే నేరాలను అరికట్టాలని,నేరస్తులను పట్టు కోవటంలో, నేర పరిశోధనలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు సీసీటీవీ కెమెరాలను ఉపయోగిం చుకోవాలని అధికారులకుసూచించారు.

అంతర్రాష్ట్ర,దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని ఆదేశించారు.రాచకొండ పరిధిలోని పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని,వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తమ సమస్యలతో స్టేషన్ కు వచ్చే బాధితులతో స్నేహ పూర్వకంగా నడుచు కోవాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.వీలైనంతతక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని,ఫుట్ పెట్రోలింగ్ ను మరింత ముమ్మరం





చేయాలని,సైకిల్ ద్వారా కూడా పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.ఉన్నతా ధికారులు తమ పరిధిలో ఉండే స్టేషన్లను క్రమం తప్పకుండా చెక్ చేయాలని, సమర్థవం తంగా పనిచేసే అధికారులు, సిబ్బందికి ప్రోత్సాహకాలు అందిస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక నైపుణ్యం, ఆసక్తి, అనుభవం ఉన్న వారికి ఆయా విభాగాల్లో పని చేసేందుకు అవకాశం ఇస్తామని తెలిపారు. ముఖ్యంగా సివిల్ వివాదాలలో పోలీసులు పాల్గొనకూడదు అన్నారు. తమ విధి నిర్వహణలో పారదర్శకంగా, నిజాయితీగా, జవాబుదారీతనంతో ఉండాలని,చట్టపరిధిలోనే పనిచేయాలని,దర్యాప్తు నిబంధనలకు అనుగుణంగా నేర పరిశోధన జరగాలని, గరిష్ట శిక్షారేటు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నేరస్థులు తప్పించుకోవడానికి వీలు లేని విధంగా విచారణాధికారులు, కోర్టు,మానిటరింగ్ అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.త్వరి తగతిన కేసుల దర్యాప్తు పూర్తి చేయాలని,నేరస్తులకు గరిష్ఠశిక్ష పడేలా బలమైన సాక్ష్యా ధారాలను సేకరించాలని సూచించారు.మహిళలు, చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడే వారిపై కఠిన సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం ద్వారా రోడ్డు ప్రమాదాలు,జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాద విశ్లేషణ మరియు నివారణ బృందాలలిను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

డ్రగ్స్ సరఫరా మరియు వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని,కేవలం ఎస్ఓటీ బృందాలు,మాత్రమే కాకుండా గతంలో ఎస్ఓటీలో పనిచేసిన అనుభవం ఉన్న అన్ని విభాగాల అధికారులు మరియు,సిబ్బంది డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలను అరికట్టడం తమ బాధ్యతగా భావించాలని,యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతులు నష్టపోకుండా కల్తీ విత్తనాలలిను అరికట్టాలని, అటువంటి దుకాణాల మీద దాడులు చేయాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న లిసైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని,సైబర్ నేరాల ద్వారా బాధితులు కోల్పోయిన డబ్బు మొత్తం రికవరీ అయ్యేలా పని చేయాలని సూచించారు.ప్రజలను సైబర్ నేరాల పట్ల అప్రమత్తం చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో డీసీపీ యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్,డీసీపీ ఎల్ బి నగర్ ప్రవీణ్,కుమార్ ఐపిఎస్,డీసీపీ ఎస్బి,కరుణాకర్,డీసీపీ క్రైం అరవింద్,బాబు,డీసీపీ మహేశ్వరం,సునీత రెడ్డి, డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సహకారం తో

### కరెంటు స్తంబాలు మరియు వీధి,దీపాలు ఏర్పాటు

భువనగిరి,జులై 22 (ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణం లోని అర్బన్ కాలనీ లో కరెంట్ పోల్స్ వీధి,దీపాలు,లేక చాలా అవస్థలు పడుతున్నారని గత బి,ఆర్,ఎస్ పాలకులకు ఎంత



చెప్పిన,పట్టించుకోలేదని యువజన కాంగ్రెస్ నాయకులు వస్తువుల సాయి కిరణ్ మండి పడ్డారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ15వ వార్డు,అర్బన్ కాలనీ లో విద్యుత్,దీపాలు కరెంట్ స్తంబాల సమస్య ఉందని భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే,కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి చెప్పడం తోవెంటనే స్పందించి కాలనీ లో సమస్యలను,పరిష్కారం చేసిన ఎమ్మెల్యే కు,మున్సిపాల్ చైర్మన్ కు కాలనీ వాసుల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎస్టీవో అకౌంటెంట్ కు వీడ్కోలు

ఆలేరు, జూలై 22(ప్రజాజ్యోతి):


ఆలేరు ఎస్ టి ఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఎండి ఖదీర్, ఆఫీస్ సబార్డినేట్ సత్యనారాయణ లు బదిలీ పై వెళ్తున్న సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారికి ఘనంగా వీడ్కోలు నిర్వహించారు. సోమవారం ఆ సంఘం అధ్యక్షుడు కడారు రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు ఆధ్వర్యంలో ఖదీర్, సత్యనారాయణ లకు శాలువా కప్పి స్వీట్ అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా రమేష్ బాబు, బాలరాజులు మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా విశేష సేవలందించిన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ బదిలీపై వెళ్తున్న కడి కార్యాలయంలో కూడా ఇక్కడి మాదిరిగా విలువైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ టి ఓ కట్ట శ్రీనివాసులు, జిల్లా డి టి ఓ కార్యాలయం ఎస్ టి ఓ ప్రతిమ, లక్ష్మణ్, శ్రవణ్ కుమార్, కార్యాలయం సిబ్బంది జీవన్, సంధ్య, సుజాత, శ్రీనివాస్, గుర్నాథ్, సర్వేశ్వర్, శ్రీనివాస్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు వి యాదగిరి, కే సత్తయ్య, సత్తయ్య, జి జగన్ మోహన్, వి క్రిస్టఫర్, జి లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

# ప్రతి మొబైల్ షాప్ ల వద్ద

- సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
- మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్
- యాదాద్రి జిల్లా అధ్యక్షులు
- సయ్యద్ మహేబూబ్ జానీ

భువనగిరి,జులై 22 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా లోని మొబైల్,టెక్నీషియాన్,కం ఓనర్స్,సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశం లో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా మొబైల్ టెక్నీషియన్స్ కం ఓనర్ యాదాద్రి,భువనగిరి జిల్లా అధ్యక్షులు సయ్యద్ మహేబూబ్ జానీ మాట్లాడుతూ.తరచుగా మొబైల్ షాపుల వద్ద దొంగతనాలు జరుగు తున్నాయని వాటి వల్ల లక్షల రూపాయలు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసారు.పేద మధ్య తరగతి కుటుంబాలు సెల్ షాపుల పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని ఇలా దొంగలు,షాపులపై పడి తాళాలు పగలకొట్టి విలువైన సామాగ్రి ని.ఫోన్ లను ఎత్తుకెళ్తున్నారని



అన్నారు. అందుకే ప్రతి షాపు వద్ద విడిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకో వడం వల్ల దొంగతనాలు నివారించవచ్చుఅని అన్నారు. అలాగే పట్టణం లో రాత్రి పూట పోలీసులు గస్తి పెంచాలని, దొంగతనాలు జరగకుండా చూడాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.దొంగతనాలుచేసే వారు ఎంతటి వారైనా సరే వదిలి పెట్టకుండా కఠినంగా శిక్షించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో అసోసియేషన్ సభ్యులు,అలీ,ఎండీ ఆరిఫ్, బక్కర్,నాగేంద్ర, బాబు,బాను ప్రసాద్,ఇమ్రాన్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని ధర్నా

## భువనగిరిలో 5000మంది పైగా విద్యార్థులతో మహార్యాలీ రాస్తారోకో

యాదాద్రి భువనగిరి. జూలై 22 (ప్రజా జ్యోతి) జిల్లా ప్రతినిధి.

2024 బడ్జెట్లో విద్యారంగానికి 20% నిధులు కేటాయించాలి పల్లగొర్ల మోదీరాందేవ్

భువనగిరి,: విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న 7000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వేలాదిమంది విద్యార్థులు బోనగిరి బాయ్స్ %స్త్రశీక్% కాలేజ్ నుంచి ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ, రాస్తారోకో, పోలీసులు ఆపడంతో ధర్నా చేశారు ఎడ్ల మహాలింగం,మణికంఠ గౌడ్, వట్టెం మధు,నితీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన 7000 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి మారలేదు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో కొఠారి కమిషన్ ఆధారంగా విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిరుద్యోగులను నిలువున ముంచుతుంది మెగా%ఙాజ% 25వేల ఉద్యోగాలు ఇవ్వాలి గ్రూప్1,2,3, పోస్టుల %ఙా%నుండి %ఱ+%కి పేర్లు మార్పుకు2700 కోట్లు ఖర్చుపెట్టిన ఈ గొప్ప ప్రభుత్వానికి స్కైవర్లకు ఫ్లైఓవర్లకు మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇస్తానందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుంది ప్రభుత్వం సంక్షేమ హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం తుంగలోకి దొరుకుతుంది రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఎదవకుండా కుట్ర చేస్తున్నారు ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి లేనియెడల



పెద్ద ఎత్తున %వీూ% ఆర్ కృష్ణన్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, మణికంఠ గౌడ్, వట్టెం మధు,నితీష్ కుమార్ ,నుచు మహేష్,నవీన్,సిద్ధు, ఆకాష్,సతీష్, రమేష్, శ్రీకాంత్ మనోజ్, ఓం ప్రకాష్,బింగి దీపక్, రమాదేవి, మానస, సుప్రియ,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు

# పీడిత ప్రజల గొంతుక దాశరథి

తుంగతుర్తి జులై 22 (ప్రజా జ్యోతి)

నా తెలంగాణ.. కోటి రతనాల వీణ' అని ఎలుగెత్తి చాటి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఊపిరిలూదిన ధీశాలి, పీడిత ప్రజల గొంతుక దాశరథి కృష్ణమాచార్యులు అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా



నాయకులు గుండ గాని రాములు గౌడ్ అన్నారు.సోమవారం దాశరథి కృష్ణమాచార్యులు జయంతి వేడుకలను పురస్కరించుకొని తుంగతుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాశరథి చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సీతయ్య, రాములు గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ...నిజాం నిరంకుశ పాలన, భూస్వాములు, పెత్తందార్ల అరాచకాలపై అక్షర శరాలతో ధిక్కార స్వరం వినిపించి, స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు కోల్పో యి జీవచ్ఛవాల్లా బతుకుతున్న తెలంగాణ సమాజంలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారన్నారు. దాశరథి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్ గౌడ్, బొంకూరి శ్యామ్, లకావత్ యాకు నాయక్, తడకమళ్ల రవికుమార్, మల్లెపాక వెంకన్న, గునిగంటి సంతోష్ గౌడ్, కొండగడుపుల వెంకటేష్, బొజ్జ సాయికిరణ్, గోపగాని వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల అభివృద్ధికి అన్ని రంగాల్లో అవకాశం కల్పించాలి

### రాష్ట్ర కార్యదర్శి వెంకట్ ముదిరాజ్

### జిల్లా నాయకులు మద్రి యాదగిరి ముదిరాజ్

(ప్రజా జ్యోతి) తిప్పర్తి

ముదిరాజుల అభివృద్ధి కొరకై అన్ని రంగాల్లో అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించాలని ముదిరాజుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బొల్లా వెంకట్ ముదిరాజ్. జిల్లా నాయకులు మద్రి యాదగిరి లు అన్నారు తిప్పర్తి మండల కేంద్రంలోని ముదిరాజుల సమస్యలు పరిష్కరించాలంటూ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలలో మండలాలలో వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుందని అందులో భాగంగానే ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ ఏలోకి మార్చాలని వినతి పత్రం సమర్పించడం జరిగిందని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజుల అభివృద్ధి కోసం కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఏర్పాటు చేస్తూ ప్రకటించినందున ధన్యవాదాలు అని అన్నారు . దానికి మా సంఖ్య పరంగా కూడా ఆలోచించి ప్రతి సంవత్సరానికి 1000 కోట్లు కేటాయించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు ఆరు జీవన ప్రకారం చెరువు కుంటలపై మత్స్య సంపదపై తెనుగు. ముత్త రాశి. ముదిరాజ్. బెస్త. గంగపుత్ర. మరియు గుండ్ల కులాలకు మాత్రమే హక్కులు ఉండే విధంగా చట్టపరమైన ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరుతున్నామని అన్నారు . ముత్స్య కారుల అభివృద్ధికి 1000 కోట్లు నిధులు మంజూరు చేసి 75% సబ్సిడీతో సంక్షేమ పథకాలు చేపట్టాలి. తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాయించాలని. దానికి ఒక ముదిరాజును మాత్రమే చైర్మన్ గా నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు వారు అన్నారు . అభయ హస్తంలో పేర్కొన్న నాలుగు హామీలతో పాటు ఈ క్రింది వాటిని ముదిరాజుల అభివృద్ధి కోసం పరిగణలోకి తీసుకోవాలని కోరుతూ తెలంగాణ మత్స్య అభివృద్ధి కోసం తెలంగాణ మత్స్య కో-ఆపరేటివ్ ఫెడరేషన్కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్ మరియు పాలకమండలిని నియమించవలసిందిగా కోరుచున్నాము అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆకిటి కృష్ణయ్య. నూకల ఎంకన్న. గుండబోయిన శ్రీను గుండెబోయిన అశోక్ వాకిటి అశోక్. జినుకల లక్ష్మీనారాయణ . నాగరాజు. తదితరులు పాల్గొన్నారు

# అర్బన్ కాలనీ డెవలప్ మెంట్ కమిటీ ఎన్నిక

భువనగిరి,జులై 22 (ప్రజాజ్యోతి)

సోమవారం,స్థానిక దుంపల మల్లారెడ్డి భవనంలో అర్బన్ కాలనీ డెవలప్ మెంట్ కమిటీని నూతనంగా ఎన్ను కోవడం జరిగింది.ఈ కమిటీ ఎన్నికకు సిపిఎం రాష్ట్ర కమిటీ, సభ్యులు బట్టుపల్లి అనురాధ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆసియా ఖండంలోని,అతిపెద్ద కాలనీగా, పేరు తెచ్చుకున్న భువనగిరి మున్సిపాలిటీ లోని అర్బన్ కాలనీ,సమస్యలకునిలయంగా మారి కాలనీ వాసులను,అనేక ఇబ్బందులకు గురిచేస్తుంది. పాలించే,పాలకులు ఎన్నికల సమయంలోనే కాలనీలో పర్యటన చేసి ఎన్నికల అనంతరం కాలనీ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేకుండా, వ్యవహరిస్తున్నారని వారు అన్నారు.కాలనీలో అండర్, గ్రౌండ్ డ్రైనేజీ సమస్య, వీధిలైట్ల,సమస్య,కాలనీ నుండి భువనగిరి పట్టణానికి వెళ్లే రైల్వే అండర్ పాస్ సమస్య ఉందని దీనిపై,ఎవరు పట్టించుకునే పరిస్థితి లేదని ఈ కమిటీ ద్వారా అర్బన్ కాలనీ అభివృద్ధికై దఫలవారీ కార్య క్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు.అర్బన్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులుగా ఎస్ కే రియాజ్, ప్రధాన కార్యదర్శిగా ఆర్ తరుణ్,ఉపాధ్యక్షులుగా సంజయ్,ఎ,శివకుమార్, సహకారదర్శులుగా,కె,విక్రమ్, ఎస్ డి,అజీమ్ బాబా,కోశాధి కారిగా,పి,వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

# రైతు బీమా కాంగ్రెస్ ధీమా

– రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

– మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు నాగరాజ్ గౌడ్




కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి (బిబిపేట్) జూలై 22. బీబీపేట్ మండలంలో ఈనెల 28వ తేదీ వరకు నూతనంగా పట్టా పాస్ బుక్ పొందిన రైతులు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు వయస్సు గల రైతులు భీమాకు అర్హులని వారు 2024-25 సంవత్సరంకు గాను భీమా ధరఖాస్తు చేసుకోవాలని మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమా నమోదు చేసుకున్న రైతు మరణిస్తే రైతు కుటుంబానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల బీమా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక్క గుంట నుంచి ఎన్ని ఎకరాలు ఉన్న రైతు అయినా ప్రమాదవశాత్తు కానీ ఏ ఇతర కారణాల వల్ల మరణించిన రైతు కుటుంబాలు ఆగం కావద్దని వారిని ఆర్థికంగా అదుకునే ఉద్దేశంతో వారి సంక్షేమం కోసం లబ్ధి చేకూరుస్తూన్న రైతు భీమా పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం యధావిధిగా కొనసాగించడం హర్షణీయమన్నారు రైతులు భీమా దరఖాస్తు ఫారం నింపి దానితో పాటు నూతనంగా వచ్చిన పట్టా పాస్ బుక్, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, ఒకవేళ నామిని 18 సంవత్సరాలకు తక్కువగా ఉన్నచో అపాయింటీ ఆధార్ కార్డు, ఆయా ధృవపత్రాల జిరాక్సులు బీమా ఫారం తో ఆగస్టు 5 తేదీ లోపు జత చేసి క్లస్టర్ పరిధిలోని రైతు వేదికల్లో సంబంధిత ఏఈవోలకు నేరుగా రైతులు అందించాలని ఆయన కోరారు గతంలో నమోదు చేసుకున్న రైతుల భీమా యదావిధిగా కొనసాగుతుందన్నారు ఒకవేళ నామిని పేర్లలో మార్పులకు అవకాశం ఉందన్నారు ఇప్పటికే ఒక లక్ష వరకు రుణమాఫీ చేసి రైతుల కుటుంబాల్లో వెలుగు నింపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు రైతు కుటుంబాలకు దీమా కల్పించేందుకు రైతు బీమా పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ కి రైతాంగం ఎల్లవేళలా రుణపడి వుంటుందని రైతుల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 22. కామారెడ్డి లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 91 ఫిర్యాదులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ.. ఫిర్యా దులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను శాఖల వారీగా పంపి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ చందర్, డిపిఓ శ్రీనివాసరావు, సిపిఓ రాజారాం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్డీఓ కార్యాలయం ముందు పోడు రైతుల ఆందోళన

– పోడు రైతుల సమస్యలపై శాసనసభలో చర్చించాలి

– పోడు భూముల సాధన కమిటీ డిమాండ్



బోధన్,జూలై 22(ప్రజా జ్యోతి) : చందూర్ మండలంలోని గ్రామాల్లో గిరిజనేతర నిరుపేద రైతులు గత 30 సంవత్సరాలుగా పోడు భూమిని సాగు చేసుకుని జీవిస్తున్నారని, అర్హులైన నిరుపేద పోడు రైతులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని కోరుతూ పోడు భూముల సాధన కమిటీ నాయకులు, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆర్ డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఆర్ డీ ఓ అంబదాస్ రాజేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోడు భూముల సాధన కమిటీ కన్వీనర్ నన్నేసాబ్ మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు పట్టాలిచ్చి, గిరిజనేతరులకు మొండి చేయి చూపిందని మండిపడ్డారు. శాసనసభ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి పోడు భూములకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోడు రైతులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శాసనసభ సమావేశాల్లో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పోడు రైతుల సమస్యలపై గళమెత్తాలని కోరారు. ప్రభుత్వం పోడు రైతులకు పట్టాలు ఇవ్వకపోతే పోడు రైతుల పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోడు రైతులు సాయిబాబా, వెంకన్న, హన్మండ్లు, సాయిలు, శ్రీను,సాయి, గంగారం, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం



బోధన్,జూలై 22 (ప్రజా జ్యోతి) : రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు,బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు బోధన్ మండలంలోని రాజీవ్ నగర్ తాండ రైతులు, కాంగ్రెస్ నాయకులు వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు విశ్వనాథ్, రవిదాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పకుండా నెరవేరుస్తుందని అన్నారు. ఎలక్షన్ల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలలో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మొదటి విడతగా ఈనెల 18 న రైతుల ఖాతాల్లో ఒక లక్ష రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విటల్,మేఘ్య, రవి,టిక్క,మోహన్,నెహ్రూ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోచారం ప్రాజెక్ట్‌లోకి వరద నీరు

– ప్రాజెక్టులోకి చేరుతున్న కొత్త నీరు – సంతోషం వ్యక్తం చేస్తున్న ఆయకట్టు రైతులు

నాగిరెడ్డిపేట్, జులై 22(ప్రజా జ్యోతి):- తూఫాన్ ప్రభావం వల్ల గత రెండు రోజులుగా కురిసిన వర్షాలతో ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు రావడంతో పోచారం ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతుంది. లింగంపేట్, గుండారం ప్రధాన వాగుల ద్వారా సుమారు 2767 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నట్లు ఇరిగేషన్ డిఈ వెంకటేశ్వర్లు తెలిపారు ఈ భారీ వరద ద్వారా నీరు వచ్చి చేరుతుండటంతో క్రమేపీ పోచారం నీటి నిల్వలు పెరుగుతున్నాయి. రెండు రోజులుగా కురిసిన వర్షం కారణంగా ఎగువ ప్రాంతాలైన గాంధారి, లింగంపేట్, గుండారం నుండి నీటి ప్రవాహం అధిక మొత్తంలో వస్తున్నట్లు తెలిపారు. పోచారం ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి దాదాపు 2767 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోందని దాంతో 1464 అడుగులకు గాను 1450.00 అడుగులకు చేరుకుంది. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద రెండు మూడు రోజులలో ఇదే విధంగా కొనసాగితే పోచారం ప్రాజెక్టు నిండే అవకాశముందని డిఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రాజెక్టులోనికి భారీగా వరద నీరు రావడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వానాకాలం పంటకు ఎటువంటి డోకాలేదని రైతులు సంతోషం చెందుతున్నారు.



## జీవనభృతికై బోధన్‌లో బీడీ కార్మికుల ర్యాలీ, ధర్నా




బోధన్,జూలై 22 (ప్రజా జ్యోతి) : జీవన భృతికై బోధన్ పట్టణంలో బీడీ కార్మికులు ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్(ఐ ఎఫ్ టి యూ) ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీతో మహాలక్ష్మీ మందిరం నుండి శర్బతి కెనాల్,అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఆర్డీఓ కార్యాలయం చేరుకొని ధర్నా నిర్వహించి ఆర్డీఓ కు వినతి పత్రంతో పాటు వ్యక్తిగత దరఖాస్తు ఫారాలను ఇవ్వడం జరిగింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి బీడీ కార్మికులకు చేసిన వాగ్దానం ప్రకారం రూ 4016 రూపాయాల జీవన భృతి ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్(ఐ ఎఫ్ టీ యూ) జిల్లా ఉపాధ్యక్షులు బి.మల్లేష్ మాట్లాడుతూ గతంలో బీ ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉండగా బీడీ కార్మికులందరికీ జీవనభృతిని ఇస్తానని చెప్పి,కటాఫ్ డేటును తొలగించకుండా 2014 ఫిబ్రవరి 28 తరువాత పిఎఫ్ నంబర్లు కలిగిన వారికి ఇవ్వకుండా మోసం చేసిందని బిఆర్ఎస్ పార్టీని మొన్నటి ఎన్నికల్లో ఓడించారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి బీడీ కార్మికులు గెలిపించాలని,రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో బీడీ కార్మికులకు అందరికీ ఇస్తున్న జీవనభృతిని 2016 నుండి 4016 రూపాయలకు పెంచి కటాఫ్ డేటును తొలగించి అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఇస్తానని వాగ్దానం చేశారని గుర్తు చేశారు. ఆరు నెలలు గడుస్తున్నప్పటికి బీడీ కార్మికులకు చేసిన వాగ్దానాన్ని అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు. బీడీ కారా[illegible]నాలు కేంద్ర ప్రభుత్వ విధానాల మూలంగా సరిగా నడవడం లేదని దానితో కార్మికులకు సరిపడా పని లేక వారి కుటుంబాల జీవనం దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీ కార్మికులతో పాటు బీడీ ప్యాకర్స్,నౌకర్ స్టాఫ్, నెలసరి ఉద్యోగులు,గంపా వాలా,చాటన్ వాల,బట్టీ, కమిషన్ దారులు అందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ :4016 రూపాయాలు జీవనభృతిని వెంటనే చెల్లించాలని లేనియెడల అసెంబ్లీని కూడా ముట్టడిస్తామని బి.మల్లేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం అధ్యక్షులు పడాల శంకర్, కార్యదర్శి సుల్తాన్ సాయిలు, ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్లు పట్టణ అధ్యక్షురాలు బి. నాగమణి, ఐ ఎఫ్ టీ యూ నాయకులు డి.పోశెట్టి,బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు వి.గంగామణి, శోభ, బుజ్జి, అనిత, కళావతి, తులసి, పద్మ, గోదావరి తదితరులు అధిక సంఖ్యలో బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్‌లలో పని చేయని మొబైల్ ఫోన్లు!

– స్పందించని విద్యుత్ శాఖ అధికారులు? – ఇకనైనా ఆ ఫోన్ నెంబర్ కలిసేనా!



నాగిరెడ్డిపేట్, జులై 22(ప్రజాజ్యోతి) మండలంలోని జప్తి జానకంపల్లి బంజారా,మాల్తుమ్మెద,విద్యుత్ సబ్ స్టేషన్ లలో మొబైల్ ఫోన్లు పని చేయడం లేదని ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడైనా విద్యుత్ అంతరాయం ఏర్పడితే సమాచారం కోసం సంబంధిత సబ్ స్టేషన్ లోని ప్రభుత్వం హెల్ప్ లైన్ నంబర్లను సబ్ స్టేషన్ లో అందుబాటులో ఉంచిన విషయం విధితమే కానీ వాటికి భద్రత కరువైందని అవి పని చేయడం లేదని ప్రజలు వాపోతున్నారు ఎప్పుడైనా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఫిర్యాదు చేసేందుకు సబ్ స్టేషన్ లోని నంబర్ కు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తోందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు . విద్యుత్ సరఫరాలో అంతరాయాలుంటే 5-10 నిమిషాల్లో గుర్తించి పరిష్కరిస్తామని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉంటున్నాయి. వర్షం పడి సరఫరా నిలిచిపోయిందని ఫిర్యాదు చేసేందుకు అధికారులకు ఫోన్లు చేసినా వినేవారు కరువయ్యారనిహాప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హావర్షకాలంలో సమస్యలు తలెత్తకుండా ముందుగానే మాన్‌సూన్ పనులు పూర్తిచేసినట్లు ఉన్నతాధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అలా కన్పించడంలేదు. ఫిర్యాదులు పట్టించుకోకుండా కొంతమంది సిబ్బంది ఫోన్లు పక్కన పెడుతున్నారనే ఆరోపణలున్నాయి.

## గంగమ్మ వాగుకు వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలి

– మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి – బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా



కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి జూలై 22 కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని గంగమ్మ వాగుపై వచ్చిన వార్త కథనాన్ని బిఆర్ఎస్ నాయకులు వాగు వద్ద, సాగుతున్న నత్తనడకన కార్యక్రమాలను పరిశీలించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా, లేక ప్రభుత్వం నుండి నిధులు యధావిధిగా రావడం లేదా, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో విడిచిపాను మొదలుపెట్టి గత ఆరు నెలలు దాటిన పూర్తికాని బ్రిడ్జి నిర్మాణ పనులు, వీటిపై ప్రతిపక్ష నాయకులు స్పందిస్తూ నిరసన కార్యక్రమాన్ని వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ ఆదివారం కురిసిన భారీ వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లాయి. చెరువుల్లోకి, కుంట్ల లోకి నీరు చేరింది. గంగమ్మ వాగు వద్ద వాహనాలు వెళ్లడానికి ప్రమాదంగా ఉండడంతో ఎస్ ఐ విజయ్ ఆధ్వర్యంలో రోడ్డును బ్లాక్ చేశారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గంగమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పనులు నత్త నడకన నిర్వహిస్తున్నారని, వాగు ఉధృతంగా పారడం తో, మండల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లడానికి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అసంపూర్తిగా నిర్మించిన బ్రిడ్జి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దశరథ్ రెడ్డి మాట్లాడుతూ...! కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్న పనులు నత్తనడకన నడుస్తున్నాయని, ఆర్అండ్ బి అధికారులు, ఎమ్మెల్యే స్పందించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని, గత ప్రభుత్వంలో మంజూరైన పనులను నిర్వహించలేని చేతగాని ప్రభుత్వం, అసమర్థత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. తాత్కాలిక మరమ్మతులు చేపట్టకపోతే ఆర్అండ్ బి, ఎమ్మెల్యే కార్యాలయాలను ముట్టడించడానికి కూడా వెనుకాడమని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గురిజాల నారాయణరెడ్డి, పడిగెల శ్రీనివాస్, ఉప్పల్వాయి మాజీ సర్పంచ్ గంగారం, బొమ్మిడి రామ్ రెడ్డి, గొల్లపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రెడ్డి మల్లేష్, జంగం లింగం, కన్నాపూర్ మాజీ సర్పంచ్ రాజనర్సు, పోతు నూరి ప్రసాద్,కూడెల్లి బాలరాజు, పాల మల్లేష్, లింగాపురం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు లీకేజీ టార్గెట్‌ను త్వరగాగతిన పూర్తి చేయాలి

– కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్

కామారెడ్డి బ్యూరో 22 జూలై (ప్రజా జ్యోతి) సోమవారం కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ డి ఆర్ డి ఏ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న బ్యాంకు లీకేజీ టార్గెట్ ను త్వరగాగతిన నెలల వారీగా అన్ని మండలాల్లో పూర్తి చేయాలని డి ఆర్ డి, పి డి చందర్ ను ఆదేశించారు. మహిళా శక్తి లో భాగంగా గుర్తించిన అన్ని రకాల యాక్టివిటీలు, గ్రౌండింగ్ పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డి ఆర్ పిడి చందర్ నాయక్, డిపిఎం రమేష్ , రవీందర్,సుధాకర్ ,వకుళ తదితులు హాజరయ్యారు.



## సర్టిఫికెట్లు అందజేసిన కలెక్టర్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 22. అగ్రికల్చర్ మేనేజింగ్ కోర్స్ పూర్తి చేసిన వారికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. కోర్సు పూర్తి చేసిన వారు ఫర్టిలైజర్ షాపులు నడపాలని చెప్పారు. విత్తనాలు పురుగుల మందులు పై అవగాహన ఉండాలన్న ఉద్దేశంతో ఇలాంటి కోర్సు చదివించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ భాగ్యలక్ష్మి ఉన్నారు.

## నర్సరీని సందర్శించిన మండల అభివృద్ధి అధికారి



గాంధారి మండలం (ప్రజా జ్యోతి) జూలై 22 మండల కేంద్రంలోని తిప్పారం, సోమవారంలో గల నర్సరీలను మండల అభివృద్ధి అధికారి రాజేశ్వర్ పరిశీలించారు. నర్సరీలో ఉన్న మొక్కలను ప్రతి ఇంటికి 6 చొప్పున మొక్కలు నాటించే విధంగా ప్రత్యేక అధికారులు కృషి చేయాలన్నారు. నర్సరీ ప్రాంగణంలో పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని అన్నారు. ఈ సందర్శనలో మండల విద్యాధికారి సేవల మండల సిబ్బంది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన కార్యదర్శికి ఘనంగా సన్మానం



రెంజల్ ప్రజా జ్యోతి జూలై 22 : మండలంలోని ధూపల్లీలో గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన సాయిలు బదిలీపై వెళ్లడంతో గ్రామ యువత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేపట్టారు. సోమవారం గ్రామంలోని మీ కోసం మేము సేవా సంస్థ వ్యవస్థాపకులు లక్ష్మణ్ గారి ఆధ్వర్యంలో గ్రామ యువతతో కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానం చేపట్టారు. విధి నిర్వహణ సమయంలో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాడని, ఆయన బదిలీపై వెళ్తున్న చోట కూడా మంచి పేరును సంపాదించుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో వన మహోత్సవం



రెంజల్ ప్రజా జ్యోతి జూలై 22 : వన మహోత్సవం లో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని ఎస్సై ఈ సాయన్న అన్నారు. సోమవారం రెంజల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలను ఎంపీడీవో శ్రీనివాస్ తో కలిసి ఎస్సై నాటారు. ఉపాదాన్ని పథకంలోని భాగంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 75వ వనమహోత్సవం పురస్కరించుకొని, మొక్కలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా నాటి, వాటిని సంరక్షించి కాలుష్య నివారణకు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేందర్రావు, ఏపీవో రమణ, ఫీల్డ్ అసిస్టెంట్ శోభన్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మండల పరిషత్‌లో పలువురు బదిలీలు

రెంజల్ ప్రజా జ్యోతి జూలై 22 : మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో పలువురులు బదిలీ అయినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పత్రిక ప్రకటనలు తెలుపుతూ... మండల ఎంపీవోగా పనిచేసిన గౌస్‌ఉద్దీన్ ను ముపక్ల మండలానికి, సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన లక్ష్మిని జిల్లా పరిషత్ కు, అటెండర్ గా పనిచేసిన సురేష్ ను జిల్లా పరిషత్ కు, జూనియర్ అసిస్టెంట్ గా పని చేసిన మమ్మద్ హుస్సేన్ జిల్లా పరిషత్ కు బదిలీ అయినట్లు ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శులులో ఆరుగురు బదిలీ అయినట్లు ఎంపీడీవో తెలిపారు. రెంజల్ మండలంలో ముగ్గురు స్థానాలను మారగా, మరో ముగ్గురు వివిధ మండలాలకు వెళ్లినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

## పొంగి పొర్లుతున్న నల్లవాగు మత్తడి



నిజాంసాగర్ జులై 22 (ప్రజాజ్యోతి) నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావు పల్లి నల్ల వాగు మత్తడి పొంగి పొర్లుతుంది. జాతీయ రహదారి పక్కన ఈ మత్తడి ఉండడంతో ప్రయాణికులు ఆగి చూస్తూ ఫోటోలను దిగుతున్నారు. గత కొన్ని రోజులుగా వర్షాలు లేక రైతులు ఆందోళన చెందారు. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి చెరువులో, కుంటలలో నీరు చేరింది. వరద నీటికి నల్లవాగు ఉప్పొంగి ప్రవహిస్తుంది. మండల పలు గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేశారు.



## బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి

**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** తెలంగాణ ప్రభుత్వం బి.సి డిక్లరేషన్ అమలుచేయాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో టేక్మాల్ మండల తహశీల్దార్ కృష్ణ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కులగణన చేపట్టి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతున్నా ఏ ఒక్క హామీని అమలుచేయలేదని విమర్శించారు.బీసీ సబ్‌ప్లాన్ అమలు చేసి వారికి ఏటా రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. వారం రోజుల్లో ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్‌లో ఇందుకు అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరారు. బీసీ విద్యార్థులకు ర్యాంకుతో సంబంధం లేకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలుచేయాలని, రూ. 50 కోట్లతో ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ భవన్ నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నవీన్,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లుపేట రాజు,ప్రధాన కార్యదర్శి సిద్ధిరాములు, ఉపాధ్యక్షులు వడ్డె రాములు, టేక్మాల్ పట్టణ అధ్యక్షులు దొడ్ల నాగరాజు,అశోక్, భూత్ అధ్యక్షులు మంగళి వెంకటేష్,సురేష్,ప్రకాష్,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలి

* అగ్రికల్చర్ ఏవో స్రవంతి



**మనోహరాబాద్, జూలై 22 ( ప్రజా జ్యోతి )** మండలంలోని రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని అగ్రికల్చర్ ఏవో స్రవంతి తెలిపారు. నూతనంగా భూమి కొనుగోలు చేసిన వారు రైతు బీమా చేసుకోని వారు. ఆగస్టు 4వ తేదీ వరకే ఆఖరి తేదీ అని ఆమె తెలిపారు. రైతు బీమా ఫారం పూర్తి పేరుతో నింపి పట్టాదారు పాసుబుక్కు ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ బుక్ నామిని ఆధార్ కార్డుతో మనోహరాబాద్ అగ్రికల్చర్ కార్యాలయంలో ఇవ్వాలని సోమవారం ఏవో స్రవంతి తెలిపారు.

## బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 22** తెలంగాణ ప్రభుత్వం బి.సి డిక్లరేషన్ అమలుచేయాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కౌడి పల్లి మండల తహశీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కులగణన చేపట్టి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతున్నా ఏ ఒక్క హామీని అమలుచేయలేదని విమర్శించారు. బీసీ సబ్‌ప్లాన్ అమలు చేసి వారికి ఏటా రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. వారం రోజుల్లో ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్‌లో ఇందుకు అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరారు. బీసీ విద్యార్థులకు ర్యాంకుతో సంబంధం లేకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలుచేయాలని, రూ. 50 కోట్లతో ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ భవన్ నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వేల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్, మెదక్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిఅశోక్ ముదిరాజ్ ,కౌడిపల్లి మండలం అధ్యక్షులు రాకేష్, కౌడిపల్లి మండలం ఓబీసీ మోర్చా అధ్యక్షులు విష్ణు ముదిరాజ్, మండల ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి, రవి గౌడ్,సతీష్ చారీ,మండలం కార్యదర్శి కృష్ణ పటేల్, వెల్మకన్నా బూత్ అధ్యక్షులు రాజు,మాజీ సర్పంచ్ గంగగౌడ్, సీనియర్ నాయకులునర్సిములు, సాయిరామ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## హమాలీ కాలనీలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు



**జహీరాబాద్, జులై 22( ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ పట్టణ మున్సిపల్ పరిధిలోని హమాలీ కాలనీ వాసులు ఆదివారం అంగరంగ వైభవంగా బోనాలు వేడుకలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే పండుగను తమ కాలనీ ప్రజలు సమృద్ధితో ఆకాంక్షిస్తూ పెద్దమ్మ తల్లిని తమ క్షేమ కోరికలు సిరిసంపదలు బాగుండాలని మొక్కలు వేడుకుంటారు. బోనాల ఉత్సవ సందర్భంగా ప్రత్యేక దుస్తులు అలంకరించి చిన్న పెద్ద తేడా లేకుండా వస్త్ర దారణాలతో నిండు బోనాలతో వచ్చి తమ మొక్కలు చెల్లించుకుంటారు. డప్పులు భాజ భజన్త్రీలతో పోతరాజులతో వీధి వీధిన ఊరేగిస్తూ బోనాల వేడుకలు నిర్వహించారు. ఈ వేడుక కార్యక్రమంలో ఫాలింకర్ సంతోష్, రమేష్ బాబు, మలేదొడ్డి సాయి, సంతోష్ యాదవ్, డప్పు విజయ్, పాలింకర్ గోవింద్, కొల్లూరు మల్లేష్, సతీష్ బట్టల సంగన్న, లక్ష్మణ్ విశ్వనాథ్ వెంకట్ రాజు మాణిక్ సత్యనారాయణ వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# మా ఇళ్ళ జోలికొస్తే ఆత్మహత్యలే శరణ్యం అంటున్న గ్రామ ప్రజలు

* గ్రామానికి చెందిన రిటైర్మెంట్ వీఆర్వో భూ కబ్జా వెనుక అధికారుల హస్తం
* జిల్లా కలెక్టర్ నుంచి మొదలుకుంటే తాసిల్దార్ వరకు కానరాని గ్రామం
* మహాప్రసన్నాలు పుచ్చుకొని సామాన్య ప్రజలతో చెలగాటమాడుతున్న అధికారులు
* నా వెనకాల మంత్రి ఉన్నారు ఏం చేస్తారో చెయ్ అంటూ బెదిరింపులకు దిగుతున్న రిటైర్మెంట్ విఆర్ఓ



**మనోహరాబాద్, జూలై 22 ( ప్రజా జ్యోతి )** మండలంలోని కొండాపూర్ గ్రామానికి ఆనుకొని ఉన్న సర్వేనెంబర్ 144 లో గల భూమిలో 18 సంవత్సరాలుగా నివసిస్తున్న వారి కుటుంబాలను. కొండాపూర్ గ్రామానికి చెందిన రిటైర్మెంట్ విఆర్ఓ ఈ భూమి నాది అంటూ నివాసముంటున్న కుటుంబాలకు బెదిరిస్తున్నారు.కోర్టు నోటీసులతో అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు.జిల్లా కలెక్టర్ కళ్ళకు కనిపించడం లేదా అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.నా వెనకాల మంత్రి ఉన్నారు భూమిలో నుంచి ఖాళీ చేయకపోతే కోర్టు తీరుస్తానంటూ బెదిరింపులకు దిగుతున్న పట్టించుకునే అధికారులే కరువాయాలని భూమిలో నివాస ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో వీఆర్వో గా పనిచేసి బినామీల పేరుతో అక్రమాస్తులు సంపాదన కోసం ఏకంగా గ్రామానికి చెందిన జాగిర్దర్ భూమిపై కన్ను వేసి గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరింపులకు దిగుతున్నాడు. పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన మాకు మంత్రి నుంచి ఫోన్లు వస్తున్నాయని అధికారులు కూడా ప్రజలను భయపట్టిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల గుడిసెలు తీసివేసి కబ్జా చేయమని చెప్పిందా అని పలువురు అధికారులను ప్రశ్నిస్తున్నారు. గ్రామానికి చెందిన రిటైర్మెంట్ వీఆర్వో కు రైతుల భూములు మొదలు కొంటే సామాన్య ప్రజల కుటుంబాల తో చెలగాటలాడుతున్న ప్రభుత్వం పట్టించుకోదని ప్రజలు బిక్కుబెక్కుమంటున్నారు.ఇలా అయితే గ్రామ ప్రజలకు ఆత్మహత్యల శరణ్యమని సోమవారం, మీడియాతో గోడు విల్లపించుకున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ కళ్ళు తెరిచి భూ కబ్జా చేస్తున్న రిటైర్మెంట్ విఆర్వో పై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# పక్వానికి రాని లేత అల్లంతో నాణ్య మైన అల్లంకు తగ్గిన డిమాండ్



* అల్లంకు డిమాండ్ తగ్గిస్తున్న వ్యాపారులు

**జహీరాబాద్, జులై 22( ప్రజా జ్యోతి న్యూస్ )** అల్లం వ్యాపారులు నాసిరకం పక్వానికి రాని కేరళ లేత అల్లం దిగుమతికి ప్రోత్సహించి, నాణ్యమైన అల్లం డిమాండ్ ను తగ్గిస్తున్నట్లు జహీరాబాద్ అల్లం రైతులు ఆరోపించారు. సోమవారం జహీరాబాద్ పట్టణం లోని మల్లి ఖార్జున కిసాన్ మార్ట్ లో ఎర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడారు. ఇటీవల జహీరాబాద్ ప్రాంతం అల్లం రైతులు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకుడు ఉజ్వల్ రెడ్డిల సహ కారంతో జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. వేంటనే మంత్రి స్పందించి సీ.ఎం రేవంత్ రెడ్డి సమక్షంలో వ్యవసాయ ఆధికారులను పిలిపించి హెచ్చరించడంతో నాసిరకం అల్లం అమ్మకాలు నిలిపి వేయడం పట్ల అల్లం రైతులు హర్షం వ్యక్తం చేశారు. జహీరాబాద్ ప్రాంతంలోని ఎర్ర నేలలో పండిన అల్లం పంటకు దేశ విదేశా లలో మంచి డిమాండ్ ఉంటుందని వారు తెలిపారు. నాణ్యమైన అల్లం పంట డిమాండ్‌ను తగ్గించేందుకు నాలుగు నెలల నాసిరకమైన పక్వానికి రాని కేరళ లేత అల్లాన్ని కొందరు హైదరాబాద్ వ్యాపారులు మార్కెట్లోకి తెప్పించి నాణ్యమైన అల్లం ధరలు తగ్గిస్తున్నారని ఆరోపించారు. లక్షలాది రూపాయల పెట్టబడులు పెట్టి పండించిన నాణ్య మైన అల్లం పంటకు గిట్టుబాటు ధరలు రావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. నాణ్యత లేని తెల్ల అల్లన్ని రాష్ట్రంలో అమ్మకాలు చేస్తు, నాణ్యమైన అల్లం పంటను ఇతర దేశాలకు విక్రయిస్తు వ్యాపారులు లాభలు పోందుతు రైతులను మోసాలకు గురిచేస్తున్నట్లు ఆరోపించారు. ఈ విషయమై తాము రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తిసుకేళ్లగా ఆయన వెంటనే సీ.ఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారని వివరించారు. వెంటనే సి ఎం వ్యవసాయ శాఖ ఆధికారులను పిలిపించి పక్వానికి రాని కేరళ అల్లం అమ్మకాలను మూడు నెలల పాటు నిలుపుదల చేయలని ఆదేశించినట్లు వారు తెలిపారు. నాసిరకం అల్లం అమ్మ కాలను నిలుపుదల చేయడం పట్ల జహీరాబాద్ అల్లం రైతుల పక్షాన సీ.ఎం రేవంత్ రెడ్డి, మంత్రికి దామోదర్ రాజనర్సింహ లకు కృతజ్ఞతలు తెలిపారు. జహీరాబాద్ ప్రాంతంలో అత్యధికంగా అల్లం పంటను పండిస్తారని వారిని దృష్టిలో పెట్టుకోని జహీరాబాద్ ప్రాంతం ప్రభుత్వం కోల్డ్ స్టోరేజ్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రెస్ మీట్ లో అల్లం రైతులు ధనశ్రీ శ్రీరాం శ్రీనివాస్ రెడ్డి, సజ్జపూర్ రమేష్ రెడ్డి, ధనశ్రీ రవీందర్ రెడ్డి, గుర్జువాడ పాపిరెడ్డి, రంజోల్ నల్ల జగన్నాథ్ రెడ్డి, చౌల సంజీవరెడ్డి, మల్ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

# సమస్యల పరిష్కారానికి నేరుగా తనను కలవొచ్చు

**ఇతరుల మీద ఆధారపడొద్దు**
**ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు**
**136 ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ**



**మెదక్ ప్రజాజ్యోతి , జూలై 22:** సమస్యల పరిష్కారానికి నేరుగా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి చెప్పుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ప్రజలకు సూచించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ వివిధ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమంనిర్వహిస్తున్నామని ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి నేరుగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి చెప్పుకోవాలి కానీ ఇతరుల మీద ఆధారపడరాదని సూచించారు. వివిధ ప్రజలు పెట్టుకున్న136 అర్జీలను వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు-18, ధరణి భూ సమస్యలు-36, పింఛన్లు కొరకు-08, రుణమాఫీ-07, ఇతర సమస్యలు-67 ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తుల సమర్పించారు.ప్రజావాణి లో రెవిన్యూ అదనపు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావ్, డిఎఫ్ ఓ రవీందర్, డి ఈ ఓ రాధాకిషన్,బిసి సంక్షేమ జిల్లా అధికారి నాగరాజు గౌడ్, తదితరులు ఉన్నారు.

# వికలాంగులను కించ పరిచే విదంగా మాట్లాడిన ఐఏఎస్ స్మిత సభర్వాల్‌పై చర్య తీసుకోవాలి



**జహీరాబాద్, జులై 22( ప్రజా జ్యోతి న్యూస్)** వికలాంగులను కించపరిచే విదంగా ట్విట్టర్లో పోస్ట్ పెట్టిన ఐఏఎస్ స్మిత సభర్వాల్పై చర్య తీసుకో వాలని, 2016 ఆర్ పి డబ్ల్యూ డి చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని ఎన్ పి ఆర్ డి తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ సర్వీస్లలో వికలాంగు లకు ఎందుకు రిజర్వేషన్ ఇవ్వాలని ట్విట్టర్ వేదికగా ప్రశ్నించడం ఆమె అవివేకనికి నిదర్శనం. కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగ నియామకాలో వికలాంగుల రిజర్వేషన్ అమలు చేయాలని కోర్ట్ తీర్పులు ఉన్నాయనే విషయం తెలియకుండా ఐఏఎస్ ఎలా అయ్యారని, ప్రతిభ ఎవ్వరి సొత్తు కాదని, వికలాంగుల మనో భావాలు దెబ్బతినెలా ప్రవర్తించిన స్మిత సభర్వాల్ వెంటనే వికలాంగు లకు క్షమాపణ చెప్పాలని జాతీయ వికలాంగుల వేదిక జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు కొణింటి నర్సిములు తెలిపారు. స్మిత సభర్వాల్ అహంకార పూరితంగా ట్విట్టర్ లో పోస్ట్ పెట్టిరని, స్మిత సభర్వాల్ వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆమెపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ మె ప్రకటన వికలాంగుల హక్కుల చట్టం, 2016 యొక్క మార్గదర్శక సూత్రాలైన సమానత్వం మరియు వివక్ష కు వ్య తిరేకంగా ఉందని, వృత్తిలో విజయం సాధించిన వైకల్యా లున్న అనేక మంది సర్జన్లు ఉన్నారు. వారిలో ఒకరు ముం బైకి చెందిన ఆంకాలజిస్ట్ డాక్టర్ సురేష్ అద్వానీ, వికలాంగులను కించపరిచే విదంగా పోస్ట్ చేసిన ఐఏఎస్ స్మిత సభర్వాల్ పై చర్య తీసుకోవాలని 2016 ఆర్ పి డబ్ల్యూ డి సెక్షన్ 92 చట్ట ప్రకారం ఆమెపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని ఎన్ పి ఆర్ డి జహీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొనింటి నర్సింలు హెచ్చరించారు.

# శిక్షణను సద్వినియోగం చేసుకొని అంగన్వాడీలను అభివృద్ధికి చేయాలి



-ఐసీడీఎస్ నర్సాపూర్
ప్రాజెక్ట్ సీడీపీఓ హేమ భార్గవి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 22** శిక్షణ పొందిన అంగన్వాడి టీచర్లు అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి కృషి చేయాలని ఐసీడీఎస్ నర్సాపూర్ ప్రాజెక్టు సీడీపీఓ హేమా భార్గవి తెలిపారు. సోమవారం కౌడిపల్లి లో రైలాపూర్ మరియు భుజరంపేట్ అంగన్వాడి సెంటర్లనుతనిఖీ చేశారు . అనంతరం బుజరంపేట్ అంగన్వాడి కేంద్రంలోఅంగన్వాడి టీచర్స్ కి శిక్షణ కార్యక్రమం లో నేర్చు కున్న అంశాల గురించి తెలుసుకొని అంగన్వాడి సెంటర్లో నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య అందించాలని టీచర్లకు సూచించారు మూడు రోజుల పాటు జరిగిన శిక్షణలో నేర్పించిన అంశాలను అంగన్వాడి కేంద్రాల్లో అమలు చేస్తూ అంగన్వాడిలా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మూడు నుంచి ఆరేళ్ల పిల్లల సమగ్రాభివృద్ధి, సులభంగా వేగంగా జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ఆట, పాటలతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించి విద్య నేర్పుతామని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆట, పాటలతో విద్యాబోధన చేయాలని సూచించారు. పిల్లల్లోని సృజనాత్మకతను వెలికి తీసి వారు అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల ఐసీడీఎస్ సూపర్వైజర్లు శశికళ, లక్ష్మీ, మరియు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# శతవసంతాల దాశరధికి శత సంతకాల నివాళి

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో దాశరథి కృష్ణమాచార్యుల శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శతవసంతాల దాశరధికి శత సంతకాల నివాళి కార్యక్రమాన్ని చేపట్టరు. కార్యక్రమం లో భాగంగా కళాశాల అధ్యాపక అధ్యాపకేతర విద్యార్థుల చేత దాశరధి పైన వందమంది తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చుతూ తమ సంతకాన్ని చేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్ ప్రసాద్ , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వాసం శ్రీనివాస్, పరీక్షల నియంత్రణ అధి కారి డాక్టర్ గోపాల సుదర్శనం పీజీ కోర్సెస్ కోఆర్డినేటర్ డాక్టర్ అయోధ్య రెడ్డి తెలుగు విభాగం అధ్యాపకులు పాల్గొన్నారు.



## చనిపోయిన కుటుంబాలను పరామర్శించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 22** కౌడిపల్లి మండలంలోని ధర్మసాగర్ గ్రామానికి చెందిన రెడ్డి సుభాష్ ,కౌడిపల్లి గ్రామానికి చెందిన బర్ల రాజు , దేవులపల్లి గ్రామానికి చెందిన మంగల్ పర్తి బాలరాజు, నాగ్సన్ పల్లి తాండకు చెందిన భక్షనాయక్ చనిపోవడం జరిగింది వారి కుటుంబాలను నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మిరెడ్డి పరామర్శించారు వారికి ధైర్యం చెప్పారు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు వీరితోపాటు మండల పార్టీ అధ్యక్షులు సారా రామగౌడ్ నాగ్సన్ పల్లి మాజీ సర్పంచ్ ఎల్లం మాజీ ఎంపీపీ రాజు నాయక్ దుర్గారెడ్డి పోలా నవీన్ మైబు సందీప్ రాజశేఖర్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలలో భాగంగా గంగకు పోవుట



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 21** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఒగ్గు పూజారి శేఖర్, గౌడ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా డప్పు చప్పులతో పోతరాజుల విన్యాసాలు గంగకు పోవుట, మరియు ఒగ్గు కథ కార్యక్రమాలు జరిగాయి మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మదేవి లగ్నం ధ్వజస్తంభం యొక్క పూజ అమ్మవారికి బోనాలు అన్నదాన కార్యక్రమం ఉంటాయని గౌడ సంఘం అధ్యక్షుడు కృష్ణ గౌడ్ తెలిపారు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని తెలిపారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు దుర్గ గౌడ్ లక్ష్మీనారాయణ గౌడ్ పుండరీకం గౌ డ్ పెద్ద యాద గౌడ్ శ్రీనివాస్ గుప్తా వెంకటేష్ గుప్తా లక్ష్మణ్ కృష్ణ గౌడ్ లింగం గౌడ్ రమేష్ గౌడ్ రాజు గౌడ్ మల్లికార్జున్ గౌడ్ శేఖర్ గౌడ్ పెంట గౌడ్ భూమా గౌడ్ దశరథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలి



**మెదక్, ప్రజాజ్యోతి:** అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐ డి ఓ సి కార్యాలయపు సమావేశపు హాలులో ప్రజావాణి నిర్వహించిన అనంతరం వివిధ శాఖల అధికారులతో చేపట్టిన పనులు, పురోగతి, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కారం జిల్లా అధికారులు సంబంధిత శాఖల పనితీరు రివ్యూలు క్షేత్రస్థాయి పర్యటనలు, డెంగ్యూ మలేరియా వ్యాధులు సాగకుండా ప్రజలను రక్షించడం, వన మహోత్సవ కార్యక్రమం, మహిళా శక్తి పథకం, మన ఊరు మనబడి, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఎడ్యుకేషన్, వాటర్ సప్లై శానిటేషన్ తదితర అంశాలు మౌలిక సదుపాయాలు కల్పన, శాఖాపరమై అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో సమస్యను పరిష్కరించాలని జిల్లా అధికారులు ఆయా శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పర్యటించి లోటుపాట్లను సవరించుకొని ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. డెంగ్యూ మలేరియా ప్రజలకు సోకకుండా పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలన్నారు ఇందుకు గాను ఆశ, ఏఎన్ఎం, పంచాయతీ సెక్రెటరీ నిబద్ధతతో పనిచేయలన్నారు. వనమహోత్సవ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా కొనసాగుతుందని లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు మహిళా శక్తి పథకం పగడ్బందీగా అమలు చేయాలని చెప్పారు. మన ఊరు మనబడి కార్యక్రమాల ద్వారా చేపట్టిన పనులు పూర్తి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ సంబంధించి స్థల పరిశీలన సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా విషయంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులు ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు నూరు శాతం అందించినప్పుడే ఉత్తమ పాలన అందించిన వారమవుతామని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు సంబంధిత వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**చిన్నకోడూర్ ,జూలై 22 (ప్రజా జ్యోతి):** 2 లక్షల రుణ మాఫీతో రైతులకు సీఎం రేవంత్ రెడ్డి రైతు బాంధవుడు అయ్యాడని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అసెంబ్లీ కోఆర్డినేటర్ బత్తుల మల్లేశం అన్నాడు సోమవారం మండల పరిధిలోని గోనెపల్లి గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి కి, సోనియా గాంధీ రాహుల్ గాంధీల చిత్రపటానికి క్షీరాభిక్షం చేశారు. ఈ కార్యక్రమంలో భూమయ్య, లింగం ,రత్నయ్య భూపతి, నారాయణ, కనకయ్య ఎల్లయ్య, మల్లేశం ,రాములు,మధు భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్య ఏదైనా పరిష్కారానికి ప్రజావాణి

### –తాండూర్ ఆర్డీవో శ్రీనివాసరావు వెల్లడి

తాండూర్ జులై 22 ప్రజా జ్యోతి :– సమస్య ఏదైనా పరిష్కారానికి ప్రజావాణి వేదికగా ఉందని తాండూర్ నియోజకవర్గ ప్రజలకు ఆర్డిఓ శ్రీనివాసరావు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 6 దరఖాస్తులు వచ్చాయని




చెప్పారు. అందులో రెవెన్యూ కు సంబంధించి రెండు కాగా నీటిపారుదల,గనులు,విద్యుత్ డిపిఓ,కు సంబంధించినవి ఒక్కొక్కటిగా దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. అట్టి దరఖాస్తులను సంబంధించిన శాఖల వారీగా విభజించి నివేదికలు అందించామని ఆర్ డి ఓ చెప్పారు.

## గుంతలమయంగా మారిన రోడ్డు

**ఇబ్బందులు పడుతున్నా వాహన చోదకులు**
**- రోడ్డు పై చినుకు పడితే చిత్తడే..**
**- మైసమ్మ చెరువు తండా రోడ్డు దుస్థితి చూడతరమా.**
**- పట్టించుకునే నాధుడే లేడా.. గ్రామస్తుల ఆవేదన**

పరిగి, జూలై 22 (ప్రజాజ్యోతి):
వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని సొండే పూర్ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం మైసమ్మ చెరువు తండా కు వెళ్ళే రోడ్డు చినుకు పడితే చిత్తడే అన్న చందంగా



మారింది. ముందే గుంతలుగా వున్న ఈ రోడ్డు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి రోడ్డు బురద మయంగా మారడంతో గ్రామస్థులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వానొస్తే చాలు ఈ రోడ్డుపై పాదచారులు నడిచే పరిస్థితి లేకుండా పోయిందంటే... గత పాలకులు గ్రామ అభివృద్ధికి ఎంత కృషి చేశారనే విషయం ఇట్టే తెలుస్తుంది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామానికీ వెళ్లే రోడ్డు మరమత్తులు చేపట్టాలని గ్రామస్తులు, వాహన దారులు కోరుతున్నారు.

## విద్యుత్ కు అంతరాయం కలిగిస్తున్న చెట్టు కొమ్మలను తొలగిస్తూన్న విద్యుత్ సిబ్బంది



నవాబుపేట్ జూలై 22 (ప్రజా జ్యోతి) వర్షాల కారణంగా చెట్ల కొమ్మలు విద్యుత్ వైర్లకు తగలడంతో మెయిన్ లైన్ విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుంది. విద్యుత్ అంతరాయం కలిగిస్తున్న చెట్ల కొమ్మలను విద్యుత్ లైన్ క్లియర్ కోసం తొలగించడం జరిగిందని నవాబుపేట్ మండల విద్యుత్ ఏఈ ప్రమోద్ తెలిపారు. పూలపల్లి నుండి నార్రైగూడ గ్రామం వరకు ఏరియా లైన్ ఇన్స్పెక్టర్ ధనరాజ్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో విద్యుత్ కు అంతరాయం కలిగిస్తున్న చెట్ల కొమ్మలను తొలగించడం జరిగిందన్నారు. విద్యుత్ అంతరాయంకు చెట్ల కొమ్మలు సమస్య ఉందని తెలుసుకున్న లైన్ ఇన్స్పెక్టర్ ధనరాజ్ తన సిబ్బందితో రోజంతా కష్టపడి గ్రామాలలో విద్యుత్ నిరంతరం ఉండే విధముగా విద్యుత్ లైన్ కు ఆటంకం కలిగిస్తున్న చెట్ల కొమ్మల వల్ల ఇబ్బందులు పడకుండా పూలపల్లి నుండి నారెగూడ గ్రామం మధ్యలో ఉన్న చెట్టు కొమ్మలను తొలగించడం జరిగిందని తెలిపారు.

## స్థానిక సమస్యల పరిష్కరించే వినూత్న ఆవిష్కరణలకు ప్రోత్సాహం

- ఆగస్టు 3 లోపు ఆవిష్కరణల దరఖాస్తులకు ఆహ్వానం
- ఇన్నోవేటర్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి జూలై 22(ప్రజా జ్యోతి):



స్థానిక సమస్యలు పరిష్కరించే వినూత్న ఆవిష్కరణలకు అవకాశం ఇంటింటా ఇన్నోవేటర్ కల్పిస్తోందని ఆగస్టు 3వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.
ప్రత్యేక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా ఇన్నోవేటర్ ఏర్పాటు చేసిందని, గృహిణి నుండి పాఠశాలలు, కళాశాలల స్థాయి విద్యార్థులు, విద్యావేత్తలు, వ్యవసాయదారులు ఎవరైనా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశం హాలు నందు ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సమస్యలను పరిష్కరించే వినూత్న ఆవిష్కరణలు పంపించే అవకాశం ఇంటింటా ఇన్నోవేటర్ కల్పిస్తుందని తెలిపారు.
దరఖాస్తు చేసుకొనే విధానం : పేరు, వయస్సు , ఫోటో, వృత్తి, చిరునామా, మండలం, జిల్లా ఆవిష్కరణ పేరు, ఆవిష్కరణ వివరిస్తూ 100 పదాలలో రాసి పంపాలన్నారు .ఆవిష్కరణ యొక్క 4 ఫోటోలు. ఆవిష్కరణ రెండు నిమిషాల వీడియో తో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సాప్ నెంబర్ 9100678543 కు ఆగష్టు 3వ తేదీ 2024. లోపు పంపించాలని చెప్పారు. ఆగష్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ట్రైని కలెక్టర్ ఉమాహారతి, ఆర్ డి ఓ వాసు చంద్ర, ఇన్నోవేషన్ మిత్ర వినీత్ సిధార్ తదితరులు పాల్గొన్నారు.

## కురుస్తున్న వర్షాలకు గుంతల మయంగా మారుతున్న ఆర్ అండ్ బి రోడ్.

### –రోడ్డులో ప్రయాణించాలంటే అనేక అవస్థలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్న గుబ్బడి పత్తేపూర్ గ్రామస్తులు.
### –కనీసం గుంత ఉన్నచోట మట్టితో పూడ్చమంటున్న గ్రామస్తులు.

నవాబుపేట్ జూలై 21 ( ప్రజా జ్యోతి)
రాను రాను ఆర్ అండ్ బి రోడ్డు గుంతల మయంతో ఉండటంవల్ల గ్రామాలలోని ప్రజలు ప్రయాణించాలంటే తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నామని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. నవాబుపేట్ మండల పరిధిలోని గుబ్బడి పత్తేపూర్ గ్రామంలో ఈ సమస్య కొంతకాలంగా కొనసాగుతూ ఉన్న అధికారులు మాత్రం చొరవ చూపడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతప్ప గూడ చౌరస్తా నుండి గుబ్బడి పత్తేపురు గ్రామం లోపలికి వెళ్లే రహదారి గుంతల మయం కావడంతో ద్విచక్ర వాహనం ఆటో కాని కారు కానీ ఈ రోడ్డు వెంట ప్రయాణించాలంటే తీవ్రమైన ఇబ్బందులతో పాటు వాహనాలు కూడా రిపేరుకు రావడం జరుగుతుందన్నారు. పలుమార్లు గ్రామపంచాయతీ కార్యదర్శి అదేవిధంగా మండల అధికారులకు విన్నవించిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. అభివృద్ధి పరచాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఏం చేయాలి అని గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గుంతలు ఉన్నచోట కనీసం మట్టితో అయినా పూడ్చి గుంతలమయం లేకుండా రోడ్డులో ప్రయాణం సాఫీగా సాగే విధంగా మరమ్మత్తులు జరిగించాలని పేర్కొన్నారు. ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్డులో ఎక్కడ గుంత ఉందో లేదో తెలుసుకునే పరిస్థితి లేకుండా పూర్తిగా నీళ్ళు నిలవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి



గుబ్బడి పత్తేపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డులో గుంతలు ఉన్నచోట మొరం మట్టితో పూడ్చి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలిపారు.

## ప్రజావాణిలో 178 దరఖాస్తులు స్వీకరణ

### – దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, జూలై 22(ప్రజా జ్యోతి):
జిల్లా లో పనిచేసే ప్రతి జిల్లా అధికారి క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, మీ పరిది లోఉండే మండలాల్లో పర్యటించి



ఎ ఎ పనులు జరుగుతున్నాయి, ఇంకా జరగాలసిన పనులు ఏవి పెండింగ్ ఉన్నవో తెలుసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు 178 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన 178 అర్జీలు రాగా భూ సర్వే, పెన్షన్ , ఇతర భూ సమస్యలకు సంబంధించినవి, ఇతర



శాఖలకు సంబంధించినవి దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వెంట వెంటనే పరిష్కారం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఇంచార్జి లోకల్ బాడీస్ సుధీర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ లింగ్యా నాయక్ , ట్రైని కలెక్టర్ ఉమా హారతి, ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్ లోని 3 కోట్ల తో నిర్మిస్తున్న వైకుంఠధామం పనులు త్వరలో ప్రారంభం

### కార్పొరేటర్ బన్నాల ప్రవీణ్

ఉప్పల్ జులై 22 (ప్రజాజ్యోతి ప్రతినిధి )
చిల్కానగర్ డివిజన్లోని హిందూ స్మశాన వాటిక పనులు టెండర్ ప్రక్రియ



ద్వారా దక్కించుకున్న కాంట్రాక్టర్ మరియు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కార్పొరేటర్ %ూ% జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ స్మశాన వాటికను సందర్శించారు అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్, జిహెచ్ఎంసి ఈ ఈ నాగేందర్ డి ఇ నిఖిల్ రెడ్డి, ఏ ఇ రాజ్ కుమార్, కాంట్రాక్టర్ కి వైకుంఠధామంలో చేయాల్సిన పనుల డిజైన్స్ చూపిస్తూ పనులలో ఎటువంటి జాప్యం జరగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది త్వరలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి చే శంకుస్థాపన అనంతరం పనులు ప్రారంభిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నాగేందర్, డి ఇ నిఖిల్ రెడ్డి, ఏ ఈ రాజ్ కుమార్, కాంట్రాక్టర్ , టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎడ్ల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, మాస శేఖర్, చేర్యాల శ్రీనివాస్,వి బి నరసింహ,బొల్లం లక్ష్మణ్, శ్యామ్, బాలు పాల్గొన్నారు

## బీసీ డిక్లరేషన్ తక్షణమే అమలు చేయాలి

### బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్
### ఘట్కేసర్ ఎమ్ ఆర్ ఓ ఆఫిస్ ముందు ధర్నా

ఉప్పల్ జులై 22 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )
కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 నెలల్లోనే కులగణన చేస్తామన్న హామీ నెరవేర్చాలి ఇచ్చిన మాట ప్రకారం బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు



అమలు చెయ్యాలి బీసీ అభివృద్ధికి ఏటా ఇరవై వేల కోట్లు, ఐదేళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేస్తామన్న వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి ప్రతి జిల్లాకు బీసీ భవనాన్ని ఏర్పాటు చేయాలి అర్హులైన బీసీలు అందరికీ రుణాలు ఇవ్వాలి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ లో ప్రకటించినట్టుగా,తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన చేయాలని బిజెపి ఓబీసీ మూర్చ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ పిలుపుమేరకు ఘట్కేసర్ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద గౌడ్ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రం రెడ్డి మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నుండే అమలయ్యే విధంగా ఇచ్చిన మాట ప్రకారం బి.సి లకు 42



శాతం రిజర్వేషన్లు అమలు చెయ్యాలని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 నెలల్లోనే కులగణన చేస్తామని,స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు.కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య సాక్షిగా చేసిన కామారెడ్డి డిక్లరేషన్ లోని పై రెండు హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, పథఅధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ మండల, మున్సిపాలిటీల, కార్పొరేషన్ల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్' చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్

### సంక్షేమ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మౌలాలి, జూలై 22, (ప్రజాజ్యోతి):
ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



అన్నారు. సోమవారం ఆయన, మౌలాలి డివిజన్ కి సంబంధించి మంజూరైన 'కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్' చెక్కులను డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ తో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదింటి ఆడపడుచులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పెళ్ళికానుక కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్' పథకాలని, వీటిని అర్హులైన ప్రతి పేదవారికి అందేలా చూసే బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు.మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ..ప్రభుత్వ పథకాలు ప్రజల సొమ్ముతో అందుతాయి కాబట్టి, నిజమైన పేదలకు మాత్రమే ఈ పథకాలు అందాలన్నారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మండల తహశీల్దార్ సీతారాం, వినాయక్ నగర్ ,అల్వాల్ డివిజన్ ల కార్పొరేటర్లు క్యానం రాజ్యలక్ష్మి, శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు మోనార్ భాగ్యానంద్, మహ్మద్ ఉస్మాన్, బీఆర్ ఎస్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య, మైనారిటీ నాయకులు నవాబ్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా గాడియం స్కూల్ పదో వార్షికోత్సవం

హైదరాబాద్, జూలై 22 (ప్రజా జ్యోతి) : ద గాడియం స్కూల్ తన పదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అద్భుతమైన టెడ్ ఎక్స్ కార్యక్రమంతో సంబరాలను ప్రారంభించిందని గాడియం స్కూల్ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ కీర్తిరెడ్డి సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ ఏడాదిపాటు ఈ కార్యక్రమాలు సాగుతాయన్నారు. ఈ ప్రధాన కార్యక్రమంతో డైనమిక్ వక్తలు ఒకచోటుకు వచ్చి సమగ్రాభివృద్ధి, సృజనాత్మక విద్య విషయంలో పాఠశాలకు ఉన్న నిబద్ధతను తెలియజేశారని చెప్పారు.

## వలస కూలీల పిల్లలందరూ బడికి వచ్చి చదువుకోవాలి

### – అంకిత ఫౌండేషన్ డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్

వికారాబాద్ ప్రతినిధి, జూలై 22(ప్రజా జ్యోతి):
వలస కూలీల పిల్లలందరూ ప్రతిరోజు బడికి వచ్చి చదువుకోవాలని అంకిత ఫౌండేషన్ వికారాబాద్ డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని శ్రీరామ్ నగర్ , జాంబపూర్ తాండ, కొట్టం గుట్ట తండా, మద్దుల గడ్డ తండాలలోని ప్రాథమిక పాఠశాలలో 105 మంది విద్యార్థులకు అంకిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, మాట్స్ , చెప్పులు ఉచితంగా అందజేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద తల్లిదండ్రులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం వలన వారు పిల్లల చదువులు ఆర్థిక ఇబ్బందులతో మధ్యలోనే మానివేయడం జరుగుతుందని ,అలాంటి పిల్లలను గుర్తించి , మోటివేషన్ చేసి తిరిగి బడులకు ప్రతిరోజు వెళ్లే విధంగా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక వలస కూలి , భవన నిర్మాణ కార్మికులు ఈ శ్రమ్ కార్డులు, లేబర్ కార్డు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని వాటిని లబ్ధి పొందాలి అంటే ఈ శ్రమ్ కార్డు ,లేబర్ కార్డు తప్పనిసరి అవసరమని తెలిపారు. పది సంవత్సరాల లోపు ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు ప్రతి ఒక్కరూ సుకన్య సమృద్ధి యోజనలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మురళి, వరలక్ష్మి, మహేందర్ , బొగేష్ చంద్రయ్య, అంకిత ఫౌండేషన్ వికారాబాద్ మండల కోఆర్డినేటర్ బి సంజీవరావు, అంగన్వాడి టీచర్లు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, డ్వాక్రా మహిళలు , యువజన సంఘాల ప్రతినిధులు ,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మోమిన్పేట్ మండలం నుండి బదిలీపై వెళ్లిన అటెండర్ కాజా పాషా

జూలై 22 ప్రజా జ్యోతి
మోమిన్ పేట్ తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న కాజా పాషా బదిలీ వెళుతున్న ఉద్యోగం చేయడం ఒక ఎత్తైతే బదిలీపై వెళ్లడం ఉద్యోగస్తులకు సమంజసమే అధికారుల సూచన మేరకు బదిలీపై వెళ్లడం సమంజసమని మండల ఎమ్మార్వో మనోహర్ చక్రవర్తి అన్నారు సోమవారం మోమిన్పేట్





మండల్ తాసిల్దార్ కార్యాలయంలో అటెండర్ గా కాజా పాషా పనిచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయంలో పనిచేసిన కాజా పాషను ఘనంగా పూలమాలతో శాలువులతో సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటెండర్ గా పనిచేసిన కాజా పాషా సేవలు మరువలేమని ఆయన కొనియాడారు కొంతకాలను తాసిల్దార్ కార్యాలయంలో పనిచేసే మంచి పేరు సంపాదించుకున్న కాజా పాషకు పూడూర్ మండలానికి బదిలీ వెళుతున్నారు క్రమశిక్షణతో మెలిగి అధికారులతో ఎలా ఉండాలని మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన కోరారు

## గీతం స్కాలర్ వివేకానంద రాయంకి పీహెచ్ డీ

ప్రజజ్యోతి/పటాన్ చెరు (జులై22)
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వివేకానంద. రాయకి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ఇంటర్వెల్– వాల్యూడ్ వేరియేషనల్ ప్రోగ్రామింగ్ ప్రాబ్లమ్స్ కు కొన్ని పరిష్కార విధానాలపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ కుమ్మరి సోమవారం విడుదల చేసిన ప్రకటన



విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద సిద్ధాంత వ్యాసం నిర్దిష్ట తరగతి నిరామం– విలువ గల వైవిధ్య సాక్షిక ప్రోగ్రామింగ్ సమస్యల పరిష్కారానికి ఉద్దేశించిన వినూత్న పద్ధతులను అందిస్తుందన్నారు.
రాయంకికి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్లు ఆయన ప్రకటనలో తెలిపారు.

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

ఉప్పల్ జులై 22 ( ప్రజాజ్యోతి ప్రతినిధి )
మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అదనపు కలెక్టరు (లోకల్ బాడీస్)గా రాధికా గుప్తా సొమవారం బాధ్యతలు స్వీకరించి జిల్లా కలెక్టర్ గౌతం ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసారు. అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియలు అమెకు అభినందనలు తెలిపారు.



# అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే జీతం నుంచి ఆర్థిక సాయం

- ఒక్కొక్క బాధితునికి 10వేల చెక్కు అందజేత
- అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి
- నిర్లక్ష్యం చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవు
- వర్షాకాలం దృష్ట్యా పనులు జాప్యం చేయద్దు
- నియోజకవర్గంలోని పలు చెరువులు మరమ్మతులు చేపట్టాలి
- నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి





**జమ్మికుంట, జూలై22( ప్రజా జ్యోతి):** హుజురాబాద్ పట్టణంలో చిరు వ్యాపారుల షాపులు అగ్ని ప్రమాదంలో 31 షాపులు దగ్ధమై రోజులు గడుస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, యాక్షన్ డ్రామాలు ఆపి వారికి నష్టపరిహారాన్ని అందించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం హుజురాబాద్ లో చిరు వ్యాపారులకు ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. హుజురాబాద్ నడిబొడ్డున షార్ట్ సర్క్యూట్ జరిగి 30 షాపులకు అగ్నిప్రమాదంలో చిరు వ్యాపారుల షాపులు దగ్ధం కావడం బాధాకరమన్నారు..చిరు వ్యాపారుల జీవనాధారమైన షాపులు దగ్ధమైన విషయం తెలిసి గుండె బరువు ఎక్కిందని అన్నారు. ప్రమాదం జరిగినప్పుడు వచ్చి వారికి ఏదైతే మాట ఇచ్చాను దాని ప్రకారమే నా జీవితంలో నుంచి ఒక్కో షాపుకు పదివేల చొప్పున 3 లక్షల పదివేల ఇచ్చానని, పునర్నిర్మాణం కోసం కూడా లక్ష రూపాయలు అందించానన్నారు. వ్యాపారుల కుటుంబాలు బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఇంత పెద్ద మొత్తంలో అగ్ని ప్రమాదం జరిగిన ప్రభుత్వం స్పందించలేదని కనీసం మంత్రి కూడా ఇటువైపు తొంగి చూడకపోవడం సిగ్గుచేటు అన్నారు. చిరు వ్యాపారులపై ప్రభుత్వానికి ఇంత చిన్నచూపు ఎందుకని అసలు ప్రభుత్వం ఉన్నట్టా లేనట్టా అని ఆయన ప్రశ్నించారు. అగ్ని ప్రమాదం జరిగి ఇన్ని రోజులు గడిచిన ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న వెంటనే ప్రభుత్వ అధికారుల అందరితో వచ్చి ప్రమాదం జరిగిన తీరుతోపాటు ఆస్తి నష్టాన్ని అంచనా వేయాలని చెప్పినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం సాయం ఎందుకు అందించడం లేదు చెప్పాలని అన్నారు. అగ్ని ప్రమాదంలో దగ్ధమైన షాపులు అన్నిటికీ ప్రభుత్వం లక్ష రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. వాళ్లకు పర్మినెంట్ షెటర్లు వేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వం యాక్షన్ చేయడం బంద్ చేసి పనిచేయడం నేర్చుకోవాలని ఆయన అన్నారు. చిరు వ్యాపారుల నష్టపరిహారంపై ప్రభుత్వం స్పందించకపోతే అసెంబ్లీ సెషన్ వరకు ఆగుతానని అప్పటి వరకు కూడా ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీలు ఇచ్చి వారికి సాయం అందించకపోతే తర్వాత ప్రభుత్వం పై తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. అలాగే గత మూడు రోజులుగా హుజురాబాద్ నియోజకవర్గం లో ఏడతెరిపి లేకుండా వర్షాలు కురియడంతో నియోజకవర్గంలోని వీణవంక మండలం మామిడాలపల్లి ఆమ్లెట్ గ్రామమైన గొల్లపల్లిలోని బ్రిడ్జ్ పూర్తిగా పాడైపోయిందని, దీంతో రాకపోకలు కూడా నిలిచిపోయాయని వెంటనే దాన్ని మరమ్మత్తులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మాచినపల్లి గ్రామ ఊరుకుంట చెరువు తెగిపోయే ప్రమాదం ఉందని, చెరువు అవతల 1000 ఎకరాల భూమి ఉంటుందని వెంటనే మరమ్మత్తులు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా పెద్ద పాపయ్యపల్లి ఎల్లమ్మ చెరువు కూడా నీరు ఎక్కువ పోతుందని కట్టతెగే ప్రమాదం ఉందని వెంటనే వీటన్నిటి పనులు పూర్తి చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. హుజురాబాద్ లోని బూడిగా జంగాల కాలనీ మొత్తం వర్షాలతో అతలాకుతలమైందని వారికి ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందించాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక - శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, ఎంపీపీ రాణి-సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు ప్రతాప తీర్మాల్ రెడ్డి, కేశిరెడ్డి లావణ్య, నరసింహారెడ్డి, మొలుగు సృజన- పూర్ణచందర్, రమాదేవి,ప్రతాప మంజుల కృష్ణ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ సరస్వతి శిశు మందిర్
# విద్యార్థికి కరాటేలో గోల్డ్ మెడల్

- పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్



**జమ్మికుంట,జూలై22(ప్రజా జ్యోతి):** జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం లో 3వ తరగతి చదువుతున్న మండ నిహాల్ కి ఆదివారం రోజున హైదరాబాదులో జరిగిన టువంటి ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ కరాటే పోటి లో ఎల్లో బెల్టులో గోల్డ్ మెడల్ సాధించినట్లు పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ తెలిపినారు. ఈ సందర్భంగా కరాటే లో శిక్షణ ఇచ్చిన మాస్టర్ సుంకరి యాదయ్య ను,మెడల్ సాధించిన నిహాల్ ను ప్రోత్సహించిన తల్లిదండ్రులను ఆచార్య బృందం ను, ప్రబంధ కారిణి సభ్యులను సమితి సభ్యులు అభినందించారు.


# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** నగరంలోని భారతీయ విద్యా కేంద్రం ఉన్నత పాఠశాల 1988-89 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం నగరంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా దాదాపు మూడున్నర దశాబ్దాల అనంతరం ఒక చోట కలిసిన మిత్రులంతా ఆనందంగా గడిపారు. 35 ఏళ్ల అనంతరం కలుసుకున్న బాల్య మిత్రులంతా ఒకరికొకరు యోగక్షేమాలు, ప్రస్తుత పరిస్థితులపై తెలుసుకున్నారు. చిననాటి మధుర స్మృతులను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. విద్యార్థి దశలో జరిగిన అల్లరి పనులను నెమరు వేసుకున్నారు. ప్రస్తుత సమాజ పోకడలతో బిజీ బిజీగా ఉన్న జీవన గమనాలను మరిచి బాల్య మిత్రులతో కలిసి ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సత్కరించుకుని, వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీధర్ రావు, మునీందర్, ప్రభాకర్, రమేష్, రామలింగారెడ్డి, కొమురయ్య, రంగాచారి, పూర్వ విద్యార్థులు కట్ట శ్రీనివాస్, సిరిపురం కాశీనాథ్,రాచమల్ల శ్రీనివాస్, గంప మహేష్, కక్కిరాల సతీష్, రావుల సత్యనారాయణ, కొండా శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో సర్వీస్ పర్సన్స్‌ని నియమించండి

- ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పిఆర్ శ్రీనివాస్



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై 40 రోజులు గడిచినప్పటికీ పాఠశాలల్లో సర్వీస్ పర్సన్లను నియమించకపోవడం బాధాకరమని వెంటనే అన్ని పాఠశాలల్లో సర్వీస్ పర్సన్లను నియమించి పాఠశాలల్లో పారిశుధ్య మెరుగుదలకు తోడ్పడాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు పిఆర్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం కొత్తపల్లి మండలంలో జిల్లా సభ్యత్వ కాంప్లెయిన్ లో ఆయన పాల్గొని మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులచే సభ్యత్వం చేయించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణ చాలా ఇబ్బందిగా మారిందని అన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. బదిలీ కాబడి రిలీవ్ కాని ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, పాఠశాలల్లోని ఖాళీలను ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో భర్తీ చేయాలని, పెండింగ్లో ఉన్న డి.ఎ. లను సత్వరం చెల్లించాలని, జిపిఎఫ్, టిఎస్జిఎల్ఐ, లీవ్ ఎన్కాష్మెంట్, పెన్షన్ తదితర ఆర్థిక బకాయిలను వెంటనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సభ్యత్వ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర నాయకులు మహాదేవుని నారాయణస్వామి, వెలిచాల వెంకటస్వామి,జిల్లా మండల నాయకులు హాజీ పాషా మాధవస్వామి తదితరులు పాల్గొన్నారు.

**కొత్తపెల్లి మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులుగా మాధవస్వామి రాజేంద్రప్రసాద్**

కొత్తపల్లి మండల శాఖ ఎస్టీయూ అధ్యక్ష కార్యదర్శులుగా తాడూరి మాధవస్వామి గంప రాజేంద్రప్రసాద్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండలంలో సభ్యత క్యాంపెయిన్ అనంతరం వారిని ఎన్నుకున్నారు వారి ఎన్నిక పట్ల జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శిలు, రాష్ట్ర బాధ్యులు, జిల్లా మండల కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ హక్కుల సాధనకు మరింత కృషి చేస్తామని అన్నారు.

# లయన్స్ క్లబ్, ఐపీఎస్ పాఠశాల ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆమోద దినోత్సవ భారీ ర్యాలీ





**సుల్తానాబాద్,జులై 22 ( ప్రజా జ్యోతి ):** లయన్స్ క్లబ్,ఐపీఎస్ పాఠశాల ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో సోమవారం జాతీయ పతాక ఆమోద దినోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా మొదటి ఉప గవర్నర్ లయన్ సింహరాజు కోదండరాములు,సీఐ సుబ్బారెడ్డి జెండా ఊపి జాతీయ పతాక ర్యాలీని ప్రారంభించారు.లయన్స్ క్లబ్ ప్రతినిధులతో పాటు ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా 100 మీటర్ల భారీ త్రివర్ణ పతాకాన్ని పట్టుకొని పట్టణ పురవీధుల గుండా దేశభక్తి నినాదాలతో,ఆట పాటలతో నృత్యాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యాన్ని పొందిన మన దేశ పౌరులకు స్ఫూర్తినిస్తూ జాతీయ సమైక్యతను పెంపొందించడంలో భాగంగా పింగళి వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకాన్ని 1947 జూలై 22వ తేదీన మన భారత రాజ్యాంగం ఆమోదం తెలిపిందని దాని యొక్క గొప్పతనాన్ని పవిత్రతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను విధేయతను చూపాలని సభ్య దేశాలలో అది సగర్వంగా ఎగిరేటట్లు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్,జి ఎల్ టి మిట్టపల్లి ప్రవీణ్ కుమార్,జిల్లా కో ఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్,జూలూరి అశోక్ సభ్యులు పిట్టల వెంకటేశం,పూసాల సాంబమూర్తి,గజభింకర్ జగన్, నాగమల్ల ప్రశాంత్, చకిలం వెంకటేశ్వర్లు,పూసాల రామకృష్ణ,తూర్పాటి భార్గవ్ కృష్ణ, ఎస్సై శ్రవణ్ కుమార్, ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి క్రిష్ణ ప్రియ విద్యార్థినీ విద్యార్థులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ డిక్లరేషన్ ప్రకటించాలని
# తాహసిల్దార్ వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు



**సుల్తానాబాద్ జూలై 22 (ప్రజా జ్యోతి)** బిజెపి అధిష్టానం మేరకు బిజెపి పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు బిజెపి ఓ బి సి మోర్చా జిల్లా నాయకులు చిట్టవేని సదయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా సుల్తానాబాద్ తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఓ బి సి మోర్చా జిల్లా ఇంచార్జ్ రంగుల శంకర్ తోపాటు బిజెపి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీరిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్ మెయింటెనెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. గొల్ల కురుమలకు అధికారంలో వచ్చిన100 రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీ కి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని ఎకౌంట్లో వేస్తామన్న హామీ మరిచి గొల్ల కురుమలను మోసం చేశారు. బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి 8 నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదు. అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరువ్యాపారాలు నిర్వహించుకునేందుకు మరియు ఉన్నత విద్యకోసం వడ్డీ లేకుండా, పూచికత్తు లేకుండా పది లక్షల రుణాలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారు. బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఆరు నెలల్లోగా ఇస్తామని ఇవ్వకుండా బీసీ యువతను ఉద్యోగాలకు అర్హత లేకుండా చేస్తున్నారు. సమయం గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్య సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా, బిడ్లు ఆహ్వానించి100 కోట్ల రూపాయల వరకు అవినీతికి తెర లేపినట్టుగా అర్థమవుతుంది. ముదిరాజ్, గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గాని, కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు గాని తీసుకోలేదు. కామారెడ్డిలో ప్రకటించిన విధంగా ఓబిసి డిక్లరేషన్ ప్రక్రియ ప్రభుత్వం వెంటనే వారం రోజుల్లో ప్రారంభించకపోతే లక్షల మంది బీసీలతో అన్ని కలెక్టరేట్లలో ధర్నాలు నిరసనలు దీక్షలు చేపడుతామని హెచ్చరించడం అయినది. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, ఓ బి సి జిల్లా నాయకులు చిట్టవేని సదయ్య, పట్టణ ఉపాధ్యక్షులు ఎనగందుల సతీష్, ఎలవేని తిరుపతి, కొల్లూరి సంతోష్, మేండ శంకరయ్య, ఒజ్జ సతీష్, ఎనంక వెంకటేష్, పోచంపల్లి ఈశ్వర్, నోముల సాయి, పలువురు పాల్గొన్నారు

# నూతన కార్యవర్గం ఎన్నిక

**గోదావరిఖని , జులై 22 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐ ఎఫ్ టి యు) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నికున్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు లో నిర్వహించిన తెలంగాణ ప్రగతిశీల ఆటోఅండ్ మోటర్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 5వ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. అధ్యక్షులుగా తోడేటి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా బొమ్మిడి నాగేష్, ప్రధాన కార్యదర్శిగా ఈ దునూరి నరేష్, సహాయకార్యదర్శిగా పాండ్రాల సంతోష్,కోశాధికారిగాబానోత్ లచ్చిరాం,కార్యవర్గ సభ్యులుగా డి.మోహన్ రావు,మోతుక్కూరి మల్లికార్జునరావు, ఎనగంటి రమేష్,కూసు నాగరాజు, బి.కొమరయ్య, ఎడ్ల రవి,కొర్ర మంగ్ల, సదయ్య, మహంకాళి ఉప్పలయ్య, అల్లి ఏకాంబ్రంను ఎన్నుకున్నట్లు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్ తెలిపారు. అనంతరం ఈ మహాసభ పలు తీర్మానాలు చేసింది. ఆటో మోటార్ కార్మికులకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని,నూతన మోటార్ వెహికల్ చట్టాన్ని,హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని,ఆటో మోటార్ కార్మికులకు పక్కా గృహాలు మంజూరు చేయాలని,ప్రభుత్వమే డ్రైవింగ్ లైసెన్సులు ఇవ్వాలని,ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ. 12వేలు ప్రతి చేయడం డ్రైవర్ కు ఇవ్వాలని,కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, డ్రైవర్లపై వేస్తున్న పెనాల్టీలను, 6పన్నులను రద్దు చేయాలని,బొగ్గు గనుల వేలం ప్రక్రియను రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తదితర తీర్మానాలు చేసినట్లు జనార్ధన్ తెలిపారు.



## వరద బాధితులకు అండగా కాంగ్రెస్ యువజన శ్రేణులు సిద్ధంగా ఉండాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

బూర్గంపాడు, జూలై 22, ప్రజాజ్యోతిబీ
వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అండగా యువజన కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాచలంలోని వరదల సమీక్ష లో పాల్గొనేందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , జిల్లా ఎస్పీ రోహిత్ రాజులతో కలిసి బూర్గం పహాడ్



మీదుగా వెళుతున్న ఆయన మార్గమధ్యమంలో పాత గుమ్మూరు వద్ద ఆగి గోదావరి వరదలు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే క్రమంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో జమలారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి , నియోజకవర్గ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, బూర్గంపాడు టౌన్ అధ్యక్షుడు మందా నాగరాజు, ప్రముఖ అడ్వకేట్ భజన్ సతీష్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు భజన ప్రసాద్, దాసరి సాంబ తదితరులు ఉన్నారు ఉన్నారు

## సహాయక చర్యల్లో పార్టీ శ్రేణులు భాగస్వామ్యం కావాలి

**పునరావాస కేంద్రాలుగా పార్టీ కార్యాలయాలను సిద్ధం**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

ప్రజాజ్యోతి జూలై22, కొత్తగూడెం
భారీ వర్షాలు, వరదలతో గోదావరి పరివాహక ప్రాంతాలతోపాటు జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలను సహాయ, సహకారాలు అందించి అండగా నిలవాలని పార్టీ శ్రేణులకు, రెడ్ షర్ట్ వాలంటీర్లకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో అయన మాట్లాడుతూ గోదావరినది మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ఉధృతంగా ప్రవహిస్తోందని, ఇప్పటికే చాలా ఏజెన్సీ గ్రామాలు వరదల్లో చిక్కుకోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ పరిస్థితిలో బాధితులకు అండగా నిలవాలని, ప్రభుత్వ అధికారులను సంప్రదించి వారితోపాటు సహాయకచర్యలల్లో పాల్గొనాలని కోరారు. అధికార అధికారయంత్రాంగం స్పందిస్తున్నతీరును స్వాగతిస్తున్నామని, వర్షాలు తగ్గుముఖం పెట్టేవరకు సేవలను కొనసాగించాలని కోరారు. నిర్వాసితుల సంఖ్యకు అనుగుణంగా పునరావాస కేంద్రాలను సిద్ధం చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని కోరారు. మండల, పట్టణ, గ్రామస్థాయి పార్టీ కార్యాలయాలను పునరావాస కేంద్రాలు నిర్వహించేందుకు సిద్ధం చేసి అధికారులకు సమాచారం అందించాలని పార్టీ నాయకత్వానికి సూచించారు. బస, భోజనవసతి ఏర్పాటుకు కావాల్సిన వనరులు సమకూర్చుకొని సిద్ధంగా ఉండాలన్నారు. వైద్యశాఖకు సమాచారం అందించి ప్రతి గ్రామంలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసేవిదంగా కృషి చేయడంతోపాటు పారిశుద్ధ్యం మెరుగుపర్చేందుకు గ్రామపంచాయతి, మున్సిపల్ శాఖలను అప్రమత్తం చేయాలనీ కోరారు.



## అమెరికా వెళుతున్న కొరకొప్పు సుమంత్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన : మాజీ ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు జూలై 22(ప్రజా జ్యోతి):
మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని శాంతినగర్ కు చెందిన కొరకొప్పు సుమంత్ ఈ నెల 24 న పై చదువుల నిమిత్తమై అమెరికా లోని టెక్సాస్ రాష్ట్రం వేళ్ళుచున్న సందర్భంగా సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య



శాంతినగర్ లోని వారి నివాస గృహానికి వెళ్ళి విద్యార్థి సుమంత్ ను శాలువాతో సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, నిర్మల లను అభినందించారు. కార్యక్రమంలో జడ్పీటిసి కట్టా అజయ్ కుమార్,సీనియర్ నాయకులు డా.లక్కినేని రఘు,కాటంనేని వెంకటేశ్వరరావు,దైవజనులు ఎనోష్ కుమార్,జీవన్ కుమార్, బి అర్ ఎస్ యూత్ నాయకులు పెడకంటి రామకృష్ణ ,షేక్ కమ్లి సయ్యద్ అలీ,కట్టా అర్లప్ప,కొరకొప్పు ప్రసాద్,సిహెచ్ కిరణ్,పుసునూరి శ్రీనివాసరావు,బానోతు బాలు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు,యంగల వెంకటేశ్వర్లు,పిచ్చిరెడ్డి,చారు గుండ్ల కిరణ్ కుమార్,దార్ల నరసింహారావు,బొక్క వెంకటేశ్వర్లు,ఖమ్మంపాటి రమేష్,సామేలు, నాగేశ్వరరావు,అజ్మీర జమలయ్య,పాలడుగు శంకర్రావు,పరిగడుపు రాము, శాంతినగర్ కాలనీ ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి కార్మిక వర్గానికి దిక్సూచి ఏఐటీయూసీ ..

### కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి .. సింగరేణిలో రాజకీయ జోక్యం వద్దు ....
### గుర్తింపు సంఘం నియామక పత్రం వెంటనే ఇవ్వాలి ..

కొత్తగూడెం, జూలై 22, ప్రజాజ్యోతి
సింగరేణి బొగ్గు బ్లాక్ లను సింగరేణికే కేటాయించాలని ఏఐ టియూసి నాయకులు డిమాండ్. సోమవారం శేషగిరిభవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటియుసి) కేంద్రకమిటీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు మాట్లాడారు. . బొగ్గు గనుల వేలం పాటను వ్యతిరేకిస్తూ నాటి నైజాం సర్కార్లో తీసుకువచ్చిన చట్టాన్ని అమలు చేస్తూ గోదావరి పరివాహక ప్రాంతంలోని బొగ్గును సింగరేణి సంస్థకే అప్పగించాలన్నారు . సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఆరు నెలలు కావస్తున్న సింగరేణి యాజమాన్యం ఇప్పటివరకు గుర్తింపు నియామక పత్రం ఇవ్వకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.
కంపెనీలో దందాలు చేస్తూ అనేక రకాల కార్యకలాపాలు చేస్తున్న వారిపై ఎటువంటి విజిలెన్స్ చర్యలు చేపట్టడం లేదు ఎందుకని అన్నారు.సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు రావలసినటువంటి ప్రమోషన్లను త్వరితగతిన ఇవ్వాలన్నారు. సింగరేణిలో సరిపడా సూపర్వైజర్ స్టాఫ్ లేనందున కార్మికులపై భారం పడుతోందని దీనివల్ల అనేక రకాల మైనింగ్ యాక్సిడెంట్లు జరుగుతున్నాయని తెలిపారు.ఇటీవల హైదరాబాదులోని సంస్థ ఆఫీసు నందు జరిగిన సేఫ్టీ పార్ట మీటింగ్ లో డీజీఎంఎస్ సైతం సూపర్వైజర్ల భర్తీకి అంగీకరించిందని తెలిపారు.
సంస్థ నందు పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ కార్మికులకు రావలసినటువంటి జీతాలు నిర్ణీత సమయంలో కాంట్రాక్టుల వద్ద నుండి సంస్థ ఇప్పించాలని సింగరేణిలో పనిచేస్తున్న కన్వెన్షన్ డ్రైవర్ల వద్ద నుండి 12% మినహాయించవలసిన పిఎఫ్ ను 24 శాతం గా మినహాయిస్తున్నారని దీనిపై యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు రావలసినటువంటి లాభాల వాటాను వెంటనే సంస్థ ప్రకటించాలని, సంస్థ లాభాల్లో నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటాను ఇవ్వాలన్నారు. సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు కార్పొరేట్ వైద్య శాలా యాజమాన్యం కార్మికుల వద్ద నుండి డబ్బు తీసుకొని వైద్యం చేస్తున్నారని, ఇటువంటి వైద్యశాలపై సంస్థ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు రావలసినటువంటి ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలని కోరారు. సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యంతో కార్మికులకు కార్మిక సంఘాలకు అనేక రకాల అన్యాయం



జరుగుతుందన్నారు. సంస్థ ఎటువంటి రాజకీయ ప్రలోభాలకు లొంగకుండా కార్మికుల పక్షాన నిలబడి కార్మిక బాగోగుల్లో పాలు పంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గనిగల వీరస్వామి, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్, కార్యదర్శి రమణ మూర్తి నాయకులు జక్కుల గట్టయ్య, కె. రాములు, కిష్టఫర్ , సముద్రాల శీను, సుధాకర్, రాము,సందేబోయిన శ్రీనివాస్ ,సావటి స్వామి, ఉర్సు శివ దర్శన్ ,బండారి మల్లయ్య, ఈ. అనిల్ ,సురేందర్ ,బొట్ల లక్ష్మణ్ వసంత మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో బేంబేలెత్తుతున్న ప్రజలకు ప్రభుత్వం బాసటగా నిలవాలి..

### ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందజేత..
### సామాజిక సేవకులు కర్నే బాబురావు..

మణుగూరు, జూలై 22, ప్రజా జ్యోతి:
భారీ వర్షాలతో బేంబేలెత్తుతున్న మణుగూరు ప్రజలకు ప్రభుత్వం బాసటగా నిలవాలనీ వరద ముంపును నివారించాలనీ కోరుతూ సోమవారం జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన కి మణుగూరు సామాజిక సేవకులు కర్నే బాబురావు వినతి పత్రం అందజేశారు. భారీ వర్షాలు అంటేనే మణుగూరు ప్రజల గుండెజారి గల్లంతవుతోందని రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా ఎడతెరిపి కురుస్తున్న కుండ పోత వర్షాలకు మణుగూరు తో పాటు పినపాక నియోజకవర్గం కూడా అతలాకుతలం అవుతోందని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మణుగూరుకు వరద ముంపును నివారించాలని ప్రజలకు భరోసా ఇవ్వాలని రైతుల ఇబ్బందులను పరిష్కరించాలని బాబురావు కోరినట్లు తెలిపారు. బాబురావు ఇచ్చిన ఫిర్యాదుని మేడం నిశితంగా పరిశీలించి సంబంధిత ఇరిగేషన్ డిఈ అధికారులకీ ఆదేశాలు చేస్తూ బ్రిడ్జి లు, కాలువలు ఏ విధంగా ఉన్నాయో చూసి మూడు రోజుల్లో సమగ్ర నివేదిక అందజేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. దీంతోపాటు మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో గల చాకలి ఐలమ్మ నగర్ గ్రామంలో సుమారు 30 కుటుంబాలు నివాసం ఉంటున్నాయనీ చినుకు పడితే చాలు రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు, లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణం సరిగ్గా లేకపోవడం వల్ల అత్యవసర పరిస్థితి అయినా 108 అంబులెన్స్ రావడానికి కూడా దారి లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు, వరదల సందర్భంగా ఇండ్లు ముంపుకు గురై మణుగూరు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి విషయాన్ని అతనపు కలెక్టర్ విద్యా చందన మేడం గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు,పంచాయతీలు, మున్సిపాలిటీ పరిధిలో



చెత్త పేరుకుపోవడం వల్ల మురుగు నీటి కాలువలు (డ్రైనేజీలు) సరిగ్గా లేక వరద నీరు అంతా ఇళ్లల్లో కి చేరి దుర్వాసన వస్తుందన్నారు. దోమలు కూడా ప్రబలుతున్నాయన్నారు. దానికి తోడు వీధిలైట్లు లేక గ్రామాలు అన్ని చిమ్మ చీకటిలో ఉన్నాయన్నారు. సంవత్సరం ఎంతో ఓపికగా విని పరిష్కారానికి క్రింది అధికారులకు ఆదేశాలు ఇవ్వడం పట్ల అదనపు కలెక్టర్ విద్యా చందన కి కర్నే బాబురావు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితను పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి జూలై 22 ప్రజా జ్యోతి.
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్, కలెక్టరేట్





సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. స్వీకరించిన ఆర్జీలను పరిష్కారం, తిరస్కరణకు గురైతే, కారణం అర్జీదారునికి తెలుపాలన్నారు. ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలను పరిష్కారానికి ఆదేశిస్తూ సంబంధిత అధికారులకు కలెక్టర్ ఫార్వార్డ్ చేశారు.

కూసుమంచి మండలం, జీళ్ళచేరువు గ్రామానికి చెందిన అంబాల నరసయ్య, గ్రామంలో ఇండ్ల స్థలాలకు తాను భూమి ఇచ్చినట్లు, తనకు 3 ప్లాట్లు కేటాయించి, పట్టా ఇవ్వవలసినదిగా కోరగా, కూసుమంచి తహసీల్దార్ కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామం నుండి పొట్టపింజర మాధవి, తన ఇంటి నెం. 1-57, ఈ నెల 16న వర్షాలకు కూలిపోయినట్లు సహాయం చేయాల్సిందిగా కోరగా, జెడ్పి సిఇఓ ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఏన్కూరు మండలం నాచారం నుండి కాట్రగడ్డ లలిత, తన రేషన్ కార్డ్ రిజెక్ట్ అయిందని, ఇట్టి విషయమై చర్యకై కోరగా, జిల్లా పౌరసరఫరాల అధికారిని పరిశీలించి, తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం రామకృష్ణాపురం నుండి శనిగవరపు శ్రీనివాస్, తాను ప్రజాపాలన క్రింద గృహజ్యోతికి దరఖాస్తు చేసినట్లు, తనకు ఉచిత విద్యుత్ వచ్చేలా చూడాలని కోరగా, చింతకాని ఎంపిడిఓ ని తగుచర్యకై ఆదేశించారు. కొనిజర్ల మండలం అమ్మపాలెం నుండి ఉసికల చిన్నిరాములు, తనకు దళితబంధు మంజూరు రెండో విడత మొత్తం ఇప్పించగలందులకు కోరగా, ఎస్సి కార్పొరేషన్ ఇడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. పి. చంద్రకళ, జూనియర్ లెక్చరర్, తాను మధిర నుండి ఖమ్మం బదిలీ అయినట్లు, కేంద్రీయ విద్యాలయంలో తన పిల్లలకు సీట్లు ఇప్పించగలందులకు కోరగా, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ ని పరిశీలించి, తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలం కారేపల్లి గ్రామం నుండి పి. మహేష్, తాను దివ్యా%శీ%గుడ నని, చేయూత పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో ని తగుచర్యకై ఆదేశించారు. చింతకాని మండలం నాగులవంచ గ్రామం నుండి నెల్లూరి ఇంద్ర, తన భర్త శ్రీనివాసరావు నవంబర్, 2014 లో చనిపోయినట్లు, తనకు చేయూత పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం పుట్టకోట గ్రామం నుండి బొడా బాబు, సర్వే నెం. 39 లో 12 కుంటల భూమి, తన అనుమతి లేకుండా భూక్యా మాదా పేరుపై వచ్చిందని, అట్టి పాస్ బుక్ రద్దు చేసి తన పేరున ఇవ్వగలందులకు కోరగా, తహసీల్దార్ ని విచారణ కై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామం నుండి టీచర్స్ కాలని వాసులు, సర్వే నెం. 165/అ, 166/ఆ నందు అనుమతి లేకుండా, సెట్ బ్యాక్ లేకుండా జి ప్లస్ 4 నిర్మాణం జరుగుతున్నట్లు, చర్యలకై కోరగా, జిల్లా పంచాయతీ అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. పుట్టకోట గ్రామం, ఖమ్మం అర్బన్ మండలం నుండి చిన్నంశెట్టి రామారావు, తాను మరుగుజ్జు నని, ఏ పని చేయలేనని, ఉపాధికల్పన కు కోరగా, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ని తగుచర్యకై ఆదేశించారు. తల్లాడ మండలం మల్సూర్ తాండ గ్రామం నుండి భూక్యా రాజగోపాల్, తనకు మీ సేవ కేంద్ర మంజూరు కు కోరగా, ఇడిఎం ని పరిశీలించి, తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. స్థానిక శ్రీనివాస నగర్ నుండి యు. దేవి, తనకు జీవో 58 ద్వారా ఇంటిస్థలం ఇచ్చియున్నారని, అట్టి స్థలంలో ఇందిరమ్మ ఇల్లు కట్టుకొనుటకు మంజూరు ఇవ్వగలందులకు కోరగా, జెడ్పి సిఇఓ ని పరిశీలించి, తగుచర్యకై ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం, పిండిప్రోలు గ్రామం నుండి కె. సుభద్ర, తమకు ప్రభుత్వం 1.14 ఎకరాల భూమి ఇచ్చినట్లు, అట్టి భూమి తమ స్వాధీనం లోనే ఉందని, పట్టా పాస్ బుక్ ఇప్పించగలందులకు కోరగా, తహసీల్దార్ ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా పాస్ బుక్ పొందిన రైతులందరూ రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవాలి

### మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం రూప, ఏఈఓ ఎస్కే హుస్సేన్ సాబ్

కల్లూరు జులై 22(ప్రజా జ్యోతి): మండల పరిధిలో 28 జూన్ 2024 నాటికి కొత్తగా పాస్ బుక్ పొందిన రైతులలో 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసు





ఉన్న రైతులు అనగా 14 ఆగస్టు 1965 నుండి 14 ఆగస్టు 2006 మధ్య జన్మించిన రైతులందరూ రైతు బీమా పథకానికి అర్హులని,దరఖాస్తు సమర్పించడానికి ఆఖరి తేదీ ఆగస్టు 5, 2024 అని కల్లూరు మండల వ్యవసాయ అధికారి ఎం రూప తెలిపారు.ఈ అవకాశాన్ని మండల రైతు సోదరులందరూ వినియోగించుకోవాలని కోరారు.రైతు బీమా పథకానికి దరఖాస్తు సమర్పించడానికి జతపరచవలసినవి దరఖాస్తు ఫారం,భూమి పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్. గతంలో రైతు బీమాకు దరఖాస్తు చేసుకున్న రైతులు తమ వివరాలలో పొరపాట్లు లేదా మార్పులు(నామినీ చనిపోయిన సందర్భాలు) ఉంటే సరి చేసుకోవడానికి ఆఖరి తేదీ జూలై 30, 2024. రైతులందరూ సంబంధిత గడువులోగా వారి క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారికి దరఖాస్తును రైతు స్వయంగా వచ్చి సమర్పించవలెను.అర్హత వయసు కలిగి ఉండి గతంలో రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోని రైతుల నుండి కూడా దరఖాస్తు స్వీకరించబడునని ఏఈఓ ఎస్.కె హుస్సేన్ సాహెబ్ తెలిపారు.

## జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి జూలై 22 ప్రజా జ్యోతి.
ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించి, ప్రజల్లో నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటీ, ఫార్మసీ, వార్డులు పరిశీలించారు. రోగుల సహాయకులతో ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. రోజుకు సరాసరి పేషంట్ల వివరాలు, ఏ బాధలతో ఎక్కువగా వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల అందుబాటును అడిగి, ఫార్మసీ వద్ద గుంపులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మందుల స్టాక్ వివరాలు పరిశీలించారు. ఎన్ని రకాల వ్యాక్సిన్ లు ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ యూనిట్ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని





ప్రసవాలు చేస్తున్నది, ఇడిడి రిజిష్టర్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాల గురించి అవగాహన కల్పించాలని, గర్భిణులకు ముందస్తుగా సాధారణ ప్రసవాలకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన చేయాలని ఆయన అన్నారు. వైద్యాధికారులు రోగులు, రోగుల సహాయకులతో ఆసుపత్రి సేవల గురించి వివరించి, వారికి నమ్మకం కల్గించాలన్నారు. ఆసుపత్రిలో సమస్యలు, కావాల్సిన సౌకర్యాల గురించి నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి పేదవారు ఎక్కువగా వస్తారని, వైద్యులు అందుబాటులో ఉంటూ, వారికి మెరుగైన సేవలు అందించి, వారిని ఆదుకోవాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. బి. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ లు డా. బి. రాంబాబు, డా. రాథోడ్ వినాయక్, డా. అమర్ సింగ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి: ఎంఎల్ఏ

సత్తుపల్లి జులై22 ప్రజా జ్యోతి ఆర్ సి.
సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నిదిలిచ్చి పెండింగ్ లో వున్న పనులను పూర్తి చేయాలని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం ఎర్రమంజిల్ లో ఉన్న ఇరిగేషన్ ఇంజనీర్ సూపర్డెంట్ సంజవయ్య, ఇంజనీర్ చీఫ్ పంచాయతీరాజ్ కనక రత్నం ను కలిసి నియోజకవర్గంలో ఉన్న పెండింగ్ పనులను క్లియర్ చేయాలని, అభివృద్ధికి నిధులు కేటాయించాలని వారిని కోరారు. చెక్ డ్యాములు, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని సూచించారు. ఆమె వెంట భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కాంతారెడ్డి, దిలీప్ తదితరులున్నారు.



## 72శాతంగా పయనీర్ ఎంబ్రాయిడరీస్ లిమిటెడ్ వృద్ధి

– పాలిస్టర్ నూలు ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన పిఈఎల్

ఖైరతాబాద్,జులై22(ప్రజాజ్యోతి) :
ఎంబ్రాయిడరీస్, టార్చాన్,బాబిన్ లేస్, రాషెల్ లేస్‌లు, ఇతర వస్త్ర ఉపకరణాల తయారీ ఎగుమతిదారుల్లో అతిపెద్దదిగా రాణిస్తున్నటువంటి పయనీర్ ఎంబ్రాయిడరీస్ లిమిటెడ్ కంపెనీ 31 మార్చి 2024తో ముగిసిన సంవత్సరంలో బలమైన ఆదాయ వృద్ధి సాధించిందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. సోమవారం ఖైరతాబాద్ లో వారు మాట్లాడుతూ..ఈ ఆర్థిక సంవత్సరంలో రెండు వ్యాపారాలుగా స్పెషలైజ్డ్ పాలిస్టర్ ఫిలమెంట్ నూలు (ఎస్పిఎఫ్వై) ఎంబ్రాయిడరీ, లేస్‌లు (ఈఎల్) ఉత్పత్తులలో దాదాపు 84శాతం పరస్పర సహకారంతో దాదాపు సమానంగా వృద్ధి చెందాయని పేర్కొన్నారు. కంపెనీ ఆదాయాలకు రెండు వ్యాపారాలు కూడా గత సంవత్సరం కంటే ఈ ఏడాది మార్జిన్‌లలో పెరుగుదలను కనబరిచాయని, రూ.153.1మిలియన్ల నుండి రూ 263.9 మిలియన్లకు 72శాతం పెరిగిందని పేర్కొన్నారు. రెండు వ్యాపారాలలో సామర్థ్య విస్తరణ సంవత్సరంలో పూర్తయిందని, అధిక లాజిస్టిక్స్ ఖర్చులు, యూరప్,యుఎస్ లో మొత్తం ద్రవ్యోల్బణ ధోరణులు సాధారణంగా వస్త్రాలకు డిమాండ్ ఉందని, రిటైల్ జాబితా స్థాయిలను ప్రభావితం చేస్తున్నందున, తమ రెండు ఎగుమతులు పరిమితం చేయబడ్డాయని పేర్కొన్నారు.

## రాఠీ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్ కు బన్సల్ వైర్ భారీ ఆర్డర్

**- స్టెయిన్‌లెస్ స్టీల్ ఉత్పత్తులను సరఫరా చేయడానికి రాఠీ సిద్ధం**

జూబ్లీహిల్స్,జులై22(ప్రజాజ్యోతి) :
స్టెయిన్‌లెస్ స్టీల్ ఉత్పత్తులైన వైర్ రాడ్‌లు, బిల్లెట్‌లు, ఫ్లాట్‌లలో అగ్రగామిగా ఉన్న రాఠీ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్ కంపెనీకి డౌన్‌స్ట్రీమ్‌లో అగ్రగామిగా ఉన్న బన్సల్ వైర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నుంచి స్టెయిన్‌లెస్ స్టీల్ ఉత్పత్తులను సరఫరా చేయడానికి భారీ ఆర్డర్ లభించినదని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ లో వారు మాట్లాడుతూ.. తమ ఉత్పత్తుల కోసం సుమారుగా రూ. 7.8 కోట్ల ఆర్డర్ విలువ ఉందని పేర్కొన్నారు. ఘజియాబాద్‌లోని స్టీల్ మెల్టింగ్ యూనిట్‌ను యూపీ ప్రభుత్వం "ది ఇండస్ట్రియల్ అండ్ సర్వీస్ సెక్టార్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీ 2004" కింద పయనీర్ యూనిట్‌గా ప్రకటించినదని, అంతకుముందు, కంపెనీ 31 మార్చి 2024తో ముగిసిన త్రైమాసికం, వార్షిక సంవత్సరంలో తమ ఆదాయాలను నివేదించిందని, పూర్తి సంవత్సరానికి ఆదాయం రూ. 492.83 కోట్లతో 4.78శాతం వృద్ధి సాధించిదని పేర్కొన్నారు. స్టెయిన్‌లెస్ స్టీల్ ఉత్పత్తులపై దృష్టి సారించి, లీన్ ఖర్చు-నిర్మాణాన్ని కొనసాగిస్తూ సామర్థ్యం వినియోగ స్థాయిలను పెంచడానికి కంపెనీ తన ప్రణాళికను కూడా ప్రకటించిందని, ఫండ్ రైజ్, డెట్ రిజల్యూషన్ బ్యాలెన్స్ షీట్‌ను బలోపేతం చేసిందని, రాఠీ సుదీర్ఘ స్టెయిన్‌లెస్ స్టీల్ కోసం ఉత్తర భారతదేశంలో గణనీయమైన మార్కెట్ వాటాను కలిగి ఉందని పేర్కొన్నారు.

## ప్రభుత్వ భూములు కాపాడండి

### సామజిక ఉద్యమ కారుడు ముత్యాపాగ శ్రీశైలం

**రెవెన్యూ,పట్టణ ప్రణాళిక అధికారులపై మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు......!**
**నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములు అన్ని మాయం....!**
**రెవెన్యూ, పట్టణ ప్రణాళిక శాఖలో అంతా అవినీతి మయం....!**
**ప్రభుత్వ భూమిని కాపాడి ప్రజా అవసరాలకు ఉపయోగించాలని విజ్ఞప్తి**

కుత్బుల్లాపూర్ జులై 22(ప్రజా జ్యోతి )
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కుత్బుల్లాపూర్, దుందిగల్,బాచుపల్లి మండలాల రెవెన్యూ ఫరిదిలోనీ ప్రభుత్వ భూములు రోజు రోజుకి ఐస్ గడ్డల కరిగిపోతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తనట్టు వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు.నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం, దేవేందర్ నగర్, మెట్కాన్ గూడ, సూరారం, చర్చిగాగిలాపూర్ నిజాంపేట్, బాచుపల్లి, బోరంపేట్, మల్లంపేట్,దుండిగల్,గండి మైసమ్మ,బహదూర్ పల్లి తదితర ప్రాంతాలలో మాయమవుతున్న ప్రభుత్వ భూముల. ఇక్కడి రెవెన్యూ అధికారులకు ప్రభుత్వ భూములు కాపాడాల్సింది పోయి కంచ చేను మేస్తున్న చందంగా ప్రభుత్వ భూములు కబ్జా చేసి లక్షలు, కోట్లు దండుకుంటున్న భూకబ్జాదారుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు.. అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, బాధ్యులపై క్రిమినల్, లాండ్ గ్రాబ్బింగ్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ భూమిని తరువాతి తరాలకు ఉపయోగపడేలా చూడకుండా భూకబ్జాదారులకు వంత పాడుతున్నా ఇక్కడి రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకొని ఇకనైనా ప్రభుత్వ భూములు కాపాడాలని కలెక్టర్ కు ఫిర్యాదు.

టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోండి:
కుత్బుల్లాపూర్ సర్కిల్, గాజులరామారం సర్కిల్ ,దుండిగల్ మున్సిపల్ పరిధిలో నిబంధనలను తుంగలో తొక్కి అడుగడుగునా అక్రమ నిర్మాణాలకు అండగా సంబంధిత అధికారులే వత్తాసు పలుకుతు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ భవన నిర్మాణదారులతో కుమ్మక్కై అంతా మేము చూసుకుంటాం అడిగింది ఇస్తే చాలు అంటూ అక్రమ వసూలు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికే కాకుండా ప్రభుత్వ ఆస్తులు సైతం అప్పనంగా అక్రమ భవన నిర్మాణదారులకు అప్పగిస్తున్నారంటూ అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ముత్యాపాగ శ్రీశైలం, నామా మోహన్, వాసాల సాయి తేజ తదితరులు ఫిర్యాదు చేశారు.



## మాతృమూర్తులను శక్తివంతం చేయడమే మా లక్ష్యం

– తల్లుల మానసిక స్థితి మెరుగుపరచడానికే మామ్స్ అన్‌ప్లగ్డ్ : డాక్టర్ నిత్య

హైదరాబాద్,జులై22(ప్రజాజ్యోతి) :
తల్లులలో మానసిక ఆరోగ్యం, శ్రేయస్సును పెంపొందించాలనే ఉద్దేశ్యంతో మామ్స్ అన్‌ప్లగ్డ్ అనే కార్యక్రమాన్ని ప్రాజెక్ట్ రష్మి(ల్యాండ్‌మార్క్ వరల్డ్‌వైడ్).. ఎన్జీవో మర్హమ్ రెసొనేటింగ్ రెసిలెన్స్, టోటల్ సొల్యూషన్స్ రిహాబిలిటేషన్ సొసైటీ, టాక్ అండ్ లెర్న్ థెరపీ సెంటర్, నయీదిషాతో కలిసి ఆదివారం హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అధిక ఒత్తిడి, నిరాశ, ఆందోళన , ఇతర మానసిక ఇబ్బందుల వంటి సవాళ్ల మధ్య మాతృమూర్తులు తమ కుటుంబాలలో పోషించే కీలక పాత్రను గుర్తించి, అవసరమైన మద్దతు ఇవ్వడానికి ఏర్పాటు చేయడమైనదని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రభావవంతమైన తల్లులు, మాతాశిశు ఆరోగ్యంలో నిపుణులతో సహా 100 మందికి పైగా పాల్గొన్న ప్రారంభ కార్యక్రమానికి పద్మశ్రీ డాక్టర్ మంజుల అనగాని, ఆర్జే షెజ్జి వంటి ప్రముఖులు కూడా హాజరయ్యారు. ఎన్జీవో మర్హం వ్యవస్థాపకులు డాక్టర్ నబత్ లఖానీ, చైల్డ్ సైకియాట్రిస్ట్ డాక్టర్ నిత్య, సైకియాట్రిస్ట్‌లు, పీడియాట్రిషియన్‌లు, గైనకాలజిస్ట్‌లు, సైకాలజిస్టులు , థెరపిస్టుల బృందంతో కలిసి ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిత్య మాట్లాడుతూ.. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఆత్మవిశ్వాసంతో ఎందుర్కొంటూ ముందుకెళ్లడానికి అవసరమైన సాధనాలతో తల్లులను శక్తివంతం చేయడమే 'మామ్స్ అన్‌ప్లగ్డ్' చొవరతో తమ లక్ష్యం అన్నారు. ఈ ఈవెంట్‌లో మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణ, స్థితిస్థాపకతను పెంపొందించంపై ఆయా రంగాలలో నిపుణులతో చర్చగోష్టి కార్యకలాపాలు, అంతర్దృష్టితో కూడిన చర్చలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా



ఆశా హాస్పిటల్, రెయిన్‌బో హాస్పిటల్ కన్సల్టెంట్ పెరినాటల్ సైకియాట్రిస్ట్, ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీలో ఉమెన్ అండ్ పెరినాటల్ మెంటల్ హెల్త్ కమిటీ సహ -ఛైర్‌పర్సన్ డాక్టర్ శ్వేతారెడ్డి ఎస్, సైకియాట్రిస్ట్ , డెవలప్‌మెంటల్ పీడియాట్రిషియన్ డాక్టర్ రవికాంత్, డాక్టర్ ప్రతిమ గిరి, డాక్టర్ సనా స్మృతి కూడా తమ నైపుణ్యాలను పంచుకొని చర్చలను మరింత మెరుగుపరచడానికి దోహదం చేశారని నిర్వాహకులు పేర్కొన్నారు.

## ముగిసిన హైదరాబాద్ సూపర్ లీగ్ సబ్ జూనియర్ సీజన్ 2

– ఉత్కంఠభరితంగా సాగిన ఫుట్ బాల్ ఫైనల్ మ్యాచ్
– లియో 11వేదికగా జూన్ 9నుండి జూలై 21వరకు పోరాడిన 8జట్లు
– ఫైనల్స్‌లో 1-0 స్వల్ప ఆధిక్యంతో విజేతగా వారియర్స్ ఎఫ్‌సి

హైదరాబాద్,జులై22(ప్రజాజ్యోతి) :
శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సి ఆధ్వర్యంలో హైదరాబాద్ సూపర్ లీగ్ సబ్ జూనియర్ సీజన్ 2 ముగిసింది. లియో 11వేదికగా జూన్ 9నుండి జూలై 21వరకు 8జట్లు 7ఎ సైడ్ ఫార్మాట్‌లో



ఉత్కంఠభరితమైన పోటీని కొనసాగించాయి. ఈ సీజన్ స్థానికంగా ఫుట్‌బాల్ ఔత్సాహికులను విశేషంగా ఆకర్షించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. మహ్మద్ అమన్ ఆలం ఆధ్వర్యంలోని వారియర్స్ ఎఫ్‌సి ప్రదర్శించిన ఉత్కంఠ పోరుతో ఛాంపియన్‌గా హైదరాబాద్ సూపర్ లీగ్ సబ్ జూనియర్ సీజన్ 2ఘనంగా ముగిసిందని, ఫైనల్స్‌లో వారియర్స్ ఎఫ్‌సి 1-0 స్వల్ప ఆధిక్యంతో విజయం కైవసం చేసుకుందని, కషీఫ్ చేసిన నిర్ణయాత్మక గోల్ మ్యాచ్‌కే హైలెట్‌గా నిలిచిందని నిర్వాహకులు పేర్కొన్నారు. హైదరాబాద్ లిటిల్ స్టార్స్ సాకర్ అకాడమీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ లీగ్ ఉత్కంఠభరితమైన వినోదాన్ని అందించడమే కాకుండా ఫుట్‌బాల్‌లో యువత ఆసక్తి అభివృద్ధిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుందని, ముఖ్యంగా లీగ్ తెలంగాణలో యువతకు ఫుట్‌బాల్ అవకాశాలను మరింత పెంచడానికి శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సితో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పరచుకుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఫుట్‌బాల్ సమగ్ర అభివృద్ధి, ప్రతిభను పెంపొందించడమే కాకుండా అన్ని స్థాయిలలో క్రీడను ప్రోత్సహించడంపై దృష్టి సారించారని, ఇందులో భాగంగా ముందు చూపుతో హైదరాబాద్ సూపర్ లీగ్ శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సితో దీర్ఘకాలిక సహకారాన్ని కలిగి ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్ సూపర్ లీగ్ వ్యవస్థాపకుడు, హైదరాబాద్ లిటిల్ స్టార్స్ సాకర్ అకాడమీ సిఈఓ మహమ్మద్ ఫైజ్ ఖాన్ ఆధ్వర్యంలో లీగ్‌కు ప్రోత్సాహకరమైన మద్దతు లభించిందని, శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సి, డెకాథ్లాన్, ఇండియా ఖేలో ఫుట్‌బాల్‌కు చెందిన ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఫుట్‌బాల్ కమ్యూనిటీలో హైదరాబాద్ సూపర్ లీగ్ ప్రాముఖ్యత మరింతగా పెరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీపై లోక్‌సభలో దుమారం

**మొదటిపేజీ తరువాయి..**

లక్షలాది మంది ప్రజలు నమ్ముతున్నారని, విపక్షాల అభిప్రాయం కూడా ఇదేనని స్పష్టం చేశారు. దీనికి మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమాధానమిస్తూ, ప్రభుత్వానికి ఎలాంటి దాపరికారాలు లేవని అన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో 'నీట్' పరీక్షా పత్రం లీకేజీ అంశాన్ని రాహుల్ లేవనెత్తుతూ, పేపర్ లీక్‌పై మంత్రి తనను తప్ప అందరినీ నిందించారని అన్నారు. 'నీట్' విషయంలోనే కాకుండా మన పరీక్షా విధానంలో చాలా తీవ్రమైన సమస్య ఉందని యావద్దేశానికి స్పష్టంగా అర్థమైందని, అయితే మంత్రి మాత్రం తనను తాను మినహాయించుకుని అందరినీ నిందించారని అన్నారు. అసలిక్కడ ఏమి జరుగుతోందో దాని మౌలిక సూత్రాలను కూడా ఆయన అర్థం చేసుకున్నట్టు తనకు అనిపించడం లేదన్నారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేష్ యాదవ్ కేంద్రంపై విమర్శలు గుప్పిస్తూ, ప్రశ్నాపత్రాల లీకేజీలో ప్రభుత్వం రికార్డు సృష్టించిందని అన్నారు. కొన్ని సెంటర్లలో 2000 మందికి పైగా పాసయ్యారని, విద్యాశాఖ మంత్రి ఇక్కడ ఉన్నంతవరకూ విద్యార్థులకు న్యాయం జరగదని అన్నారు.



నీట్ ప్రశ్నాపత్నం లీకేజీ వ్యవహారంపై విపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నకు ధర్మేంద్ర ప్రధాన్ సమాధానమిస్తూ, ప్రభుత్వం ఏదీ దాచిపెట్టడం లేదని, నిజానిజాలను సుప్రీంకోర్టుకు తెలియజేసిందని, ప్రస్తుతం ఈ కేసు సుప్రీంకోర్టు విచారణలో ఉందని చెప్పారు. కోర్టు ఇచ్చే ఆదేశాల గురించి మనం ఎదురుచూద్దామని చెప్పారు. ఈ ఏడాది మే 5న నీట్-యూజీ పరీక్ష జరిగినప్పుడు పాట్నాలో పేపర్ లీక్ చోటుచేసుకోవడం మినహా గత ఏడేళ్లలో ఎలాంటి పేపర్ లీకేజీలు లేవన్నారు. ప్రస్తుతం నీట్ పేపర్ లేకేజీ వ్యవహారంపై సీజేఐ నేతృత్వంలో విచారణ జరుగుతున్నందున వాస్తవాలన్నీ బయటకు వస్తాయని చెప్పారు. ఎన్‌టీఏ ఏర్పాటు చేసినప్పటి నుంచి 240కి పైగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 5 కోట్ల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 4.5 కోట్ల మంది పరీక్షలకు హాజరయ్యారని చెప్పారు. కేంద్రంలో ఎన్డీయే సర్కారు మూడోసారి కొలువుదీరిన తర్వాత సోమవారం నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా దేశవ్యాప్తంగా దుమారం సృష్టిస్తోన్న నీట్ పేపర్ లీక్ అంశం చర్చకు వచ్చింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నీట్ అంశంపై మాట్లాడుతుంటే.. విపక్షాలు నిరసన వ్యక్తంచేశాయి. ప్రతిపక్ష ఎంపీల నినాదాలతో సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. మరోవైపు.. ఈ అంశంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు చేశారు. భారత పరీక్షా వ్యవస్థ ఒక మోసమంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ పేపర్ లీక్‌లపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తనను తప్ప అందరినీ నిందిస్తున్నారన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. 'గత ఏడేళ్ల కాలంలో పేపర్ లీక్ జరిగిన దాఖలాలు లేవు. ఎన్టీఏ ఇప్పటివరకు 240 పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది. ప్రస్తుతం నీట్ లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది' అని వెల్లడించారు. ఈ ప్రభుత్వం పేపర్‌లీక్‌ల విషయంలో రికార్డు సృష్టిస్తుందని ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా ఉన్నంతకాలం విద్యార్థులకు న్యాయం దక్కదన్నారు. ఇదిలాఉంటే.. కావడి (కన్వర్) యాత్ర మార్గంలో హోటళ్లపై యజమానుల పేర్లు రాయాలంటూ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనను విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. దీనిపై చర్చ జరపాలంటూ రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీలు ఇచ్చిన నోటీసులను ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ తిరస్కరించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమబెంగాల్‌లోని అసన్‌సోల్ నుంచి శతృఘ్న సిన్హా ఎంపీగా విజయం సాధించారు. ఆయన జూన్‌లో జరిగిన పార్లమెంట్ సమావేశాల సమయంలో ఎంపీగా ప్రమాణ స్వీకారం చేయలేకపోయారు. ఇప్పుడు సభ ప్రారంభం కాగానే ఆయన ప్రమాణం చేశారు.

## నీట్ అవకతవలకపై సుప్రీంలో విచారణ

**మొదటిపేజీ తరువాయి..**

ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పిటిషనర్ల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీం ధర్మాసనం.. సదరు ప్రశ్నకు సరైన సమాధానం కోసం సంబంధిత సబ్జెక్టుకు చెందిన ముగ్గురు నిపుణులను ఏర్పాటు చేసి, మంగళవారం మధ్యాహ్నం 12 గంటలలోపు దానిపై సమాధానం సమర్పించాలని ఐఐటీ- ఢిల్లీ డైరెక్టర్‌ను ఆదేశించింది. తదుపరి విచారణ మంగళవారానికి వాయిదా వేసింది. అంతకుముందు ఇదే అంశంపై వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం.. మే 4కు ముందే పేపర్ లీక్ అయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేసింది.

బిహార్ పోలీసుల దర్యాప్తు నివేదికను ప్రస్తావిస్తూ.. స్ట్రాంగ్ రూమ్ నుంచే ప్రశ్నపత్రం బయటకు వచ్చిందా? అని ప్రశ్నించింది. ఈసందర్భంగా నిందితులకు మే4వ తేదీ రాత్రి గుర్తుంచుకోవాలని చెప్పారంటే.. లీక్ ఆ తేదీ కంటే ముందే జరిగి ఉండొచ్చని సీజేఐ డీవై చంద్రచూడ్ అనుమానం వ్యక్తంచేశారు. అలా అయితే.. స్ట్రాంగ్ రూమ్ వాలెట్‌లో ప్రశ్నపత్రం బయటకు వచ్చిందా.. అని ప్రశ్నించారు. బిహార్ పోలీసుల దర్యాప్తు రిపోర్టును ఉటంకిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకు ముందు పిటిషనర్ల పక్షాన వాదిస్తున్న న్యాయవాది నరేందర్ హుడా తన వాదనలు వినిపిస్తూ..161 వాంగ్మూలాలు పేపర్ లీక్ మే 4వ తేదీ కంటే ముందే చోటుచేసుకొందని బలంగా చెబుతున్నట్లు పేర్కొన్నారు. బిహార్ పోలీసుల రిపోర్టు ప్రకారం సంబంధిత బ్యాంకుల్లో ప్రశ్నపత్రాలను డిపాజిట్ చేయటానికి ముందే లీకైందని పేర్కొన్నారు. మే 3వ తేదీ లేదా అంతకంటే ముందే పేపర్ బయటకు వెల్లిండొచ్చని పేర్కొన్నారు. ఇదేదో 5-10 మంది విద్యార్థుల కోసం చేసిన లీకేజీ కాదని హుడా కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. కచ్చితంగా ఓ గ్యాంగ్ ఎప్పటినుంచో ఈ పని చేస్తోందని పేర్కొన్నారు. సంజీవ్ ముఖియా, ఇతర కీలక నిందితులు అరెస్టు కాలేదనే విషయాన్ని గుర్తు చేశారు. ఒకచోట ప్రశ్నపత్రాన్ని రిక్షాలో కూడా తరలించారని ఆయన న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం కోర్టులో వాదనలు జరుగుతున్నాయి. నీట్-యూజీ 2024కు సంబంధించి దాఖలైన పిటిషన్లపై సోమవారం నుంచి సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్ర ధర్మాసనం విచారిస్తోంది. ఇందులో నీట్‌కు సంబంధించిన 40 పిటిషన్లు ఉన్నాయి. వీటిల్లో వివిధ రాష్ట్రాల్లోని హైకోర్టుల్లో దాఖలైన పిటిషన్లు అన్నింటిని సుప్రీంకోర్టుకు బదిలీ చేయాలన్న ఎన్‌టీఏ అభ్యర్థన కూడా ఉంది.

## మల్కాజిగిరి సర్కిల్‌లో... జోరుగా అక్రమ నిర్మాణాలు..

### కన్నెత్తి చూడని అధికారులు

**అనుమతుల్లేకుండానే సెల్లార్ల నిర్మాణం..**
**నామమాత్రపు నోటీసులతో అధికారుల కాలయాపన**
**అక్రమ నిర్మాణాలపై చర్యల కన్నా వసూళ్లపైనే మక్కువ**
**నాక్ ఇంజనీర్ల పనితీరుపై విమర్శలు**
**సిటీ ప్లానర్ శ్రీనివాస్ యాదవ్ పై వెల్లువెత్తుతున్న అవినీతి ఆరోపణలు**
**అక్రమ నిర్మాణాల నియంత్రణపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఏది...?**

మల్కాజిగిరి/నేరేడ్ మెట్, జూలై 21, (ప్రజాజ్యోతి):
మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ , ఈస్ట్ ఆనంద్ బాగ్, మల్కాజిగిరి, మౌలాలి, వినాయక్ నగర్, నేరేడ్ మెట్ డివిజన్ లలో అక్రమ నిర్మాణాలు ఊపందుకు న్నాయి. జీహెచ్ఎంసి అనుమతులకు విరుద్ధంగా అడ్డగోలుగా అక్రమ సెల్లార్ తవ్వకాలు చేపడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారు. రోజు రోజుకు అక్రమ నిర్మాణాలు, అక్రమ సెల్లార్ లు అడ్డగోలుగా వెలుస్తున్నాయి. ఇంత జరుగుతున్నా మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం తమ స్వలాభం చూసుకుంటూ, వీటి వంక కన్నెత్తి చూడటం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీలలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలను ఎప్పటికప్పుడు గుర్తించి, పై అధికారుల దృష్టికి తేవాల్సిన న్యాక్ ఇంజనీర్లు, చైన్ మెన్లు,టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్రమ నిర్మాణాల వద్దకు వచ్చి యజమానులు ఇచ్చే ముడుపులకు ఆశపడి వాటిని గాలికి వదిలేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నిరాటంకంగా పుట్టగొడుగుల్లా ఇన్ని అక్రమ నిర్మాణాలు కొనసాగుతుంటే టౌన్ ప్లానింగ్



విభాగం అధికారులు ఏం చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఒక్కొక్క అక్రమ నిర్మాణం నుంచి టౌన్ ప్లానింగ్ అధికారులు లక్షల్లో అమ్యామ్యాలు వసూలు చేస్తుంటారని మల్కాజిగిరి సర్కిల్ లో తీవ్ర విమర్శలు లు వినపడుతున్నాయి. మౌలాలి ఆర్టీసీ కాలనీలో కేవలం 120 గజాలలోనే సెల్లార్ నిర్మాణం చేపడుతున్నారు. వివిధ కాలనీలలో నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న బహుళ అంతస్తులు,వాటిపై అదనంగా మరో పెంట్ హౌజ్, అలాగే పాత భవనాలపై అదనపు అంతస్తుల నిర్మాణం, సెల్లార్లు తమ కాలనీలలో యథేచ్ఛగా



కొనసాగుతున్నాయని స్థానికులు,అధికారులకు ఫిర్యాదు చేసినా, అధికారుల కళ్ళకు కనబడవని, ఫిర్యాదు చేసినా వారు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారనే స్థానికులు విమర్శిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు గురించి ఏదైనా పత్రికలో వెలుగులోకి వచ్చినప్పుడు మాత్రమే టౌన్ ప్లానింగ్ అధికారులు యజమానులకు నోటీసులు ఇచ్చి, అది అక్రమమని తేలితే చర్యలు తీసుకుంటామని వివరణ ఇస్తున్నారు. ఏదో మొక్కుబడిగా వచ్చి, అక్రమ నిర్మాణాలను పరిశీలించి , అక్కడున్న పిట్టగోడలు కూల్చి వెళుతున్నారు తప్పితే, ఈ మధ్య కాలంలో ఎక్కడా అక్రమ నిర్మాణాలు నేలమట్టం చేసిన దాఖలాలు లేవు. అక్రమ నిర్మాణాలపై అధికారులు మెతక వైఖరి, నిర్లక్ష్యంతో జీహెచ్ఎంసీకి వచ్చే ఆదాయానికి గండి పడుతోంది. సెల్లార్ల నిర్మాణానికి అనుమతులు లేనప్పటికీ కొందరు యథేచ్ఛగా వాటిని నిర్మిస్తున్నారు.వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్యనగర్ కాలనీ, మౌలాలి ఆర్టీసీ కాలనీలలో చేపడుతున్న నిర్మాణం నిబంధనల కు పూర్తి విరుద్ధంగా ఉన్నా ఆరు నెలలుగా



నోటీసులతో కాలయాపన చేస్తున్నా రే తప్ప తగిన చర్యలు తీసుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. నిబంధనలను అతిక్రమించి చేపడుతున్న ఇలాంటి అక్రమ నిర్మాణాలకు మల్కాజిగిరి పట్టణ ప్రణాళికా విభాగం ఉన్నతాధికారి శ్రీనివాస్ యాదవ్, జోనల్ కమిషనర్ రవికిరణ్ అండదండలు పుష్కలంగా ఉన్నాయనే బహిరంగ ఆరోపణలున్నాయి. విజిలెన్స్ అధికారులు, ఉన్నతాధికారులు మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంతో పలువురు వీరి పనితీరు పై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967